

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





**పైడితల్లి సిరిమానోత్సవం**

సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు

- వివరాలు 5 లో.

# ప్రాణ, ఆస్తి నష్ట నివారణే లక్ష్యం

- యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలకు ఏర్పాట్లు
- తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు యంత్రాంగం సన్నద్ధం
- ముంపు ప్రాంత ప్రజలు షెల్టర్లకు తరలివెళ్లాలి
- ప్రజలు ఇళ్లలో సురక్షితంగా ఉండాలి
- ప్రభుత్వం జారీ చేసే సూచనలు తప్పక పాటించాలి
- ప్రభావిత ప్రాంతాల్లో ప్రయాణాలు వాయిదా వేసుకోవాలి
- ప్రతీ గంటకూ హెచ్చరికల బులెటిన్ జారీ చేస్తున్నాం
- ఆర్నబ్ తుఫాన్ సన్నద్ధతపై సమీక్షలో సీఎం చంద్రబాబు
- అన్ని శాఖలను ముందస్తుగా అప్రమత్తం చేసిన ప్రభుత్వం



ఆర్నబ్ తుఫాన్ తీవ్రత దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖలను ప్రభుత్వం ముందస్తుగా అప్రమత్తం చేసింది. సీఎం చంద్రబాబు తుఫాన్ సన్నద్ధతపై జిల్లా కలెక్టర్లు, ఇతర ప్రభుత్వ యంత్రాంగంతో గంట గంటకు సమీక్ష నిర్వహిస్తున్నారు. మంగళవారం రాత్రి మీడియా సమావేశంలో ఆయన అధికార యంత్రాంగానికి, ప్రజలకు కీలక సూచనలు చేశారు. ప్రజలు ప్రభుత్వ సూచనలు పాటిస్తూ సురక్షితంగా ఉండాలని సూచించారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, తీరప్రాంత ప్రజలు ప్రయాణాలు రద్దు చేసుకుని ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని కోరారు. సముద్ర తీరగ్రామాలు, లంకలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు తుఫాన్ షెల్టర్లకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

3




- కాకినాడకు 20 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతం
- నేటి తెల్లవారుజామున యానం దగ్గర తీరం దాటే అవకాశం
- మరోసారి ముఖ్యమంత్రి చంద్రబాబు టెలికాన్ఫరెన్స్
- విద్యుత్ అంతరాయం లేకుండా తక్షణ చర్యలకు ఆదేశం

అమరావతి(చైతన్యరథం): తుఫాన్‌పై క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, ఆర్టీజీఎస్, రాష్ట్రస్థాయి కంట్రోల్ రూమ్ అధికారులతో సీఎం చంద్రబాబు మంగళవారం రాత్రి మరోసారి సమీక్షించారు. ఆర్నబ్ తుపాను ఏపీ తీరానికి అతి సమీపంలోకి వచ్చిందని అధికారులు వివరించారు. ప్రస్తుతం కాకినాడ



తీరానికి 20 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైందని తెలిపారు. మంగళవా రం అర్ధరాత్రి 12 గంటల నుంచి బుధవారం తెల్లవారుజామున 3 గంటల మధ్య ఇది పూర్తిగా తీరాన్ని దాటుతుందని వెల్లడించారు. పశ్చిమగోదావరి, కోనసీమ, తూర్పుగోదావరి సహా విశాఖలో భారీ వర్షాలకు ఆస్కారం ఉందని వివరించారు. విశాఖలో 18 సెంటి మీటర్ల మేర వర్షపాతం నమోదైనట్లు చెప్పారు. విశాఖలో చెట్లు, హోర్డింగ్‌లు కూలిన ఘటనపై సీఎం ఆరా తీశారు. విద్యుత్‌కు అంతరాయం లేకుండా తక్షణం చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షాలకు రేపటి నుంచి వాగులు వంకలు పొంగి పొర్లే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

# ట్రిపుల్ ఇంజిన్ సర్కారుతోనే అభివృద్ధిలో వేగం



- కూటమి ఉమ్మడి నిర్ణయంతోనే స్థానిక సీట్ల సర్దుబాటు
- మూడు పార్టీలు సంయుక్తంగా తీసుకున్న నిర్ణయం
- బీ ఫాం ఇచ్చిన అభ్యర్థులకు సహకరించాలి
- స్థానిక సంస్థల్లో కూటమి అభ్యర్థులకు పట్టం కట్టాలి
- గొడ్డలి పార్టీది తీవ్రవాదుల్లా హిట్ అండ్ రన్ విధానం
- అభివృద్ధిని అడ్డుకునేందుకు అడ్డంకులు సృష్టిస్తోంది
- క్రిమినలైజేషన్, లిటిగేషన్, ఫాల్స్ ప్రాపగాండ సిద్ధాంతం
- ఒక వ్యక్తి వైఖరి వల్ల రాష్ట్రం నష్టపోకూడదు
- వైసీపీ హింసను వదిలి జనజీవన స్రవంతిలో కలవాలి
- కూటమి మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు

కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గొడ్డలి పార్టీ సహించలేకపోతోంది..స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా అడ్డుకోవటం ద్వారా రాష్ట్రాభివృద్ధిని నిరోధించటమే ఆ పార్టీ వైఖరి అని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. మంగళవారం జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌లతో కలిసి సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు. స్థానిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. సాగునీటి ప్రాజెక్టుల నుంచి డేటా సెంటర్ల వరకూ అభివృద్ధి కనిపిస్తోంది. పోలవరం ప్రాజెక్టును వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తిచేస్తాం. రెండేళ్లలో ప్రతీ రంగం లోనూ మార్పు తీసుకువచ్చాం. ప్రతి కుటుంబానికీ న్యాయంచేస్తున్నామని తెలిపారు. సీట్ల సర్దుబాటుపై మాట్లాడుతూ ఈ స్థాయిలో కసరత్తు గతంలో ఎప్పుడూ చేయలేదు. మూడు పార్టీలు సంయుక్తంగా తీసుకున్న నిర్ణయం ఇది. బీ ఫాం ఇచ్చిన అభ్యర్థులనే గెలిపించాలని కోరారు.

2

# కడప గడపన స్టార్టప్ హబ్

- రూ.12 కోట్లతో అత్యాధునికంగా నిర్మాణం
- త్వరలో సీఎం చేతులమీదుగా ప్రారంభం
- కొత్త ఆవిష్కరణలకు వేదికగా రాయలసీమ
- యువ పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దడమే లక్ష్యం




ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో టెక్నాలజీ, స్టార్టప్‌ల రంగాలకు కొత్త ఊపు వస్తోంది. ఇప్పటివరకు మహానగరాలకే పరిమితమైన స్టార్టప్ సంస్కృతిని కడప నగరం వేదికగా నూతన శిఖరాలకు తీసుకెళ్లేలా హబ్ రూపుదిద్దుకుంది. రాష్ట్రంలోని ఏ ఇతర ప్రాంతంలోనూ లేని రీతిలో అత్యాధునిక మౌలికవసతులతో ఈ కేంద్రం ఏర్పాటైంది. కొత్త ఆవిష్కరణలకు వేదికగా యువ పారిశ్రామికవేత్తలకు ఇక్కడ దిశానిర్దేశం చేయనున్నారు. రూ.12 కోట్లతో దీనిని నిర్మించారు. త్వరలో సీఎం చేతులమీదుగా ప్రారంభించనున్నారు.

2

## నిత్యావసరాలు తక్కువ ధరలకు అందించాలి

- మున్సిపాలిటీలు, మండల కేంద్రాల్లోనూ మొబైల్ వాహనాల ద్వారా ధరణి బ్రాండ్ బియ్యం
- రేషన్‌షాపుల ద్వారా కందిపప్పు, పామాయిల్, గోధుమ పిండి సరఫరాకు ఏర్పాట్లు చేయాలి
- ఉల్లి ధరలు మరింత తగ్గేలా చర్యలు తీసుకోవాలి
- అధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం



5

# అందుబాటులోకి కర్నూల్ సోలార్ ప్లాంట్

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం**

**ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు**

అమరావతి(చైతన్యరథం): పునరుత్పాదక ఇంధన రంగంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో మరో ముందడుగు పడింది. కర్నూలులో 600 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ప్రారం భమైంది. ఈ సందర్భంగా సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. కర్నూలు జిల్లాలోని 2,400 ఎకరాలలో 600 మెగావాట్ల సామర్థ్యంతో నిర్మించిన ప్రాజెక్టు అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ఈ ప్లాంట్ ద్వారా ఏపీ నుంచి ఇతర రాష్ట్రాలకు విద్యుత్‌ను సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. క్లీన్ ఎనర్జీ రంగంలో ఏపీ మళ్లీ ఒక కీలక శక్తిగా అవతరిస్తుందనడానికి 'SAEL' సోలార్ ప్లాంట్ ప్రత్యక్ష నిదర్శనమని చెప్పుకొచ్చారు. 'చెప్పాం.. చేస్తున్నాం' అని, ఇచ్చిన మాట ప్రకారమే ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి చూపించామని ఎక్స్‌లో సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.



# ట్రిపుల్ ఇంజిన్ సర్కారుతోనే అభివృద్ధిలో వేగం

- కూటమి ఉమ్మడి నిర్ణయంతోనే స్థానిక సీట్ల సర్దుబాటు
- స్థానిక సంస్థల్లో కూటమి అభ్యర్థులకు పట్టం కట్టాలి
- గొడ్డలి పార్టీది తీవ్రవాదుల్లా హిట్ అండ్ రన్ విధానం
- అభివృద్ధిని అడ్డుకునేందుకు అడ్డంకులు సృష్టిస్తోంది
- క్రిమినలైజేషన్, లిటిగేషన్, ఫాల్స్ ప్రాపగేషన్ వారి సిద్ధాంతం
- ఒక వ్యక్తి వైఖరి వల్ల రాష్ట్రం నష్టపోకూడదు
- వైసీపీ హింసను వదిలి జనజీవన స్రవంతిలో కలవాలి
- కూటమి మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తు న్న అభివృద్ధిని గొడ్డలి పార్టీ సహించలేకపోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా అడ్డుకోవటం ద్వారా రాష్ట్రాభివృద్ధిని నిరోధించటమే ఆ పార్టీ వైఖరి అని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి చెడులను విశ్లేషించి ఓటు వేయాలని... గడిచిన రెండున్న రేళ్లలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని గుర్తించాలని ప్రజల కు విజ్ఞప్తి చేశారు. సీఎం క్యాంపు కార్యాలయంలో జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌లతో కలిసి కూటమి సంయుక్త మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడారు. గత పాలకులు విధ్వంసంతోనే పాలన చేశారు. కూటమిగా ఏర్పడి గత ప్రజాకంటక పాలనను అంతమొందించాం. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించే బాధ్యతను ప్రజలు మాకు అప్పగించారు. ఎల్‌నినో కరువు పరిస్థితుల్లోనూ ఎక్కడా అభివృద్ధి ఆగిపోకుండా చర్యలు తీసుకున్నాం. ఇప్పుడు అర్నబ్ తుఫాను లాంటి ప్రకృతి విపత్తు వచ్చింది. సమర్థంగా ఎదు ర్కొనేలా యంత్రాంగాన్ని సిద్ధం చేశాం. రాష్ట్ర అభివృద్ధి కోసమే నిరంతరం తపన పడుతున్నాం. స్థానిక ఎన్నికల్లో కూటమి ప్రభు త్వాన్ని ఆశీర్వదించాలని రాష్ట్ర ప్రజలను కోరుతున్నాను. పట్టణప్రాంత స్థానికసంస్థల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. బటన్ నొక్కుతున్నాం గుంతలు పూడ్చలేమని గత పాలకులు చెప్పారు. ఇప్పుడు మేం సంక్షేమం అందిస్తున్నాం... అభివృద్ధి చేసి చూపిస్తున్నాం. సాగునీటి ప్రాజెక్టుల నుంచి డేటా సెంటర్ల వరకూ అభివృద్ధి కనిపిస్తోంది. విశాఖ ఎకనామిక్ రీజియన్, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్లుగా 3 ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం. గ్రీన్ ఎనర్జీ కారిడార్ కింద రూ.27వేల కోట్లతో మరో ప్రాజెక్టు రాష్ట్రానికి వచ్చింది. గతపాల కులు గోదావరిలో ముంచేసిన పోల వరం ప్రాజెక్టును వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తిచేస్తాం. రెండేళ్లలో ప్రతి రంగంలోనూ మార్పు తీసుకు వచ్చాం. ప్రతి కుటుంబానికీ న్యాయం చేస్తున్నామని తెలిపారు.

### లిటిగేషన్లే ఆ పార్టీ రాజకీయం

స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు. గొడ్డలి పార్టీ నేతలు హింసా విధానాన్ని విడనాడి జనజీవన స్రవంతిలో కలవాలని సూచించారు. రాష్ట్రాన్ని ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా గొడ్డలిపార్టీ వ్యవహరిస్తోంది. రాజకీయ పార్టీకి ఉండా ల్సిన తీరుగా వైసీపీ వ్యవహరించటం లేదు. ఆ పార్టీ మంచిని చూడలేకపోతోంది. అభివృద్ధిని సహించలేక పోతోంది. ఎన్నికలు జరగటం ఆ పార్టీకి ఇష్టం లేదు. ఎట్టి పరిస్థితుల్లో ఈ ఎన్నికలు జరగనీయకుండా చూడాలనేది గొడ్డలి పార్టీ ఆలోచన. ఎన్నికలు ఆపడానికి 62పిటిషన్లు దాఖలు చేశారు. సర్, డీలిమిటేషన్, బీసీ రిజర్వేషన్లపైనా కోర్టులకు ఎక్కారు. ఇప్పుడు ఎన్నికలు జరగకపోతే ఆర్థిక సంఘం నిధులు ఆగిపోతాయి. స్థానిక సంస్థలు అభివృద్ధి కావటం ఆ పార్టీకి ఇష్టంలేదు.హింసాత్మక ఘటనలు సృష్టించారు. బెంగుళూరు నుంచి వచ్చి హిట్ అండ్ రన్ తరహాలో వ్యవ హరిస్తున్నారు. తీవ్రవాదుల తరహాలో హిట్ అండ్ రన్ చేస్తున్నారు. గొడ్డలి పార్టీ సిద్ధాంతం క్రిమినలైజేషన్, లిటిగేషన్, ఫేక్ ప్రాపగాండా. మా సిద్ధాంతం సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన, సేవా భావం. మా ప్రభుత్వ సహనాన్ని, సంయమనాన్ని కూడా గొడ్డలి పార్టీ దుర్వినియోగం చేస్తోంది. వాళ్ల కుటుంబంలోనూ సంక్షోభాన్ని సృష్టించుకున్నారు. ఆస్తుల కోసం సొంత చెల్లెలు, తల్లిని మోసం చేస్తు న్నారు. అతని ఆలోచన ప్యాలెస్‌కోసం,మా ఆలోచన.. మా తపన ప్రజలు, పేదల కోసం. గొడ్డలి పార్టీ సృష్టించే అడ్డంకులు సమర్థంగా దాటుకుని ముందుకెళతామని వివరిం చారు.

### రెండున్నరేళ్ల కష్టాన్ని గుర్తించి గెలిపించండి

రాష్ట్రవ్యాప్తంగా వివిధ పార్టీల నుంచి పెద్దఎత్తున నామినేషన్లు దాఖలయ్యాయి. ఎంపీటీసీలకు 46 వేల పైచిలుకు నామినేషన్లు,జెడ్పీటీసీలకు 4,700పైచిలుకు నామినేషన్లు వచ్చాయి. కూటమిగా ఐక్యంగా కలిసి ముందుకు వెళుతున్నాం. ప్రజల సంక్షేమం, అభివృద్ధి విషయంలో మేం ఎక్కడా రాజీపడటం లేదు. అన్ని ప్రాంతాలు, ప్రజలందరికీ న్యాయం జరగాలన్నదే మా మూడు పార్టీల లక్ష్యం. 2024లో చారిత్రాత్మక మద్దతు ఇచ్చినట్టే... మా రెండున్న రేళ్ల కష్టాన్ని గుర్తించి ఆశీర్వదించాలని ప్రజలను కోరుతున్నాను. ప్రజల ఓటు మాకు నూతన శక్తిని, సంకల్పాన్ని ఇస్తుంది. స్థానిక సంస్థల్లో ప్రతీ అంశాన్ని బేరీజు వేసుకుని కూటమి సంకీర్ణ ధర్మాన్ని దృష్టిలో ఉంచుకుని సీట్లు ఇచ్చాం. బీఫాం ఇచ్చిన అభ్యర్థులకే కూటమి నేతలు సహకరించాలని అందరినీ కోరుతున్నాం. ఈ స్థాయిలో ఎన్నికల కసరత్తు గతంలో ఎప్పుడూ చేయలేదు. మూడు పార్టీలు సంయుక్తంగా తీసుకున్న నిర్ణయం ఇది. జనాభా దామాషా ప్రకారం సోషల్ రీ ఇంజనీరింగ్ ఆధారంగానే సీట్ల కేటాయింపు జరిగింది. సవాళ్లు, అడ్డంకులు దాటుకుని కూటమి ప్రభుత్వం ముందుకువెళుతోంది. సీట్ల సర్దుబాటుపై తాను, పవన్‌కళ్యాణ్ ఎన్నడూ చేయనంత కసరత్తు చేశాం. ఎంపీటీసీ స్థాయిలో సీట్ల సర్దుబాటు... అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాం. ఇక స్థానిక సంస్థల్లోనూ కూటమి గెలుపు ద్వారా ట్రిపుల్ ఇంజన్ స్పీడ్‌తో అభి వృద్ధి చేస్తాం. ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి మద్దతు పలికి ట్రెండ్ సెట్ చేయాలని ప్రజలను కోరుతున్నాను. ప్రస్తుతం స్థానిక సంస్థల్లో సీట్లు ఇవ్వలేని వాళ్లకు న్యాయం చేస్తాం. బీ-ఫాం ఇచ్చిన అభ్యర్థులనే గెలిపించాలి. పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యవహరించొద్దని స్పష్టం చేశారు.

### ఈవీఎంలపై ద్వంద్వ వైఖరి

రాజ్యాంగబద్ధమైన వ్యవస్థగా ఎన్నికల కమిషన్‌ది ఎప్పుడూ ఒకే విధానం. సీఈసీ విషయంలో కొన్ని రాజకీయ పార్టీలు ద్వంద్వ వైఖరులు అనుసరిస్తున్నాయి. సర్‌పై ఒకచోట ఒక వైఖరి, మరో చోట మరోవైఖరి అవలంభిస్తారా? ఇప్పుడు ఆరోపణలు చేస్తున్న పార్టీలు ఇదే ఈవీఎంలతోనే అప్పుడు గెలిచాయి..నేడు కేంద్రం పైనా, రాష్ట్రాలపైనా బురద చల్లే ప్రయత్నం చేస్తారా? దేశాభివృ ద్ధి కోసం రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రంలో రాష్ట్రంలో ఎన్డీఏ నిరంతరం కృషి చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ గెలిచినప్పుడు ఈవీ ఎంలు కరెక్ట్... ఓడినప్పుడు అవి రాంగ్ అనడం సరైనదేనా? ఇదెక్కడి వైఖరి? జాతీయస్థాయిలో కొన్ని పార్టీలు వ్యవహరి స్తున్నట్టే గొడ్డలి పార్టీ నేత తనకు అనుకూలంగా ఉన్నప్పుడు ఒకలా..లేనప్పుడు మరోలా వ్యవహరిస్తున్నారు. ఒక వ్యక్తి వైఖరి వల్ల రాష్ట్రం ఎందుకు నష్టపోవాలి. రప్పారప్పా రాజకీయాలు చేసి ప్రజలను ఇబ్బందులు పెడతారా? గతంలో రాజకీయాల్లోకి రౌడీలు వస్తే ప్రజలు గమనించే వారు. ఇప్పుడు రౌడీలే రాజకీ యం చేస్తున్నారు. రాష్ట్రాన్ని, దేశాన్ని నిర్మించాలంటే మంచి సమర్థ నాయకత్వమే కావాలి. గత పాలకులు చేసిన అవకతవక లను సరిదిద్దటానికి మూడేళ్ల సమయం పట్టింది. ప్రజలు, రాష్ట్రాభివృద్ధిపై మాది భయం కాదు బాధ్యత అని స్పష్టం చేశారు.

# కడప గడపన స్టార్టప్ హబ్

- రూ.12 కోట్లతో అత్యాధునికంగా నిర్మాణం
- త్వరలో సీఎం చేతులమీదుగా ప్రారంభం
- కొత్త ఆవిష్కరణలకు వేదికగా రాయలసీమ
- యువ పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దడమే లక్ష్యం

అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం లో టెక్నాలజీ,స్టార్టప్ రంగాలకు కొత్తఊపు వస్తోంది. ఇప్పటివరకు మహానగరాలకే పరిమితమైన స్టార్టప్ సంస్కృతిని కడప నగరం వేదికగా నూతన శిఖరాలకు తీసుకెళ్లేలా హబ్ రూపుదిద్దుకుంది. రాయలసీమ ప్రాంతంలో పారిశ్రామిక, సాంకేతిక రంగాల ముఖ చిత్రాన్ని మార్చేలా యువత వినూత్న ఆలోచనలకు ఆచరణ రూపం ఇచ్చే అవకాశాలు కల్పించడం, స్థాని కంగానే ఉద్యోగాలు, ఉపాధి మార్గాలను విస్తరించ దం కూటమి ప్రభుత్వ లక్ష్యాల్లో కీలకం. రాష్ట్రంలోని ఏ ఇతర ప్రాంతంలోనూ లేని రీతిలో, అత్యాధునిక మౌలిక వసతులు, ప్రత్యేక మెంటార్‌షిప్‌తో ఏర్పాటైన ఈ కేంద్రం స్థానిక నవకల్పనలకు సరికొత్త ఊపిరి పోయనుంది. యువత ప్రతిభకు ప్రోత్సాహం లభించి కొత్త ఆవిష్కరణలకు వేదికలు ఏర్పడితే స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. రాష్ట్రాన్ని పెట్టుబడులకు, ఆవిష్కరణలకు అనుకూలమైన గమ్యస్థానంగా తీర్చిది ద్దాలన్న చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా యువతకు కొత్త అవకాశాలు కల్పించే దిశగా స్టార్టప్ లు రూపుదిద్దుకుంటున్నాయి. ఉద్యోగాల అన్వేషణకే పరిమితంకాకుండా ఉద్యోగాలు ఇచ్చేస్థాయికి ఎదిగేలా యువతను తీర్చిదిద్దటమే లక్ష్యంగా కడప స్టార్టప్ హబ్ పనిచేయనుంది.




సాంకేతికత, వ్యవసాయ ఆధారిత టెక్నాలజీ, పునరుత్పాదక ఇంధనం,హెల్త్ కేర్ విభాగాల్లో సరికొత్త ఆలోచనలతో వచ్చే స్థానిక యువతకు ప్రోత్సాహం అందించేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి.

### అత్యాధునిక సదుపాయాలతో సిద్ధం

దేశంలోని ప్రముఖ ఐఐటీలు, ఐఐఎంల నిపుణు లు, గ్లోబల్ టెక్ కంపెనీల అధిపతులతో విద్యార్థులు, యువ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఇక్కడ దిశానిర్దేశం చేయనున్నారు. స్టార్టప్‌లకు అవసరమైన హై-స్పీడ్ ఇంటర్నెట్, ప్రొటోటైపింగ్ ల్యాబ్,అత్యాధునిక సాఫ్ట్‌వేర్ టూల్స్‌తో కూడిన ప్రత్యేక వర్కింగ్ వాతావరణం కల్పించనున్నారు. ఆలోచన దశ నుంచి వ్యాపారాన్ని మార్కెట్లోకి తీసుకెళ్లే వరకు అవసరమయ్యే పెట్టుబడు లను సమకూర్చే వేదికగా నిలవనుంది. రూ.12 కోట్లతో 30వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో జీప్లస్3 ఆకృతిలో అత్యాధునిక సదుపాయాలతో హబ్ నిర్మిం చారు. ప్రతి ఇంటి నుంచి ఒక స్టార్టప్ రావాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా దీనిని రూపొందించారు.రాయలసీమ యువత ఉన్నత చదువుల అనంతరం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాలకు వలస వెళ్లే పరిస్థితులకు స్వస్తి పల కటమే ఈకేంద్రం ప్రధాన ధ్యేయం.క్షేత్రస్థాయి నుంచి యువతలోని సృజనాత్మకతను వెలికితీసి, వారికి అవ సరమైన లీగల్, ఫైనాన్షియల్, మార్కెటింగ్ మద్దతును అందించేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించా రు. సరికొత్తవ్యాపార ఆలోచన కలిగినవారిని ప్రోత్సహి స్తూ కడపను రాష్ట్రంలోనే అతిపెద్ద 'ఆవిష్కరణల నిల యం'గా మార్చేందుకు హబ్ అడుగులు వేయనుంది. ముఖ్య మంత్రి చంద్రబాబు చేతులమీదుగా త్వరలో దీనిని ప్రారంభించటానికి సన్నాహాలు చేస్తున్నారు.

# ప్రాణ, ఆస్తి నష్ట నివారణే లక్ష్యం

- యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలకు ఏర్పాట్లు
- తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు యంత్రాంగం సన్నద్ధం
- ముంపు ప్రాంత ప్రజలు షెల్టర్లకు తరలివెళ్లాలి
- ప్రజలు ఇళ్లలో సురక్షితంగా ఉండాలి
- ప్రభుత్వం జారీ చేసే సూచనలు తప్పక పాటించాలి
- ప్రభావిత ప్రాంతాల్లో ప్రయాణాలు వాయిదా వేసుకోవాలి
- ఆర్నబ్ తుఫాన్ సన్నద్ధతపై సమీక్షలో సీఎం చంద్రబాబు
- అన్ని శాఖలను ముందస్తుగా అప్రమత్తం చేసిన ప్రభుత్వం

అమరావతి(చైతన్యరథం): ఆర్నబ్ తుఫాను తీవ్రత దృష్టిలో ఉంచుకుని ప్రజలు ప్రభుత్వ సూచనలు పాటిస్తూ సురక్షితంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. తుఫాన్ ప్రభావంతో శ్రీకాకుళం నుంచి కృష్ణా జిల్లా వరకూ మోస్తారు నుంచి భారీ వర్షాలకు ఆస్కారం ఉందని.. తీరప్రాంతా ల్లో భారీ ఈదురుగాలులు కూడా వీయవచ్చని తెలిపారు. తుఫాను కారణంగా నష్ట తీవ్రతను తగ్గించేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉందని వెల్లడించారు. ఎన్నికల పనుల్లో బిజీగా ఉన్నప్ప టికీ నిరంతరం తుఫాన్ సన్నద్ధతపై జిల్లా కలెక్టర్లు, ఇతర ప్రభుత్వ యంత్రాంగంతో సీఎం ప్రతీ గంట గంటకు సమీక్ష నిర్వహించా రు. మంగళవారం రాత్రి మీడియా సమావేశం నిర్వహించి అధికార యంత్రాంగానికి, ప్రజలకు కీలక సూచనలు చేశారు.

### లోతట్టు, తీరప్రాంత ప్రజలు సురక్షితంగా ఉండాలి

ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా మేం ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఆర్నబ్ తుఫాన్ రెడ్ కేటగిరీలో ఉంది. అయినా ప్రజలు ఎవరూ భయపడాల్సిన పనిలేదు. శ్రీకాకుళం నుంచి బాపట్ల వరకూ ప్రభావం ఉంటుంది. పశ్చిమగోదావరి, కృష్ణా నుంచి శ్రీకాకుళం వరకూ ఎక్కువ వర్షాలు, గాలుల తీవ్రత ఉం టుంది. కాకినాడ సమీపంలోని యానాం వద్ద తీరాన్ని దాటే అవకాశం ఉంటుంది. తుఫాన్ ప్రభావంతో వర్షాలు ఈ ఉదయం నుంచి ఉత్తరాంధ్రలో ప్రారంభం అయ్యాయి. మంగళవారం రాత్రి, బుధవారం కూడా వర్షపాతం తీరప్రాంతాల్లో నమోదు అవుతుంది. కోనసీమ, ఏలూరు, పశ్చిమగోదావరి, మన్యం, విజయనగరం, శ్రీకాకుళం, కాకినాడ తదితర ప్రాంతాల్లో నష్ట తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. కొన్ని చోట్ల అతిభారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. శ్రీకాకుళంలో 30 సెంటిమీటర్ల, పశ్చిమ గోదావరిలో 28, విశాఖ 23 సెంటిమీటర్ల మేర వర్షపాతం నమో దు అయ్యే అవకాశం ఉంది. చాలాచోట్ల 10 సెంటిమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదు అవుతుంది. తీర ప్రాంత జిల్లాల్లో సముద్రపు నీరు లోతట్టు ప్రాంతాల్లోకి చొచ్చుకు వచ్చే అవకాశం ఉంది. లోతట్టు ప్రాంతాలు, తీరప్రాంత ప్రజలు ప్రయాణాలు రద్దు చేసుకుని ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని కోరుతున్నాను. సము ద్ర తీరగ్రామాలు, లంకలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు తుఫాన్ షెల్టర్లకు వెళ్లాలని విజ్ఞప్తి చేస్తున్నామని స్పష్టం చేశారు.

### 84,396 మందిని షెల్టర్లకు తరలించాం

ప్రభుత్వానికి ప్రజల ప్రాణాలే ముఖ్యం. తుఫాన్ ప్రభావంతో ఎక్కడా నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నాం. 290 షెల్టర్లను ఏర్పాటు చేశాం. 84,396 మందిని షెల్టర్లకు తరలించాం. రాష్ట్ర, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్‌లు 24 గంటలూ పనిచేస్తున్నాయి. ప్రతీ గంటకూ తుఫాన్ హెచ్చరికల బులెటిన్ జారీ చేస్తున్నాం. నిరంతరం సమీక్ష నిర్వహిస్తున్నాం. తుఫాన్ తీవ్రత ఉండే ప్రాంతా లకే అప్రమత్తత హెచ్చరికలు జారీ చేశాం. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ ఎఫ్, నౌకాదళం, కోస్టు గార్డును కూడా అప్రమత్తం చేశాం. వీలైనంత మేర ఆస్తి ప్రాణ నష్టాన్ని తగ్గించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నాం.



మత్స్యకారులకు చెందిన 30 వేల పైచిలుకు బోట్లను సముద్రం నుంచి వెనక్కు రప్పించాం. గోపాల్‌పూర్‌లో కూడా ఏపీకి చెందిన 93 బోట్లు వాటి సిబ్బంది సురక్షితంగా ఉన్నారు. అత్యవసర వైద్య చికిత్సల కోసం వాహనాలు అంబులెన్సులు సిద్ధం చేశాం. 5 వేల మంది గర్భిణులను ఇప్పటికే ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, సమీప ఆస్పత్రులకు తరలించాం. సురక్షిత మైన తాగునీరు అందించేలా ట్యాంకర్లు, జనరేటర్లను సిద్ధం చేశాం. విద్యుత్ అంతరాయం వస్తే తక్షణం స్పందించేందుకు 8400 మందిని సిద్ధం చేసుకున్నాం. తుఫాన్ ప్రభావంతో 15 వేల వరకూ స్తంభాలు పడిపోయే అవకాశం ఉందని అంచనా వేసి దానికి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నాం. తుఫాన్ కారణంగా కురిసే భారీ వర్షాలకు ఉత్తర కోస్తాంధ్రలోని నాగావళి, వంశధార లకు వరద వచ్చే అవకాశం ఉంది. అలాగే వివిధ జిల్లాల్లో వాగు లు వంకల్లో వరద నీటి ప్రవాహాలను అంచనా వేయటంతో పాటు చెరువులకు గండ్లు పడినా వెంటనే పునరుద్ధరించేలా చర్యలు చేపట్టామని వివరించారు.

### ముంపు గ్రామాల్లో డ్రోన్ల వినియోగం

ముంపు గ్రామాల్లో ఆహారం, ఔషధాలు సరఫరా చేసేందుకు డ్రోన్లను వినియోగిస్తున్నాం. 7.16 లక్షల హెక్టార్ల మేర వ్యవసాయ పంటలు, 16 లక్షల ఉద్యాన పంటలు ప్రభావితం అయ్యే అవకా శం ఉంది. అంగన్‌వాడీల నుంచి పిల్లలకు, బాలింతలకు, రేషన్ పంపించేలా కూడా ఏర్పాట్లు చేశాం. తుఫాన్ పునరావాస శిబిరా ల్లో ఆహారం, తాగునీరు వంటివి అందుబాటులో ఉంచాలి. క్యాచ్‌మెంట్ ఏరియాలో పడే వర్షపు నీటిని రిజర్వాయర్లలో నింపే లా కూడా చర్యలు తీసుకున్నాం. తుఫాన్ కారణంగా నష్ట ప్రభా వాన్ని సాంకేతికత ఆధారంగా అంచనా వేసి నష్ట నివారణ చర్యలు చేపట్టాం. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాను.

గతంలో బుడమేరు వరద సమయంలో నేను విజయవాడ కలెక్టరేట్‌లోనే ఉండి పనులు పర్యవేక్షించాను. ప్రాణ, ఆస్తినష్టం వీలైనంత మేర తగ్గించటమే లక్ష్యంగా ఈ ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నాం. సముద్ర తీర ప్రాంత గ్రామాల ప్రజలు మరింత సురక్షితంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాను. నీటి ప్రవాహాల వైపు వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేస్తున్నాం. తీవ్ర తుఫాన్‌పై మంగళ వారం రాత్రి కూడా నిరంతరం క్షేత్రస్థాయిలో కలెక్టర్లతో సమీక్ష నిర్వహిస్తాం. హుద్‌హుద్ కంటే తీవ్రత తక్కువ ఉన్నట్టుగా అంచనా వేస్తున్నాం. ప్రజలంతా సురక్షితంగా ఇళ్లకే పరిమితం కావాలని పదేపదే విజ్ఞప్తి చేస్తున్నాం. తీరప్రాంతాలు, ముంపు ప్రాంతాల ప్రజలు తుఫాన్ షెల్టర్లకు తరలివెళ్లాలని కోరుతున్నాం. గాలులు, భారీ వర్షాల కారణంగా ప్రయాణాలు కూడా వాయిదా వేసుకోవాలని సూచిస్తున్నాం. గతంలో హుద్‌హుద్ సమయంలో రెస్టోరేషన్‌కు తీవ్రంగా శ్రమించాం. రాష్ట్ర ప్రజలు ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం పూర్తి సన్నద్ధతతో ఉంది. యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టేలా నిరంతరం సమీక్ష చేస్తున్నట్టు వివరించారు.

### రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలి

ఈదురు గాలుల కారణంగా పడిపోయిన చెట్లు, హోర్డింగు లతో రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని మార్గ నిర్దేశం చేశారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పటికే సిద్ధంగా ఉన్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బలగాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయా జిల్లాల్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పరిస్థితిని పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేశారు.

# స్థానిక ఎన్నికలకు సుప్రీం గ్రీన్‌సిగ్నల్

- గొడ్డలిపార్టీకి అత్యున్నత న్యాయస్థానంలో ఎదురుదెబ్బ
- నవంబర్ 1న మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు సుప్రీంకోర్టు ధర్మాసనం అనుమతి



న్యూఢిల్లీ (చైతన్యరథం): స్థానిక ఎన్నికలను అడ్డుకోవాలనుకున్న గొడ్డలిపార్టీకి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ గడువును పెంచాలన్న వైసీపీ అభ్యర్ధనను న్యాయస్థానం తోసిపుచ్చింది. పుంగనూరు, రాయచోటి, కడప, తిరుపతి వంటి ప్రాంతాల్లో తమ అభ్యర్థులను నామినేషన్లు వేయనీయకుండా హింసతో అడ్డుకున్నారని, రాష్ట్రవ్యాప్తంగా గడువును పొడిగించాలంటూ వైసీపీ దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జైమాల్య బాగ్చీల ధర్మాసనం తోసిపుచ్చింది. క్షేత్రస్థాయి ఫిర్యాదులను పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే సమస్యాత్మక ప్రాంతాల్లో నామినేషన్ల దాఖలుకు 48 గంటల అదనపు సమయం ఇచ్చిందని గుర్తుచేస్తూ.. ఎన్నికల ప్రక్రియ మధ్యలో తాము ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేస్తూ నవంబర్ 1న పోలింగ్‌కు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ వైసీపీ పిటిషన్‌పై విచారణను ముగించింది. గత విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను తాము పాటించామని ఏపీ ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. నామినేషన్ల సమయం ముగిసినందున 'ఇక ఎన్నికల్లో పోటీచేయాలి.. ఆల్ ది బెస్ట్' అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు.

ఆయా పోలింగ్ కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, ఆ ఫుటేజ్‌ను కూడా భద్రపరచాలని ఎన్నికల కమిషన్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. నామినేషన్లు వేయడానికి ప్రతిపక్ష పార్టీలకు అవకాశం ఇవ్వట్లేదని వైసీపీ తరపు న్యాయవాది మణిందర్ సింగ్ న్యాయస్థానానికి తెలిపారు. దీనిపై గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై తీసుకున్న చర్యలను సుప్రీంకోర్టుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నివేదించింది. ఎన్నికల కమిషన్ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, ఏపీ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలను బలంగా వినిపించారు. ఎన్నికల ప్రక్రియ మొదలయ్యాక మధ్యంతర రిట్ పిటిషన్ల ద్వారా కోర్టులు జోక్యం చేసుకోలేవని ధర్మాసనానికి వివరించారు. దీనిపై ఏకీభవించిన ధర్మాసనం.. ఎవరు ఎవరిని అడ్డుకున్నారనే వివాదాస్పద ఆరోపణలపై వాస్తవాలను ఈ దశలో తేల్చడం సాధ్యం కాదని తేల్చిచెప్పింది. ఎన్నికల ప్రక్రియలో అన్యాయం జరిగిందని, నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని భావించే అభ్యర్థులు ఎన్నికలు ముగిసిన తర్వాత చట్టప్రకారం ఎలక్షన్ పిటిషన్ల ద్వారా మాత్రమే న్యాయం కోరాలని ధర్మాసనం స్పష్టమైన మార్గదర్శనం చేసింది.

సుప్రీంకోర్టు తాజా ఉత్తర్వులతో రాష్ట్రవ్యాప్తంగా 100 పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల నిర్వహణకు సర్వ ఆటంకాలు తొలగిపోయాయి. గతంలో హైకోర్టు ఆదేశాల మేరకు ఎస్ఈసీ కేటాయించిన 48 గంటల గడువు ముగియడంతో.. సవరించిన షెడ్యూల్ ప్రకారం నవంబర్ 1వ తేదీన పోలింగ్, అవసరమైన సమస్యాత్మక ప్రాంతాల్లో నవంబర్ 2న రీ-పోలింగ్ యథాతథంగా జరగనున్నాయి. 3న కౌంటింగ్ జరిపి ఫలితాలు విడుదల చేస్తారు. ఎన్నికలు ఆగిపోతాయని లేదా వాయిదా పడతాయని ఆశించిన గొడ్డలి పార్టీకి ఈ తీర్పు కోలుకోలేని దెబ్బ అనుకోవచ్చు.

చైతన్యరథం




## అభివృద్ధి - సంక్షేమం - సామాజిక న్యాయం - సుపరిపాలనకి

# చిరునామాగా చంద్రన్న సారథ్య కూటమి ప్రభుత్వం

## విద్య, వైద్య రంగాల్లో విశేష సేవలు - ప్రగతి



### విద్యా రంగం

- పాఠశాలల్లో విద్యార్థులకు ప్రాంతానికి అనుగుణంగా విభిన్న మెనూలతో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తూ చిన్నారులకు తల్లిలా అండగా నిలుస్తున్న ప్రభుత్వం.
- దేశంలోనే తొలిసారిగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను భాగస్వాములను చేస్తూ మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ (మెగా పీటీఎం).
- విద్యార్థుల్లో క్రమశిక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత, వస్త్రధారణ, చేతుల శు భ్రత, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించేలా 'ముస్తాబు' కార్యక్రమం అమలు.
- గత ప్రభుత్వంలో నిలిచిపోయిన... ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, బ్యాగులు, మధ్యాహ్న భోజన సదుపాయాలు తిరిగి అందుబాటులోకి.
- విద్యావ్యవస్థలో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యాకిట్ల పంపిణీ.
- ఉపాధ్యాయుల బదిలీలను పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు చేపట్టిన ప్రభుత్వం.
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్దినెలల్లోనే రూ.2,986 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల.
- ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం పథకం కింద రూ.15 వేల ఆర్థిక సాయం.
- మంత్రి లోకేష్ విద్యారంగంలో తీసుకువచ్చిన విప్లవాత్మక సంస్కరణల ఫలితంగానే.. ఈ ఏడాది ప్రైవేటు స్కూళ్లను వదిలి ప్రభుత్వ పాఠశాలలకు 1,06,000 మంది విద్యార్థులు కొత్తగా ప్రవేశాలు.



### వైద్యారోగ్య రంగం



- గేట్స్ ఫౌండేషన్, టాటా సంజీవని సహకారంతో డిజిటల్ హెల్త్‌కేర్, యూనివర్సల్ హెల్త్‌పాలసీ వంటి కార్యక్రమాల ద్వారా వైద్యారోగ్య రంగంలో సమూల మార్పులకు శ్రీకారం.
- రెండేళ్లలో నెట్‌వర్క్ ఆసుపత్రులకు సుమారురూ.8,750 కోట్లను చెల్లించి పేదలకు మెరుగైన వైద్యసేవలు అందేలా ఆసరాగా నిలిచిన ప్రభుత్వం.
- 2026-27 బడ్జెట్‌లో వైద్యారోగ్య రంగానికి సుమారు రూ.19,000కోట్లు, ఎన్టీఆర్ వైద్యసేవ పథకానికి రూ.4,000 కోట్లు కేటాయించి పేదల వైద్యానికి భరోసా.
- గతంలో రూ.2 లక్షలుగా ఉన్న ఉచిత వైద్య సహాయ పరిమితిని రూ.5లక్షలకు పెంపు
- గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) పథకం పునరుద్ధరణ
- రెండేళ్లలో సుమారు రూ.1,740 కోట్లు ఖర్చు... వైసీపీ ఐదేళ్లలో ఖర్చు చేసింది రూ.897 కోట్లే
- రాష్ట్రంలో 5 స్కిల్ సెంటర్లు, 9 క్యాన్సర్ కేర్ ఆసుపత్రుల నిర్మాణానికి అడుగులు
- వీటి నిర్మాణానికి జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కింద కేంద్రం నుంచి రూ.1,500 కోట్ల నిధులు.
- గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన బేబీ కిట్స్ పంపిణీ పునరుద్ధరణ
- రూ.55 కోట్ల వ్యయంతో సుమారు 2.50 లక్షల మంది చిన్నారులకు రూ.1,400 విలువైన కిట్లు పంపిణీ
- 104, 108 సేవలను ఒకే సర్వీస్ ప్రొవైడర్ పరిధిలోకి తీసుకొచ్చిన ప్రభుత్వం
- రూ.60 కోట్లతో 190 కొత్త అంబులెన్సులను అందుబాటులోకి తెచ్చిన ప్రభుత్వం
- 104, 108 సిబ్బందికి అదనంగా రూ.4,000 జీతం అందజేసేలా చర్యలు
- గిరిజన ప్రాంతాల్లో డోలీ అవస్థలను నివారించేందుకు కంటైనర్ ఆసుపత్రుల ఏర్పాటు
- గిరిజన గర్భిణులకు సంరక్షణ వసతి గృహాలు, ఫుడ్‌బాస్కెట్ వంటి కార్యక్రమాలు అమలు
- విశాఖ, కర్నూల్, గుంటూరు జిల్లా ఆసుపత్రిల్లో రూ.50 కోట్లతో బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ చికిత్స కేంద్రాలు ఏర్పాటుకు శ్రీకారం



చైతన్యరథం

# నిత్యావసరాలు తక్కువ ధరలకు అందించాలి

- మున్సిపాలిటీలు, మండల కేంద్రాల్లోనూ మొబైల్ వాహనాల ద్వారా ధరణి బ్రాండ్ బియ్యం
- రేషన్‌షాపుల ద్వారా కందిపప్పు, పామాయిల్, గోధుమ పిండి సరఫరాకు ఏర్పాట్లు చేయాలి
- ఉల్లి ధరలు మరింత తగ్గేలా చర్యలు తీసుకోవాలి
- అధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించి సామాన్య ప్రజలకు అందుబాటు ధరల్లో సరుకులు అందించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి సారించారు. వివిధ నిత్యావసర వస్తువుల ధరలను వీలైనంత తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పెరుగుతున్న నిత్యావసరాల ధరలను నియంత్రించే అంశంపై మంగళవారం అధికారులతో సమీక్షించారు. భవిష్యత్తులో నిత్యావసర వస్తువుల సరఫరా ప్రణాళికలపై చర్చించారు. పౌరసరఫరాల శాఖతోపాటు వివిధ శాఖలకు చెందిన ఉన్నతా ధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ధరల నియంత్రణకు సంబంధించి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ మేరకు బియ్యం, కందిపప్పు, పామాయిల్, గోధుమ పిండి వంటి నిత్యావసరాలను తక్కువ ధరలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ధరణి బ్రాండ్ పేరుతో విక్రయిస్తున్న సూపర్ ఫైన్ బియ్యాన్ని రైతుబజార్లకే పరిమితం చేయకుండా మున్సిపాలిటీలు, మండల కేంద్రాలకు విస్తరించాలని ముఖ్యమంత్రి సూచించారు. అలాగే ధరణి బియ్యాన్ని మొబైల్ వాహనాల ద్వారా ప్రజలకు చేరువ చేయాలని స్పష్టం చేశారు. ఫైన్, సూపర్ ఫైన్ రకం బియ్యాన్ని కిలో రూ.49, రూ.50కు విక్రయించాలని సూచించారు.

### ధాన్యం, బియ్యంపై మార్కెట్ సెస్సు తగ్గించే అంశాన్ని పరిశీలించాలి

ఇక బహిరంగమార్కెట్‌లో కూడా బియ్యం ధరలను అదుపులో ఉంచేందుకు సీఎం ఆదేశాలతో మిల్లర్లు, హోల్ సేల్ అసోసియే షన్ ప్రతినిధులతో చర్చిస్తున్న ట్లు అధికారులు తెలిపారు. వివిధరకాల బియ్యం ధర లను తగ్గించి వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావడానికి మిల్లర్లు, హోల్ సేల్ అసోసియేషన్ ప్రతినిధులు అంగీకరించినట్టు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. బీపీటీ రకం స్టీమ్ బియ్యాన్ని కిలో రూ.66కు, సాధారణ రకం స్టీమ్ బియ్యాన్ని కిలో రూ.47కు మించకుండా విక్రయిస్తామని మిల్లర్లు అంగీకరించారని చెప్పారు. ప్రస్తుతం మార్కెట్‌లో బియ్యం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో, ధరణి బ్రాండ్ ద్వారా తక్కువ ధరలకు నాణ్యమైన బియ్యాన్ని అందించడంతోపాటు, ఇతర రకాల బియ్యం ధరల పైనా నియంత్రణ ఉండేలా చూడాలని సీఎం ఆదేశించారు. పొరుగు రాష్ట్రాలకు అక్రమంగా ధాన్యం తరలిపోకుండా అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులు, టోల్ గేట్ల వద్ద నిఘా పెంచాలని సూచించారు. ధాన్యం, బియ్యంపై మార్కెట్ సెస్సు భారాన్ని తగ్గించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు.

### దీపావళి నాటికి రేషన్‌షాపుల ద్వారా నిత్యావసరాలు

కందిపప్పు ధరలను తగ్గించేందుకు తీసుకున్న చర్యలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డుదారులకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నెలకు కిలో కందిపప్పును రూ.100కే అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుతం మార్కెట్‌లో కందిపప్పు కిలో రూ.170నుంచి రూ.200 వరకు పలుకుతున్న నేపథ్యంలో ప్రభుత్వ జోక్యంతో ధరల భారాన్ని తగ్గించేలా చూడాలని ఆదేశించారు. దీనికి సంబంధించి కేంద్రం నుంచి అవసరమైన సహాయాన్ని తీసుకోవాలని నిర్దేశించారు.రేషన్‌షాపుల ద్వారా కందిపప్పు సరఫరాకు అవసరమైన ఏర్పాట్లను వేగవంతం చేయాలని సూచించారు. పామాయిల్ ధరలను తగ్గించి సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావాలని చెప్పారు. రేషన్‌డిపోల ద్వారా లీటరు పామాయిల్‌ను రూ.125కే అందించేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. దీనికోసం అవసరమైన పామాయిల్‌ను టెండర్ల ద్వారా సేకరించి సరఫరా చేసే ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం మార్కెట్‌లో వంట నూనెల ధరలు పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వ సరఫరా ద్వారా వినియోగదారులకు ఉపశమనం కలిగించాలని పేర్కొన్నారు. అదేవిధంగా గోధుమ పిండిని కూడా రేషన్ దుకాణాల ద్వారా కిలో రూ.25కే అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కందిపప్పు, పామాయిల్, గోధుమపిండి వంటి నిత్యావసరాలను దీపావళి పండుగ నాటికి రేషన్ షాపుల ద్వారా అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### ఉల్లి ధరలు తగ్గుముఖం పట్టే అవకాశం

ఉల్లి ధరల నియంత్రణపై అధికారులు తీసుకున్న చర్యలపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఉల్లి ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వం ఇప్పటికే మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం ద్వారా రైతుబజార్లలో కిలో రూ.35కే విక్రయిస్తోన్నట్టు అధికారులు తెలిపారు. రానున్న రోజుల్లో మరో 800 మెట్రిక్ టన్నుల ఉల్లిని అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజలకు సరఫరా చేయనున్నట్లు వెల్లడించారు. వచ్చే కాలంలో కర్నూలు ప్రాంతంనుంచి ఉల్లిపంట మార్కెట్‌లోకి అందుబాటులో వస్తే సరఫరా పెరిగి ధరలుతగ్గే అవకాశం ఉందని వివరించారు. ఉల్లి ధర పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్న వినియోగదారులకు ఉపశమనం కలిగేలా సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలని సీఎం సూచించారు. నిత్యావసర వస్తువుల ధర పెరుగుదలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన చోట ప్రభుత్వ జోక్యం ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ధరల నియంత్రణకు తీసుకుం టున్న ఈ చర్యలతో నెలకు సుమారు రూ.100 కోట్ల భారం ప్రభు త్వంపై పడుతుందని అధికారులు సీఎంకు వివరించారు. ప్రభుత్వా నికి భారమైనా సరే ధరల పెరుగుదల నుంచి ప్రజలకు ఉపశమ నం కలిగించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన సరుకులు సరసమైన ధరలకు అందేలా సరఫరా వ్యవస్థను బలో పేతం చేయాలని, ధరల నియంత్రణ చర్యల ప్రయోజనాలు నేరుగా వినియోగదారులకు చేరేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో సీఎస్ సాయిప్రసాద్, పౌరసరఫరాల శాఖ కార్యదర్శి కన్నబాబు సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పైడితల్లి సిరిమానోత్సవం సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు



అమరావతి(చైతన్యరథం): ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. మన ఆధ్యాత్మిక విశ్వాసానికి, తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలకు, విజయనగరం సాంస్కృతిక వైభవానికి సిరిమానోత్సవం ప్రతీక. భక్తి పారవశ్యంతో లక్షలాది మంది భక్తులు పాల్గొనే ఈ మహోత్సవం మన వారసత్వ సంపద. అమ్మవారి చల్లని దీవెనలతో రాష్ట్ర ప్రజలందరికీ ఆయు రారోగ్యాలు, సుఖ సంతోషాలు, సిరి సంపదలు కలగాలని ఆకాంక్షించారు.

### ఉత్తరాంధ్ర ఇలవేల్పు పైడితల్లి: లోకేష్

ఉత్తరాంధ్ర ఇలవేల్పు, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి, భక్తుల కొంగుబంగారం పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం సందర్భంగా ప్రజలందరికీ మంత్రి లోకేష్ శుభా కాంక్షలు తెలిపారు. విజయ నగరం చారిత్రక - ఆధ్యాత్మిక వైభవానికి, సంస్కృతికి ప్రతీకపైడి తల్లి అమ్మవారి వైభవ సిరిమానోత్సవం. అమ్మవారి దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై 33,014 కేసులు ఇప్పటివరకు 244 ఎఫ్ఐఆర్‌ల నమోదు

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కోడ్ ఉల్లంఘనలు, శాంతిభద్రతల అమలుపై రాష్ట్ర ఎన్నికల సంఘం, ఏపీ ఎస్ఈసీ కో-ఆర్డినేషన్ ఐజీ బి.రాజకుమారి మంగళవారం సంయుక్త ప్రకటన విడుదల చేశారు. అక్టోబరు 27వ తేదీన నమోదైన వివరాలను వెల్లడించారు. అక్టోబరు 27వ తేదీన ఒక్కరోజే 9 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ 1ఏ, 1బీ ఉల్లంఘన కింద 1,177 కేసులు నమోదైనట్లు వివరించారు. బీఎన్ఎస్ఎస్ 126, 129 సెక్షన్ల కింద 1,179 మందిని బైండోవర్ చేసినట్లు చెప్పుకొచ్చా రు. ఒక్కరోజే 67 ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల నిఘా కోసం 814 స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ మోహరించాయని చెప్పారు. అక్టోబరు 15వ తేదీ నుంచి 27వ తేదీ వరకు మొత్తం 244 ఎఫ్ఐఆర్‌లను నమోదు చేసినట్లు వెల్ల డించారు. ఎంసీసీ ఉల్లంఘనలకు సంబంధించి మొత్తం 33,014 కేసులు నమోదు చేశామని చెప్పారు. శాంతిభద్రతల పర్యవేక్షణలో భాగంగా మొత్తం 17,652 మంది బైండోవర్ చేసినట్లు తెలి పారు. ఇప్పటివరకు మొత్తం ఆయుధాలు 9,217 స్వాధీనం/ డిపాజిట్ చేసినట్లు వివరించారు. క్షేత్రస్థాయిలో 814 స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ సేవలు అందిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.



# రాష్ట్రాభివృద్ధే మాకు ముఖ్యం

- కూటమి ఐక్యతను చెక్కు చెదరనివ్వం
- రాష్ట్ర శ్రేయస్సు దృష్టిలో పెట్టుకుని 'స్థానిక' సర్దుబాట్లు
- పొత్తు ధర్మం మేరకు క్షేత్రస్థాయిలో అందరూ కలిసి పనిచేయాలి
- సీఎం చంద్రబాబు సమర్థ నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు
- సార్వత్రిక ఎన్నికల్లో మాదిరి స్థానిక ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులను గెలిపించాలి
- డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ స్పష్టీకరణ



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రాభివృద్ధి కోసం కూటమిగానే ఉంటామని జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ స్పష్టం చేశారు. మూడు పార్టీల్లోనూ క్షేత్రస్థాయి ఒత్తిళ్లను అధిగమించి స్థానిక ఎన్నికల సీట్ల సర్దుబాటు చేసుకున్నామన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు కూటమికి ఇచ్చిన తీర్పు, కూటమి ధర్మాన్ని దృష్టిలో ఉంచుకునే ప్రస్తుతం సీట్ల సర్దుబాటు జరిగిందని చెప్పారు. సార్వత్రిక ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు కొన్ని స్థానాలకు మాత్రమే ఉంటుంది. ఇప్పుడు సీట్ల సర్దుబాటు ఎక్కువ స్థానాలకు చేసుకోవాల్సి ఉంటుంది. క్లిష్టతరమైనా సరే... రాష్ట్రాభివృద్ధి కోసం కూటమిగానే ఉంటాం. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో అభివృద్ధికి సంబంధించిన అంశాలు తమ ముందున్నాయన్నారు. సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో కలిసి మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో పవన్ మాట్లాడారు.

**జనసేనది సుదీర్ఘ ప్రయాణం**

జనసేనది సుదీర్ఘ ప్రయాణమని పార్టీ పెట్టినప్పుడే చెప్పా. ఏపార్టీ అయినా క్షేత్రస్థాయి నుంచి బలోపేతం కావడానికి చాలా సమయం పడుతుంది. మూడు పార్టీల్లోనూ ఒత్తిళ్లు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రయోజనాల కోసం కూటమిగా కొనసాగాలనే నిర్ణయానికి కట్టుబడి ఉన్నాం. స్థానిక సంస్థల్లో ఐక్యంగా కూటమి పార్టీలు ముందుకు వెళ్తున్నాయి. అన్ని పార్టీల నుంచి పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలయ్యాయి. టీడీపీ, బీజేపీ, జనసేన సీట్ల సర్దుబాటుపై ఏకాభిప్రాయానికి వచ్చాం... ఆ దిశగానే క్షేత్ర స్థాయిలోనూ అందరూ పనిచేయాలి. సార్వత్రిక ఎన్నికలతో పోల్చుకుంటే స్థానిక ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు కొంచెం క్లిష్టతరంగా ఉంటుంది. కూటమి స్ఫూర్తిని చాటేలా స్థానిక ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు చేసుకున్నాం.చాలామంది పోటీలో ఉన్నా..రాష్ట్ర శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని సీట్ల సర్దుబాటు జరిగింది. సీఎం చంద్రబాబు తనకున్న సుదీర్ఘ అనుభవంతో సీట్ల సర్దుబాటు విషయంలో చాలా మంచి కసరత్తు చేశారు.స్థానిక ఎన్నికల్లో సీట్లు దక్కించుకోలేని వాళ్లకు న్యాయంచేసే బాధ్యతతీసుకుంటాం. చేసుకున్న సీట్ల సర్దుబాటు ప్రకారం కూటమిపార్టీలు ప్రకటించిన అభ్యర్థులను గెలిపించాలి. సార్వత్రిక ఎన్నికల్లో ఏవిధంగా కూటమిని ఆశీర్వదించారో.. స్థానిక ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులను గెలిపించాలని పవన్ పిలుపు ఇచ్చారు.

**సీఎం చంద్రబాబు సమర్థ నాయకత్వంలో..**

క్లిష్ట పరిస్థితుల్లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సమర్థ నాయకత్వంలో ముందుకు సాగుతోంది. గత రెండున్నరేళ్లలో నాశాఖ పరిధిలోనే లక్ష న్నర కోట్లరూపాయల అభివృద్ధి పనులుచేపట్టాం. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన అనేక పథకాలను పునరుద్ధరించాం.రూ. 1.50కోట్ల వ్యయంతో గ్రామీణప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేస్తున్నాం. 2024లో చూపిన ఐక్యతను గ్రామస్థాయిలో మరోసారి చాటేలా అంతా కలిసి పనిచేయాలి. కూటమి ప్రభుత్వంపై నమ్మకంతోనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయి. దేశంలోకి వచ్చిన విదేశీపెట్టుబడుల్లో 25శాతం ఏపీకి వచ్చాయి. సీఎం చంద్రబాబు సమర్థనాయకత్వంలో పారిశ్రామిక వేత్తల్లో విశ్వాసం వచ్చింది. పల్లెపండుగ 1.0., 2.0 ద్వారా రహదారులు, పశువుల నీటి తొట్ల లాంటి మౌలిక సదుపాయాలు పూర్తి చేశాం. అడవితల్లి బాట ద్వారా గిరిజన ప్రాంతాల్లో ఆవాసాలకు రహదారులు వేశాం. భవితరాలకు స్వచ్ఛమైన పర్యావరణం అందించేలా చర్యలుచేపట్టాం.జల్ జీవన్‌మిషన్‌కింద రూ. 30 వేల కోట్లతో సురక్షిత తాగునీరు అందించే పనులు చేపట్టాం. 3.20కోట్ల మంది గ్రామీణ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేలా కార్యక్రమాలు చేపట్టాం. గత పాలకులు ఉద్యోగులను వేధించారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రూ. 30వేల కోట్ల చెల్లింపులు చేశాం. రూ. 22 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. గంజాయిపై ఉక్కుపాదం మోపాం.గ్రామస్వరాజ్యం దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని డిప్యూటీ సీఎం పవన్ తెలిపారు.

**తుఫాన్‌పై అప్రమత్తం**

స్థానిక సంస్థలు బలోపేతమైనప్పుడే గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుంది. అన్ని సవాళ్లను అధిగమించి స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతున్నాం. స్థానిక ఎన్నికల సమయంలోనే అర్నబ్ తుఫాను లాంటి ప్రకృతి విపత్తు కూడా వచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల పనుల్లో తీరికలేకుండా ఉన్నప్పటికీ సంక్షోభాన్ని కూడా సవాలుగా స్వీకరిస్తూ ఉండి కూడా తుఫానును ఎదుర్కొనేందుకు చర్యలు చేపట్టారు. నిరంతరం తుఫానుపై సమీక్ష నిర్వహిస్తూ అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. అర్నబ్ తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. ఎలాంటి ఆస్తి ప్రాణ నష్టాలు జరక్కుండా పటిష్టంగా ముందస్తు చర్యలు చేపట్టాం. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తుఫాన్‌ను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

**సీట్ల సర్దుబాటుకు చంద్రబాబు కృషి: మాధవ్**

రాష్ట్ర అభివృద్ధికి స్థానిక ఎన్నికలు చాలా కీలకమైనవని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. కూటమిలోని మూడు పార్టీల మధ్య సమన్వయం చక్కగా ఉందన్నారు. సీట్ల సర్దుబాటుకు సీఎం చంద్రబాబు చాలా కృషి చేశారన్నారు. చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌తో కలిసి సమన్వయంతో ముందుకెళ్లామని.. అందరం ఒక్కతాటిపైకి వచ్చి నిర్ణయాలు తీసుకున్నామని మాధవ్ తెలిపారు.

కూటమి ఆధ్వర్యంలో సంక్షేమం అభివృద్ధి సుపరిపాలన జరుగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరుతున్నాం. ఎన్నికల్లో ఏం చెప్పామో... అది చేశాం. ఇంకా చేస్తున్నాం. కూటమి పార్టీల అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలి. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం పూర్తిగా సహకరిస్తోందని మాధవ్ తెలిపారు.

# అర్నబ్ తుఫాన్.. ప్రాణనష్టం జరగకూడదు

- ప్రజల ఆస్తులు, పంటలు, పశుసంపద రక్షణకు ముందస్తు చర్యలు చేపట్టాలి
- లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి
- పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి
- మూడు జిల్లాల అధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు

అమరావతి (చైతన్యరథం): అర్నబ్ తుఫాన్ నేపథ్యంలో ఒక్క ప్రాణనష్టం కూడా జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, రైతుల పంటలు, పశుసంపద, ప్రజల ఆస్తులకు నష్టం తగ్గించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. మంగళవారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, జాయింట్ కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి తుఫాన్ ముందస్తు ఏర్పాట్లను మంత్రి సమీక్షించారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం బుధవారం యానాం సమీపంలో తుఫాన్ తీరం దాటే అవకాశం ఉందని, గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో, గరిష్ఠంగా 140 కిలోమీటర్ల వరకు గాలులు వీచే ప్రమాదమున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

తీరప్రాంతాలు, లోతట్టు గ్రామాలు, వరద ముంపు ప్రాంతాలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదమున్న ప్రదేశాల్లో ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని మంత్రి ఆదేశించారు. మూడు జిల్లాల్లో 24 గంటల కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి పునరావాస కేంద్రాల్లో ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు, విద్యుత్ ఏర్పాట్లు కల్పించాలన్నారు.

గర్భిణులు, వృద్ధులు, చిన్నారులు, దివ్యాంగులకు ప్రత్యేక రక్షణ కల్పించడంతోపాటు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సహాయక బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ప్రమాదకర రహదారులు, వంతెనలు, వాగుల వద్ద రాకపోకలను నియంత్రించాలన్నారు. వ్యవసాయ, ఉద్యానవన పంటల రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటలు, కల్లాల్లోని ధాన్యాన్ని సురక్షితంగా



భద్రపరచాలని, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా టార్పాలిన్లు, గోదాములు అందుబాటులో ఉంచాలన్నారు. వరి, మొక్కజొన్న, పత్తి, అపరాల పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. అరటి, బొప్పాయి, కొబ్బరి, ఆయిల్‌పామ్, మామిడి తోటలకు గాలుల ప్రభావంతో నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ముందస్తు హెచ్చరికలు అందించాలని ఆదేశించారు.

పశువులను ముంపు ప్రాంతాల నుంచి తరలించి పశుగ్రాసం, మందులు, పశువైద్య బృందాలను సిద్ధంగా ఉంచాలని మంత్రి సూచించారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, చేపలు, రొయ్యల చెరువుల గట్లను పరిశీలించి ఆక్వా రైతులను అప్రమత్తం చేయాలన్నారు.

శ్రీకాకుళంలో వంశధార, నాగావళి పరివాహక ప్రాంతాలు, పార్వతీపురం మన్యంలో కొండ ప్రాంతాలు, గిరిజన గ్రామాలు, కోనసీమలో గోదావరి డెల్టా, తీరప్రాంతాలు, ఆక్వా చెరువులపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. మంగళవారం నాటికే అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని, తుఫాన్ తీవ్రత సమయంలో ప్రజలు అనవసరంగా బయటకు రాకుండా చూడాలని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. తుఫాన్ తగ్గిన వెంటనే గ్రామాలవారీగా పంట, ఆస్తినష్టం అంచనాలు ప్రారంభించి సహాయక చర్యలను వేగవంతం చేయాలన్నారు. కలెక్టర్లు క్షేత్రస్థాయి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన నిధులు, సిబ్బంది, పరికరాల వివరాలను ప్రభుత్వానికి తెలియజేయాలని ఆదేశించారు.

# అభివృద్ధి, సంక్షేమమే మన గెలుపు అస్త్రాలు

- కూటమి ఎంపీటీసీ, జెడ్పీటీసీ అభ్యర్థులను ఏకపక్షంగా గెలిపించండి
- మంత్రి నిమ్మల రామానాయుడు పిలుపు
- పాలకొల్లులో కూటమి అభ్యర్థులకు బీ ఫారంల పంపిణీ
- పాల్గొన్న మంత్రి నిమ్మల, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు షరీఫ్



పాలకొల్లు (చైతన్యరథం): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలకొల్లు నియోజకవర్గంలోని 3 జడ్పీటీసీ, 41 ఎంపీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థులను ఏకపక్షంగా గెలిపించాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రజలను కోరారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలే ఎన్నికల్లో తమ అభ్యర్థుల విజయానికి సోపానాలని ఆయన పేర్కొన్నారు.

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులోని మంత్రి కార్యాలయంలో మంగళవారం టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎంఏ షరీఫ్‌తో కలిసి 3 జడ్పీటీసీ, 41 ఎంపీటీసీ స్థానాలకు పోటీలో ఉన్న కూటమి అభ్యర్థులకు పార్టీ బీ ఫారాలను మంత్రి రామానాయుడు అందజేశారు. పాలకొల్లు మండలం నుంచి మేడిది ఉషారాణి, యలమంచిలి మండలం నుంచి కొడవటి నాగలక్ష్మి,పోడూరుమండలం నుంచి దాసరి మిస్సమ్మ, పాలకొల్లు ఎంపీపీగా అంగర వీరభద్రకుమార్ (చిన్న), యలమంచిలి ఎంపీపీగా పీతల శ్రీనివాస్, తాళ్ల నాగరాజు, పోడూరు ఎంపీపీగా దొంగ ప్రసాద్‌ల పేర్లను ప్రకటించారు.

అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ, పాలకొల్లు నియోజకవర్గాన్ని అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా నిలిపేందుకు నిరంతరం కృషిచేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టడంతోపాటు ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నామని వివరించారు. ఈ పనులను దృష్టిలో ఉంచుకుని కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాక్షస, నియంతృత్వ ధోరణులఉ తప్ప ప్రజాస్వామ్య విధానాలు అసలే లేవని మంత్రి విమర్శించారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఘోరంగా ఓడించినా ఆ పార్టీ విష సంస్కృతిలో మార్పు రాలేదని ప్రజలు భావిస్తున్నారన్నారు. వైసీపీకి మరో అవకాశం ఇస్తే రాష్ట్ర ప్రజలతోపాటు భావితరాల భవిష్యత్తు కూడా అంధకారంలో పడుతుందని వ్యాఖ్యానించారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి వైసీపీని రాజకీయంగా శాశ్వతంగా భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పటి నుంచి, గొడ్డలి పార్టీ ఒక వ్యూహం ప్రకారం రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ కు విఘాతం కలిగిస్తోందన్నారు.

ప్రజా బలం పూర్తిగా కోల్పోయిన గొడ్డలి పార్టీ స్దానిక సంస్దల ఎన్నికల్లో ఓడిపోతామనే నిరాశతో ఎన్నికల ప్రక్రియకు అడుగడుగునా అడ్డుతగులు తోందనీ, అనేక చోట్ల, ఇతర రాష్ట్రాల నుంచి గుండాలను, కిల్లర్ గ్యాంగులను రప్పించి రక్తపాతం సృష్టించాలని చూసి, రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారన్నారు. గొడ్డలి పార్టీ తరపున పోటీచేయడానికి అభ్యర్దులే ముందుకు రాలేదనీ, తమ బలహీనతను కప్పిపుచ్చుకోవడానికే మమ్మల్ని నామినేషన్ వేయనీయడం లేదంటూ, కోర్టులకెక్కిన విషయం ప్రజలు కల్లారా చూస్తున్నారన్నారు.

2020–21 స్థానిక ఎన్నికల్లో జగన్ తాను సృష్టించిన అరాచకాలు, అకృత్యాలు మరిచిపోయి, మొత్తం ప్రశాంతంగా జరిగాయని.. ఒక్క హింసాత్మక ఘటన జరిగినట్లుగా చూపించలేరని సవాల్ విసురుతున్నాడని.. అయితే 2021 నాటి స్థానిక ఎన్నికల అకృత్యాలు, అరాచకాలపై 200 పేజీల పుస్తకమే వేయచ్చునని ఎద్దేవా చేశారు. రప్పా రపాపా అంటూ రక్తపాతం, రౌడీయిజం, కక్ష సాధింపులు, ప్రజలను భయపెట్టడం, అడ్డదారుల్లో అధికారంలోకి రావాలనుకోవడం గొడ్డలి పార్టీ జెండా, అజెండా అని విమర్శించారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీఏ కూటమి డబుల్ ఇంజన్‌సర్కారు నడుస్తోందనీ, స్థానిక ఎన్నికల్లో కూడా కూటమి అభ్యర్థులను గెలిపించడం వల్ల త్రిబుల్ ఇంజిన్ సర్కారు అవుతుందని మంత్రి తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గ అభివృద్ధి కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రభుత్వపరంగా పెద్ద మొత్తంలో నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. గత రెండేళ్లలో నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.1,245 కోట్ల నిధులు తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాలంటే స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులనే గెలిపించాలని కోరారు.

వైసీపీకి ఓటు వేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని, అభివృద్ధికి ఆటంకం కలగకుండా ప్రజలు నిర్ణయం తీసుకోవాలని మంత్రి అన్నారు. నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలను పరిగణనలోకి తీసుకుని కూటమి అభ్యర్థుల విజయాన్ని కానుకగా అందించాలని కోరారు. స్థానిక ఎన్నికలను నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలు ఇచ్చే తీర్పుగా అభివర్ణించిన మంత్రి నిమ్మల మూడు జడ్పీటీసీ, 41 ఎంపీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో షరీఫ్‌తోపాటు టీడీపీ నర్సాపురం ఇన్చార్జి పొత్తూరి రామరాజు, కూటమి నాయకులు పాముల రజిని కుమార్, కలిదిండి రామచంద్ర రాజు, మామిడి శెట్టి పెద్దిరాజు, శ్రీనివాసు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, బోనం చినబాబు, తులా రామలింగేశ్వరరావు, ఉన్నమట్ల కబర్ది, ఎర్రంశెట్టి పద్మారావు, మేడిది డేవిడ్ జాన్ రాజు, కొడవటి వరబాబు, జడ్పీటీసీ కూటమి అభ్యర్థులు ఉషారాణి, నాగలక్ష్మి, మిస్సమ్మ, తదితరులు మాట్లాడారు.

### ఉడత బెదిరింపులకు భయపడతామా..

# జగన్ ‘వడ్డీ’ హెచ్చరికలను ఎవరూ లెక్కచేయరు!

- అధికారం పోయినా బెదిరింపుల ధోరణి మారలేదు
- ఐదేళ్ల అరాచకాలను మర్చిపోయి ఇప్పుడు ప్రజాస్వామ్యంపై నీతులా?
- సొంత పార్టీ కార్యకర్తపైనే దాడి.. ఇదే వైసీపీ రాజకీయ సంస్కారం
- నాడు ఎన్నికల అధికారులతో వివాదాలు.. నేడు పోలీసులకు హెచ్చరికలా?
- మేనమామ అంటే తండ్రితో సమానం.. మేనకోడలి పెళ్లి వేదికపై వివాదం ఎందుకు?
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి (చైతన్యరథం): గొడ్డలి పార్టీ అధ్యక్షుడు జగన్ ఉడత బెదిరింపులకు భయపడేవారెవరూ లేరని.. ఇప్పుడు మీ టైం, తర్వాత మా టైం అంటూ వడ్డీతో చెల్లిస్తామని పోలీసులను హెచ్చరించడం మానుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. పగటి కలలు కనడానికి ఎవరి అనుమతీ అవసరం లేదు... కానీ ఆ కలలతో అధికారులను భయపెట్టాలనుకోవడం మీ భ్రమ మాత్రమే. ప్రజాస్వామ్యంలో ఎవరి టైం నడవాలో నిర్ణయించేది ప్రజలే తప్ప మీ బెదిరింపులు కాదని మంగళవారం ఓ ప్రకటనలో మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఆడలేక మద్దెల ఓడన్నట్లు ఐదేళ్ల పాలనలో జరిగిన తప్పులపై సమాధానం చెప్పకుండా పోలీసులకు ప్రతీకార హెచ్చరికలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. అధికార యంత్రాంగాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకున్నారనే విమర్శలు ఎదుర్కొన్న జగన్, ఇప్పుడు అదే అధికారులను బెదిరించడం విడ్డూరమన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా జరిగిన హింసను జగన్ మర్చిపోయినా రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదన్నారు. 2020లో నామినేషన్ల సందర్భంగా గుంటూరు, చిత్తూరు, కడప, కర్నూలు, ప్రకాశం జిల్లాల్లో ఘర్షణలు చోటుచేసుకున్నాయని గుర్తుచేశారు. మాచర్లలో టీడీపీ నాయకులు బొండా ఉమామహేశ్వరరావు, బుద్ధా వెంకన్న ప్రయాణిస్తున్న కారుపై దాడి జరిగిన విషయాన్ని ప్రస్తావించారు. నామినేషన్ల సమయంలో హింసపై వచ్చిన ఫిర్యాదులతో గుంటూరు, చిత్తూరు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీల బదిలీలకు అప్పటి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించిన విషయం వాస్తవం కాదా అని



నిలదీశారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ పదవీకాలాన్ని తగ్గిస్తూ తెచ్చిన ఆర్డినెన్స్‌ను హైకోర్టు కొట్టివేసిన చరిత్ర ఎవరిదని ప్రశ్నించారు. తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్నట్లు నాడు జరిగినవన్నీ మర్చిపోయి ఇప్పుడు ప్రజాస్వామ్యంపై గొడ్డలి పార్టీ అధ్యక్షుడు జగన్ ఉపన్యాసాలు ఇవ్వడం విడ్డూరమన్నారు.

సొంత పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి అనపర్తి మణికంఠపై దాడి ఘటనలో మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజాపై కేసు నమోదవడం వైసీపీలో కార్యకర్తలకు దక్కుతున్న గౌరవాన్ని తెలియజేస్తోందన్నారు. క్షణికావేశంలో తొందరపడ్డానని స్వయంగా రాజా చెప్పిన తర్వాత కూడా జగన్ ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. పుంగనూరులో జరిగిన ఎన్నికల ఘర్షణల్లో కూటమి నాయకులు గాయపడిన విషయాన్ని గుర్తుచేశారు. ఎంపీ మిథున్ రెడ్డి సృష్టించిన హింసాకాండ, కారుతో కూటమి నాయకులను, కార్యకర్తలను గుద్దిన ఘటన జగన్‌కు కనపడటం లేదా అని ప్రశ్నించారు. మేనమామ అంటే తండ్రితో సమానం. అలాంటి స్థానంలో ఉన్న జగన్ తన మేనకోడలి వివాహ వేడుక వేదిక విషయంలో సొంత చెల్లి షర్మిలతో వివాదానికి దిగడం బాధాకరం అని మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. భద్రతా కారణాలు ఉన్నాయని చెబుతున్న జగన్, కుటుంబ సభ్యుల మధ్య సమస్యను సామరస్యంగా ఎందుకు పరిష్కరించుకోలేక పోతున్నారని ప్రశ్నించారు. ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ, వైసీపీ సహా ప్రతి పార్టీ అభ్యర్థి స్వేచ్ఛగా నామినేషన్ వేస్తున్నారని, ఎక్కడైనా ఆటంకాలు ఎదురైతే ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. జగన్ పాదయాత్రలు చేసిన.. పొర్లుదండాలు పెట్టినా ప్రజల విశ్వాసాన్ని పొందలేరని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

చైతన్యరథం

# 'అర్నబ్'పై ఆర్ అండ్ బీ శాఖ అప్రమత్తం

- 53 కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు
- తుఫాన్ ప్రభావిత ప్రాంతాల పర్యవేక్షణకు 57 మంది నోడల్ అధికారులు.. 24 గంటల పాటు సహాయక సేవలు
- 614 ప్రమాదకర ప్రాంతాల గుర్తింపు.. రహదారులపై ప్రత్యేక నిఘా, అత్యవసర మరమ్మతులకు ఏర్పాట్లు
- 571 జేసీబీలు, 382 ఇతర యంత్రాలు, 596 పవర్ సా మెషీన్లు సిద్ధం
- రహదారులపై అడ్డంకుల తక్షణ తొలగింపునకు చర్యలు
- అధికారులకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశం

అమరావతి (చైతన్యరథం): అర్నబ్ తుఫాన్ నేపథ్యంలో రోడ్ల భద్రత, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బీ శాఖ అధికారులను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా రహదారుల భద్రత, రాకపోకలకు అంతరాయం కలగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై ఆర్ అండ్ బీ శాఖ ఉన్నతాధికారులతో రాష్ట్ర జనార్దన్ రెడ్డి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు కలగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎక్కడైనా రహదారులు దెబ్బతిన్నా వెంటనే మరమ్మతులు చేపట్టి రాకపోకలను పునరుద్ధరించేలా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ఆర్ అండ్ బీ శాఖ కార్యదర్శి కోన శశిధర్, ఇంజినీర్-ఇన్-చీఫ్‌లు శేషుకుమార్, రామచంద్ర, సీఈలు, ఎస్ఈలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### రాష్ట్రవ్యాప్తంగా 53 కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు

తుఫాన్ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్ అండ్ బీ శాఖ రాష్ట్రవ్యాప్తంగా ముందస్తు చర్యలు చేపట్టిందని తెలిపారు. ఇందులో భాగంగా 53 కంట్రోల్ రూమ్‌లు, హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేసి, అత్యవసర పరిస్థితులను పర్యవేక్షించేందుకు 57 మంది నోడల్ అధికారులను నియమించినట్లు వివరించారు. కంట్రోల్ రూమ్‌లలో అవసరమైన సిబ్బంది, యంత్రాలు, ఇతర సామగ్రిని అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.

అలాగే, ఆర్ అండ్ బీ శాఖ అనుబంధ విభాగాలతో ఇప్పటివరకు 17 ఉమ్మడి సమన్వయ సమావేశాలు నిర్వహించి క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. ప్రధాన కార్పొరేషన్లలో టోల్‌ఫ్రీ సేవలను ఏర్పాటు చేసి 24 గంటలూ నిరంతర సేవలు అందించేలా చర్యలు తీసుకుంది.

### 614 సమస్యాత్మక ప్రాంతాల గుర్తింపు

తుఫాన్ ప్రభావంతో రహదారులు, వంతెనలు, కల్వర్టులు దెబ్బతినే అవకాశం ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించిన అధికారులు రాష్ట్రవ్యాప్తంగా 614 సమస్యాత్మక, ప్రమాదకర ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన ముందస్తు జాగ్రత్తలు చేపట్టినట్లు పేర్కొన్నారు. రహదారులపై చెట్లు కూలిపడటం, మట్టి పేరుకుపోవడం, కొండచరియలు విరిగిపడటం వంటి పరిస్థితులు తలెత్తితే వెంటనే అడ్డంకులను తొలగించి రాకపోకలను పునరుద్ధరించేందుకు అవసరమైన యంత్రాలను అందుబాటులో ఉంచినట్లు స్పష్టం చేశారు. ఇందుకోసం 571 జేసీబీలు, పొక్లెయిన్లు, 382 ఇతర యంత్రాలు, 596పవర్ రంపాలను, అత్యవసర సహాయక చర్యల కోసం సిబ్బంది, అవసరమైన సామగ్రిని కూడా సిద్ధం చేసినట్లు తెలిపారు.



### రహదారులు దెబ్బతింటే తక్షణ మరమ్మతులు

తుఫాన్ ప్రభావంతో రహదారులపై గండ్లు పడినా, రహదారులు కోతకు గురైనా, ధ్వంసమైనా ఏమాత్రం ఆలస్యం చేయకుండా మరమ్మతులు చేపట్టాలని అధికారులను మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆదేశించారు. దెబ్బతిన్న రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలను తక్షణమే పునరుద్ధరించేందుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎక్కడైనా రహదారులు కోతకు గురైనా, ధ్వంసమైనా మరమ్మతులు చేపట్టేందుకు అవసరమైన అంచనాలను వెంటనే రూపొందించి, సమగ్ర నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు.రహదారులపై ఏర్పడే గండ్లను పూడ్చి, రాకపోకలను పునరుద్ధరించేందుకు స్థానిక కాంట్రాక్టర్లను ముందుగానే గుర్తించి సిద్ధంగా ఉంచాలని సూచించారు. తక్షణ మరమ్మతులకు అవసరమైన నిర్మాణసామగ్రి,యంత్రాలు, సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని, క్షేత్రస్థాయిలో సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించేలా ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

### కల్వర్టులు, వంతెనల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు

భారీ వర్షాల సమయంలో నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడకుండా కల్వర్టులు, వంతెనల కింద పేరుకుపోయిన వ్యర్థాలు, శిథిలాలను తొలగించాలని మంత్రి ఆదేశించారు. రోడ్ డ్యామ్‌లు, నీటిలో మునిగే అవకాశం ఉన్న సబ్‌మెర్సిబుల్ కల్వర్టుల వద్ద నీటి లోతును సూచించే డెప్త్ ఇండికేటర్లను సిద్ధంగా ఉంచాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముంపునకు గురయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ఎండిపోయిన, పూర్తిగా దెబ్బతిన్న చెట్లను గుర్తించి తొలగించాలని సూచించారు.

### ఫీల్డ్ ఇంజినీర్ల సెలవులు రద్దు

తుఫాన్ సమయంలో అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయి ఇంజినీరింగ్ సిబ్బంది అందుబాటులో ఉండాలని మంత్రి ఆదేశించారు. ఇందులో భాగంగా ఫీల్డ్ ఇంజినీర్ల సెలవులను రద్దు చేసి, అత్యవసర పరిస్థితుల్లో ఎవరూ విధులకు దూరంగా ఉండకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. స్థానిక ఆర్ అండ్ బీ శాఖ ఎస్ఈలు, డీఈలు, ఈఈలు క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, రహదారులపై ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

### ప్రజా రవాణాకు అంతరాయం కలగకుండా చర్యలు

తుఫాన్ సమయంలో ప్రజలకు రవాణాపరమైన ఇబ్బందులు కలగకుండా రహదారులపై ఏర్పడే అడ్డంకులను తక్షణమే తొలగించాలని అధికారులకు మంత్రి స్పష్టం చేశారు. దెబ్బతిన్న రహదారులు, వంతెనలు, కల్వర్టుల వద్ద పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, అవసరమైన మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ప్రజా భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, రహదారుల అనుసంధానంలో అంతరాయాలను తగ్గించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, తుఫాన్ ప్రభావం తగ్గిన వెంటనే దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను పునరుద్ధరించేలా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

# తుఫాన్ ప్రభావం తగ్గే వరకు ఇళ్లలో, పునరావాస శిబిరాల్లో సురక్షితంగా ఉండాలి

- ప్రజలకు హోం మంత్రి అనిత సూచన
- అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశామని వెల్లడి
- రేవు పోలవరం, బోయపాడు గ్రామాల్లో పునరావాస కేంద్రాల పరిశీలన
- మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి.. అధికారుల సూచనలు పాటించాలి
- జోరు వానలో తీర ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి

పాయకరావుపేట (చైతన్యరథం): అర్నబ్ తుఫాన్ ప్రభావం తగ్గే వరకు ప్రజలు ఇళ్లలోకానీ, పునరావాస కేంద్రాల్లో కానీ సురక్షితంగా ఉండాలని హోం మంత్రి వంగలపూడి అనిత సూచించారు. అత్యవసర మైతే తప్ప 48 గంటలపాటు ఎవరూ బయటకి రావొద్దన్నారు. ప్రాణ నష్టం జరగకుండా చూడటమే ప్రభుత్వ ప్రాధాన్యత అన్నారు. అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు.

తుఫాన్ నేపథ్యంలో జోరువానలో మంగళవారం అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం లోని తీరప్రాంత గ్రామాల్లో మంత్రి అనిత పర్యటించారు. యస్.రాయవరం మండలం రేవుపోలవరం, నక్కపల్లి మండలం బోయపాడు గ్రామాల్లో తుఫాన్ ముందస్తు చర్యలను పరిశీలించారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను సందర్శించి, అక్కడి ఏర్పాట్లు, ప్రజలకు కల్పిస్తున్న వసతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.



### పునరావాస కేంద్రాల్లో వసతులపై ఆరా

రేవు పోలవరం గ్రామంలోని పునరావాస కేంద్రంలో స్థానికులతో మాట్లాడిన హోంమంత్రి అనిత.. వారి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పునరావాస కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా లేదా అని అధికారులను ఆరా తీశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.

అనంతరం రేవు పోలవరం తీరానికి చేరుకున్న మంత్రి మత్స్యకారులతో మాట్లాడారు. తుఫాన్ తీవ్రత, బలమైన గాలుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, సముద్రంలోకి చేపల వేటకు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తుఫాన్ ప్రభావం తగ్గే వరకు ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, అత్యవసరమైతే అధికారులు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని కోరారు.

### తుఫాన్ రక్షణ భవనం పరిశీలన

నక్కపల్లి మండలం బోయపాడు గ్రామంలో తుఫాన్ రక్షణ భవనంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని హోంమంత్రి పరిశీలించారు. అక్కడ ఆశ్రయం పొందుతున్న మత్స్యకారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల భద్రత కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని, తుఫాన్ సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తుఫాన్ తీరాన్ని దాటే సమయంలో బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

### కమాండ్ కంట్రోల్ రూమ్‌లో అధికారులకు సూచనలు

నక్కపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌ను హోంమంత్రి అనిత సందర్శించారు. తుఫాన్ పరిస్థితులు, అధికార యంత్రాంగం చేపడుతున్న ముందస్తు చర్యలను పరిశీలించి,అక్కడి అధికారులకు పలుసూచనలు చేశారు. తీర ప్రాంత గ్రామాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని,ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు. తుఫాన్ ప్రభావం తగ్గే వరకు అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని,ప్రజలకు ఎలాంటిఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రజలంతా అధికారుల సూచనలు,హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని, అనవసరంగా బయటకు రావద్దని హోంమంత్రి అనిత విజ్ఞప్తి చేశారు.

# చెప్పాం.. చేస్తున్నాం..
# అన్న క్యాంటీన్లతో అందరి ఆకలి తీరుస్తున్నాం

- పేదల నోటికాడి కూడు లాగేసిన నీచ చరిత్ర జగన్‌దే
- పేదలకు రూ. 5 కే పౌష్టికాహారం అందిస్తే ఓర్వలేకపోయిన గొడ్డలిపార్టీ
- అన్న క్యాంటీన్లను మూసేసి పేదలకు తీరని ద్రోహం చేసిన వైసీపీ
- ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించాం
- ఎన్టీఆర్ స్ఫూర్తితో పవిత్ర యజ్ఞంలా నిర్వహిస్తున్న సీఎం చంద్రబాబు
- రాష్ట్రవ్యాప్తంగా 273 అన్న క్యాంటీన్ల ద్వారా ఇప్పటివరకు 12.60 కోట్ల మందికి పైగా భోజనం అందించాం
- ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్



అమరావతి (చైతన్యరథం): 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో నడిచిన వైసీపీ పాలనలో సాగిన అరాచకాలు, దుర్మార్గాలు, ప్రజా వ్యతిరేక విధానాలను రాష్ట్ర ప్రజలు నేటికీ మరిచిపోలేదని ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మండిపడ్డారు. అన్నింటికంటే మించి, ఒక మనిషి ఇంత దారుణంగా దిగజారగలడా అని యావత్ సమాజం ఛీత్కరించుకునే నీచమైన పనిని ముఖ్యమంత్రి హోదాలో ఉండి జగన్మోహన్ రెడ్డి చేశారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..సహజంగా కనీస మానవత్వం ఉన్న ఏ వ్యక్తైనా ఆకలితో ఉన్నవారిని చూస్తే పిడికెడు అన్నం పెట్టాలని అనుకుంటాడు.. ఒకవేళ పెట్టలేని నిస్సహాయ స్థితిలో ఉన్నా అయ్యో పెట్టలేకపోయామే అని బాధపడతాం తప్ప, తింటున్న వాడి చేతిలోంచి కంచాన్ని లాక్కోవాలని మనిషన్నవాడు ఎవడూ అనుకోడు.. కానీ ఐదేళ్ల పాలనలో జగన్మోహన్ రెడ్డి సరిగ్గా అదే పని చేశారని దుయ్యబట్టారు. పేదలు తింటున్న కంచాన్ని బలవంతంగా లాక్కొని విసిరిపారేశారు. చేతనైతే అన్నం పెట్టాలి, కానీ ఆకలితో ఉన్న పేదవాడి ఎదురుగా ఉన్న తిండి గిన్నెను లాక్కుని విసిరేసే వాడిని సమాజంలో ఏమంటారు? పక్కా సైకో అంటారు. కనీస కనికరం, మానవత్వం లేని రాక్షస ప్రవర్తన అది. సరిగ్గా అలాంటి సైకో మనస్తత్వంతోనే జగన్మోహన్ రెడ్డి పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను మూసివేయించి, పేద ప్రజల నోటికాడి ముద్దను నిర్దాక్షిణ్యంగా లాక్కున్నారు. ఇంతకంటే ఘోరమైన, నీచమైన చర్య మరొకటి ఉండదని పట్టాభిరామ్ నిప్పులు చెరిగారు.

**ఎన్టీఆర్ ఆశయాలకు నిలువెత్తు రూపం అన్న క్యాంటీన్లు..**

రాష్ట్రంలో ఏ ఒక్క పేదవాడూ ఆకలితో అలమటించకూడదన్న పవిత్ర సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన 'అన్న క్యాంటీన్లు' నేడు పేదల కడుపు నింపుతూ ఆదర్శంగా నిలుస్తున్నాయని పట్టాభిరామ్ పేర్కొన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఆగస్టు 2024లో అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించి రికార్డు స్థాయిలో పేదలకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామని ఆయన తెలిపారు. 2014-19 మధ్య అన్న నందమూరి తారక రామారావు ఆశయాలను నిలువెత్తు నిదర్శనంగా.. ఆయన స్ఫూర్తితో అన్న క్యాంటీన్లకు సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారు. జేబులో కేవలం రూ. 5 ఉంటే చాలు.. పేదవాడు, రైతు, కార్మికుడు, మహిళ, విద్యార్థి అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ కడుపునిండా గౌరవంగా భోజనం చేసే వెసులుబాటు కల్పించారు. కానీ గత వైసీపీ పాలనలో జగన్మోహన్ రెడ్డి సైకోలా వ్యవహరించి, పేదల నోటికాడి ఆ అన్నాన్ని కూడా నిర్దాక్షిణ్యంగా లాక్కున్నారు. మద్యం, ఇసుక, మైనింగ్ దోపిడీలకు పాల్పడటమే కాకుండా, నిరుపేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను మూసివేసి అత్యంత దారుణంగా దిగజారారు. చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కాగానే అన్న క్యాంటీన్లను పునఃప్రారంభిస్తామని గత ఎన్నికల ముందు ప్రజలకు మాట ఇచ్చాం. చెప్పిన మాట ప్రకారం ఆగస్టు 2024లోనే తిరిగి తెరిచాం. 'చెప్పాం.. చేస్తున్నాం' అన్నదే మా నినాదం. చేసిన అభివృద్ధిని, అందించిన సంక్షేమాన్ని ప్రజల ముందుంచి తలెత్తుకుని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆశీర్వదించమని అడుగుతున్నాం. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కలిపి 273 అన్న క్యాంటీన్లు విజయవంతంగా నడుస్తున్నాయి. ఇందులో పట్టణ ప్రాంతాల్లో 205, గ్రామీణ ప్రాంతాల్లో 68 క్యాంటీన్లను ఏర్పాటు చేశాం. అక్షయపాత్ర ఫౌండేషన్ భాగస్వామ్యంతో అత్యాధునిక, పరిశుభ్రమైన వంటశాలల ద్వారా అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు, భద్రత పాటిస్తూ మూడు పూట్లా రుచికరమైన, పౌష్టిక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నాం. అన్న క్యాంటీన్లు పేదలకు అన్నం పెట్టే దేవాలయాలని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నోసార్లు సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనతో పాటు నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేష్, కూటమి ప్రజాప్రతినిధులంతా తరచూ అక్కడ భోజనం చేస్తూ నాణ్యతను పరిశీలిస్తున్నాం. ఆగస్టు 2024 నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా ఏకంగా 12 కోట్ల 60 లక్షల మందికి పైగా అన్న క్యాంటీన్ల ద్వారా భోజనం చేశారు. ఉదయం అల్పాహారం 4 కోట్ల 82 లక్షల మంది, మధ్యాహ్న భోజనం 5 కోట్ల 60 లక్షల మంది, రాత్రి భోజనం 2 కోట్ల 22 లక్షల మంది ఇంత భారీ స్థాయిలో పేదల ఆకలి తీరుస్తుండటం చంద్రబాబు ప్రజాహిత పాలనకు నిదర్శనం. పేద ప్రజల సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యంగా కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని పట్టాభిరామ్ స్పష్టం చేశారు.

**దేశంలోనే అతిపెద్ద ఆహార పథకం..**

దేశంలోనే ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న అతిపెద్ద ఆహార పథకాల్లో ఒకటిగా ఆంధ్రప్రదేశ్‌లోని 'అన్న క్యాంటీన్లు' చరిత్ర సృష్టిస్తున్నాయని పట్టాభిరామ్ అన్నారు. రూ. 250 కోట్లకు పైగా ప్రజాధనాన్ని వెచ్చించి పేదవాడి ఆకలి తీరుస్తుంటే, గతంలో పేదల కంచాన్ని లాక్కున్న జగన్ రెడ్డి ఏ మొహం పెట్టుకుని ప్రజల వద్దకు వచ్చి ఓట్లు అడుగుతున్నారని ఆయన తీవ్రస్థాయిలో నిలదీశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మేము రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తుంటే, ఏ అన్న క్యాంటీన్ వద్ద చూసినా ప్రజలు ఎంతో తృప్తిగా, ఆనందంతో బయటకు వస్తున్నారు. 'చంద్రబాబు నాయుడు చల్లగా ఉండాలి, ఆయనే కలకాలం ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి మమ్మల్ని కాపాడాలి' అని కోట్లాది మంది పేదలు నిండు మనసుతో దీవిస్తున్నారు. ఆనాడు తిరుమల కొండపై అన్న నందమూరి తారక రామారావు నిత్యాన్నదాన పథకానికి శ్రీకారం చుట్టి, శ్రీవారి భక్తుల ఆకలి తీర్చే మహత్తర సంప్రదాయాన్ని ప్రారంభించారు. అదే స్ఫూర్తితో నేడు చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లను నిర్వహిస్తోంది. ప్రజలు చెల్లించే ఐదు రూపాయలతోనే భోజనం రాదు, పేదవాడిపై పైసా భారం పడకూడదని ప్రభుత్వం దాదాపు రూ. 250 కోట్లకు పైగా భరిస్తూ ఈ బృహత్తర కార్యక్రమాన్ని నడిపిస్తోంది. మరి జగన్ రెడ్డీ.. నువ్వు మాత్రం ఊరికో ప్యాలెస్ కట్టుకుని, పూటకో పది రకాలు తింటావ్ గానీ, పేదవాడు మాత్రం రూ. 5లకే కడుపునిండా తినకూడదా? అందుకే నిన్ను ప్రజలు సైకో అనేది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతావు. వైసీపీని గెలిపిస్తే మీ మున్సిపాలిటీల్లో, కార్పొరేషన్లలో, జిల్లాల్లో మళ్లీ అన్న క్యాంటీన్లను మూసేస్తాం అని చెప్పి ఓట్లు అడుగుతావా? వేల కోట్లు దోచుకున్న జగన్ రెడ్డి.. తన జీవితంలో పది మందిని పిలిచి ఏ రోజైనా కడుపునిండా అన్నం పెట్టాడా? తండ్రి పేరు చెప్పుకుని ఓట్లు అడుక్కోవడం తప్ప, ఆయన పేరిట కనీసం వెయ్యి మందికైనా ఒక పూట భోజనం పెట్టే సేవా కార్యక్రమం చేశారా? అన్న ఎన్టీఆర్ పేరుతో నారా భువనేశ్వరి ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎందరో పేదలను ఆదుకుంటున్నారు. మాతృమూర్తి బసవతారకమ్మ పేరుతో నందమూరి బాలకృష్ణ క్యాన్సర్ ఆస్పత్రిని అద్భుతంగా నడుపుతూ వేలాది మంది ప్రాణాలు కాపాడుతున్నారు. అలాంటి సేవలు చూసి నేర్చుకోవాలి. ఎన్నికలు రాగానే ప్రజల వద్దకు వెళ్లి బుగ్గలు నిమిరి, దొంగ ముద్దులు పెడితే సరిపోదు.. పేదవాడి ఆకలి తీర్చే మనసుండాలి. ఏ రోజైతే పేదవాడి నోటికాడి అన్నపు ముద్దను లాగి, కంచాన్ని విసిరికొట్టావో.. ఆ రోజే కొన్ని కోట్ల మంది పేదల ఉసురు తగిలి జగన్ రెడ్డి రాజకీయంగా భూస్థాపితమయ్యారు. ఇప్పుడు మళ్లీ తగుదునమ్మా అంటూ ప్రజలను ఏదో ఉద్ధరిస్తానంటూ నాటకాలాడుతున్నాడని పట్టాభిరామ్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 84 శాతం ప్రజా సంతృప్తితో అన్న క్యాంటీన్లు..

పేదవాడి ఆకలి తీర్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా నడుస్తున్న అన్న క్యాంటీన్లు రాష్ట్రవ్యాప్తంగా అద్భుతమైన ఫలితాలను ఇస్తున్నాయని, ప్రజల్లో ఏకంగా 84 శాతం సంతృప్తితో ఈ పథకం విజయవంతంగా ముందుకు సాగుతోందని పట్టాభిరామ్ తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 273 అన్న క్యాంటీన్లు విజయవంతంగా సేవలు అందిస్తున్నాయి. వీటిని మరింత విస్తరిస్తూ భవిష్యత్తులో రాష్ట్రంలోని ప్రతి మండలానికీ అన్న క్యాంటీన్లను తీసుకెళ్లి మరింత మంది పేదవారికి పౌష్టికాహారాన్ని అందిస్తాం. ఈ బృహత్తర కార్యక్రమాన్ని సమర్థవంతంగా నడపడం కోసం చంద్రబాబు నాయుడు ఒక ప్రత్యేకమైన నిపుణుల బృందాన్ని నియమించారు. అక్షయపాత్ర ఫౌండేషన్ సహకారంతో పరిశుభ్రమైన వాతావరణంలో, అత్యున్నత ప్రమాణాలతో రుచికరమైన ఆహారాన్ని ప్రజలకు అందిస్తున్నారు. ముఖ్యమంత్రి పవిత్ర సంకల్పాన్ని నిజాయితీతో క్షేత్రస్థాయికి తీసుకెళ్తున్న నిర్వహణ బృందానికి, అక్షయపాత్ర ప్రతినిధులకు ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ తరఫున హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ప్రతి క్యాంటీన్‌లో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనాలకు కలిపి సగటున రోజుకు 900 నుంచి 1,000 మంది వరకు తమ ఆకలిని తీర్చుకుంటున్నారు. ఇంతటి భారీ స్పందనతో పాటు 84 శాతం మంది ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తుండటం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. ఎన్నికలకు ముందు పేద ప్రజలకు ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసి చూపించాం. అందుకే 'చెప్పాం.. చేస్తున్నాం' అన్న నినాదంతో, పూర్తి ధైర్యంతో నేడు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్తున్నాం. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, జిల్లా పరిషత్‌లలో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులైన సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, మున్సిపల్ చైర్మన్లు, మేయర్ అభ్యర్థులందరినీ ప్రజలు మనస్ఫూర్తిగా ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలి. స్థానిక ఎన్నికల్లో కూటమిని గెలిపిస్తే అన్న పేరిట పేదలకు అన్నం పెట్టే ఈ మహత్తర కార్యక్రమాన్ని గ్రామ స్థాయి వరకు మరింత విస్తృతంగా తీసుకెళ్తామని పట్టాభిరామ్ స్పష్టం చేశారు.

చైతన్యరథం

# జగన్ కంచుకోట బద్దలు!

- కడప జెడ్పీ, పులివెందులపై పసుపు జెండా
- కడప జిల్లాలో 39 జెడ్పీటీసీలకు 23 చోట్ల ఎదురులేని కూటమి
- జగన్ సొంత నియోజకవర్గంలో 65 ఎంపీటీసీలు, 3 జెడ్పీటీసీలు ఏకగ్రీవం
- పల్నాడు జిల్లా పిడుగురాళ్ల, మాచర్లలో క్లీన్‌స్వీప్, చిలకలూరిపేటలోనూ కూటమి హవా
- చిత్తూరు జిల్లా, నంద్యాల, ఆత్మకూరు నియోజకవర్గాల్లోనూ ఏకగ్రీవాల జోరు




అమరావతి (చైతన్యరథం): వైసీపీ అధినేత జగన్ కంచుకోటను టీడీపీ బద్దలు కొట్టింది. వైఎస్సార్ కడప జిల్లా రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ సరికొత్త చరిత్రను సృష్టించింది. వైఎస్ కుటుంబానికి తిరుగులేని రాజకీయ కంచుకోటగా ఉంటూ వచ్చిన కడప జిల్లా పరిషత్ పీఠాన్ని 27 ఏళ్ల విరామం తర్వాత టీడీపీ తిరిగి కైవసం చేసుకుంది. జిల్లా పరిధిలోని మొత్తం 39 జెడ్పీటీసీ స్థానాలకు గాను, నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసే సమయానికే ఏకంగా 23 స్థానాలు కూటమి ఖాతాలోకి ఏకగ్రీవంగా చేరిపోయాయి. టీడీపీ 19, బీజేపీ 3, జనసేన ఒక స్థానంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో పోలింగ్ నిర్వహణకు ముందే స్పష్టమైన సంపూర్ణ మెజారిటీని అధిగమించిన కూటమి కూటమి పక్షం.. కడప జడ్పీ చైర్మన్ పీఠాన్ని అధికారికంగా సొంతం చేసుకుంది. జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలోనూ కూటమి అభ్యర్థులు ప్రభంజనం సృష్టించారు. నియోజకవర్గంలోని 65 ఎంపీటీసీ స్థానాలకుగాను 64 కూటమికి ఏకగ్రీవమయ్యాయి. 7 జెడ్పీటీసీ స్థానాలకుగాను 3 ఏకగ్రీవమైనట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. రాష్ట్రంలో పరిషత్ (జెడ్పీటీసీ, ఎంపీటీసీ) ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ గడువు మంగళవారం మధ్యాహ్నం ముగిసింది. ఒకే నామినేషన్ దాఖలైన చోట ఏకగ్రీవాలుగా ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు ప్రకటించారు.

కమలాపురం నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో 6 జెడ్పీటీసీ స్థానాలు ఏకగ్రీవం కాగా.. జమ్మలమడుగులో 4, వైఎస్ జగన్ సొంత నియోజకవర్గమైన పులివెందులలో 3, మైదుకూరులో 3, బద్వేలులో 3, రాజంపేటలో 2, ప్రొద్దుటూరులో 2 జెడ్పీటీసీలు ఏకగ్రీవంగా టీడీపీ వశమయ్యాయి. గతంలో నామినేషన్ వేయడానికే భయపడే పరిస్థితులు ఉన్న ఈ ప్రాంతాల్లో, ఏకంగా 23 మండలాల్లో ప్రత్యర్థులెవరూ బరిలో నిలవకపోవడం క్షేత్రస్థాయిలో వచ్చిన అనూహ్య రాజకీయ మార్పును స్పష్టం చేస్తోంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అత్యంత సురక్షితమైన ఇలాకాగా భావించే కడపలోనే ఆ పార్టీ ఇంత ఘోరంగా కుప్పకూలిపోవడం చర్చనీయాంశంగా మారింది. జగన్ మోహన్ రెడ్డి పదే పదే సవాళ్లు విసురుతున్నప్పటికీ, జిల్లా వ్యాప్తంగా సగానికి పైగా మండలాల్లో కనీసం పోటీ ఇచ్చేందుకు అభ్యర్థులే ముందుకు రాని దుస్థితి వైసీపీలో నెలకొంది. దాదాపు మూడు దశాబ్దాల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం వైఎస్సార్ గడ్డపై పసుపు జెండా సగర్వంగా ఎగరడంతో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి శ్రేణుల్లో సంబరాలు అంబరాన్నంటాయి.

ఇప్పటికే పులివెందుల మున్సిపాలిటీలో 40 వార్డులకు 20 వార్డులను, ఉమ్మడి కడప జిల్లాలోని బద్వేలు, ప్రొద్దుటూరు, కమలాపురం, ఎర్రగుంట్ల, మైదుకూరు, రాజంపేట, రాయచోటి మున్సిపాలిటీలను కూటమి ఏకగ్రీవంగా గెలుచుకున్న విషయం తెలిసిందే.

పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లి మండలంలో 18 ఎంపీటీసీలకు గాను 17 ఏకగ్రీవమయ్యాయి. టీడీపీ 15, బీజేపీ, జనసేన ఒక్కో స్థానంలో ఏకగ్రీవమైనట్టు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. దీంతో మండలంలోని అల్లిరెడ్డిపల్లె ఎంపీటీసీ స్థానానికి మాత్రమే ఎన్నిక జరగనుంది. పులివెందుల మండలంలోని ఐదు ఎంపీటీసీ స్థానాల్లో, వేముల మండలంలోని 8 ఎంపీటీసీ స్థానాల్లో, చక్రాయపేట మండలంలోని 9 ఎంపీటీసీల్లో, తొండూరు మండలంలోని 8 ఎంపీటీసీ స్థానాల్లో, సింహాద్రిపురం మండలంలోని 8 ఎంపీటీసీ స్థానాల్లోనూ టీడీపీ అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు.

నియోజకవర్గంలోని ఏడు మండలాల పరిధిలో చక్రాయపేట, తొండూరు, సింహాద్రిపురం జెడ్పీటీసీ స్థానాల్లో ప్రత్యర్థులెవరూ బరిలో నిలవకపోవడంతో టీడీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. చక్రాయపేట జెడ్పీటీసీగా లోమడ రేణుకాదేవి (టీడీపీ), తొండూరు జెడ్పీటీసీగా శివమోహన్‌రెడ్డి (టీడీపీ), సింహాద్రిపురం జెడ్పీటీసీగా మారెడ్డి భరత్‌రెడ్డి (టీడీపీ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఈ మూడు స్థానాల్లో వైసీపీ తరఫున కనీసం పోటీ ఇచ్చే నాథుడే కరవవ్వడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దశాబ్దాలుగా వైఎస్ కుటుంబానికి కంచుకోటగా ఉండి, గతంలో ప్రత్యర్థులకు నామినేషన్ వేసే ధైర్యం కూడా లేని ప్రాంతాల్లో.. ఇప్పుడు స్వయంగా జగన్ పార్టీ అభ్యర్థులే పోటీ నుంచి తప్పుకోవడం లేదా నామినేషన్లు వేయలేకపోవడం ఆ పార్టీ కేడర్‌లో నెలకొన్న నైతిక బలహీనతను స్పష్టంగా ఎత్తిచూపుతోంది. మరోవైపు మిగిలిన మండలాల్లోనూ వైసీపీ పరిస్థితి మరింత దయనీయంగా మారింది. మరో మండలంలో వైసీపీ తరఫున అధికారిక అభ్యర్థే బరిలో లేకుండా పోయారు. దీంతో అక్కడ ఎన్నికల పోరు అధికార టీడీపీ వర్సెస్ ఇండిపెండెంట్ అభ్యర్థి మధ్యే ముఖాముఖిగా మారింది. ఫలితంగా, నియోజకవర్గంలోని మొత్తం మండలాల్లో మూడింటిని టీడీపీ ఏకగ్రీవంగా కైవసం చేసుకోగా, వైసీపీ అసలు బరిలోనే లేని స్థానాన్ని మినహాయిస్తే.. కేవలం మూడు జెడ్పీటీసీ స్థానాల్లో మాత్రమే ఎన్నికల సమరం మిగిలింది. పులివెందుల అసెంబ్లీ పరిధిలోనే సగానికి పైగా స్థానాల్లో పోటీ చేయలేని దుస్థితికి వైసీపీ దిగజారడం ఆ పార్టీ పతనానికి అద్దం పడుతోంది.

గతంలో అధికార బలంతో అడ్డగోలుగా ఏకగ్రీవాలు చేసుకున్న చరిత్ర ఉన్న వైఎస్సార్‌సీపీ.. నేడు ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతున్న స్థానిక ఎన్నికల్లో కేడర్‌ను సమన్వయం చేసుకోలేక చతికిలపడింది. పులివెందుల గడ్డపైనే సగానికి పైగా స్థానాలు చేజారిపోవడం చూస్తుంటే.. వచ్చే ఎన్నికల నాటికి జగన్ కంచుకోట కూటమి వశం కావడం లాంఛనమేనన్న స్పష్టమైన సంకేతాలు వెలువడుతున్నాయి.

## పల్నాడు జిల్లాలో...

పల్నాడు జిల్లాలో 18 జడ్పీటీసీలు కూటమికి ఏకగ్రీవమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా మిగిలిన 10 జడ్పీటీసీలకు జరగనున్న పోలింగ్ జరగనుంది. నరసరావుపేట, చిలకలూరిపేట, మాచర్ల నియోజకవర్గాల్లో అన్ని జడ్పీటీసీలను కూటమి చేజిక్కించుకుంది.

గురజాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధిపత్యం కొనసాగటంతో కూటమి క్లీన్‌స్వీప్ చేసింది. మొత్తం 57 ఎంపీటీసీ స్థానాలు కూటమి ఖాతాలోకి ఏకగ్రీవమయ్యాయి. పిడుగురాళ్లలో 18కి 18 ఎంపీటీసీ స్థానాలు, మాచవరంలో 15కి 15 ఎంపీటీసీ స్థానాలు, గురజాల మండలంలో 12కి 12 ఎంపీటీసీ స్థానాలు, దాచేపల్లిలో 12కి 12 ఎంపీటీసీ స్థానాలను కూటమి కైవసం చేసుకుంది. ఇప్పటికే ఈ నియోజకవర్గంలో దాచేపల్లి, గురజాల, పిడుగురాళ్ళ పట్టణ స్థానిక సంస్థల్లో టీడీపీ ఏకగ్రీవంగా గెలుపొందిన విషయం తెలిసిందే.

మాచర్ల నియోజకవర్గంలో 5 జెడ్పీటీసీలను కూటమి క్లీన్ స్వీప్ చేసింది. 71ఎంపీటీసీలు ఏకగ్రీవమయ్యాయి.

పెదకూరపాడు నియోజకవర్గంలో మొత్తం 60 ఎంపీటీసీ స్థానాలు కూటమికి ఏకగ్రీవమయ్యాయి. అచ్చంపేట మండలంలో 17 కి17 స్థానాలు, క్రోసూరు మండలంలో16 కి16 స్థానాలు, అమరావతి మండలంలో 5కి 5 స్థానాలు, పెదకూరపాడు మండలంలో 13కి 13 స్థానాలు, బెల్లంకొండ మండలంలో 9 కి 9 స్థానాలు కూటమి కైవసం చేసుకుంది.

వినుకొండ నియోజకవర్గం శావల్యాపురం జడ్పీటీసీగా 'అమృతపూడి విశ్రాంతమ్మ' (టీడీపీ) గెలుపొందారు.

చిలకలూరిపేటలో మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు చక్రం తిప్పారు. చిలుకలూరిపేట నియోజకవర్గంలో 3 జెడ్పీటీసీ స్థానాలు కూటమి పార్టీలకు ఏకగ్రీవమయ్యాయి. చిలుకలూరిపేట జెడ్పీటీసీగా సుదర్శనం ఏసురత్నం ఏకగ్రీవం, యడ్లపాడు జెడ్పీటీసీగా గుంటి యమున, నాదెండ్ల జెడ్పీటీసీగా దావల రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

చిత్తూరు జిల్లాలో యాదమర్రి జడ్పీటీసీగా యశోద, బంగారుపాళ్యం జడ్పీటీసీగా సుచిత్ర జయప్రకాష్, పూతలపట్టు జడ్పీటీసీగా శైలజ తేజో మూర్తి ఏకగ్రీవంగా గెలిచారు.

ప్రకాశం జిల్లా మద్దిపూడి జడ్పీటీసీగా గురిజాల రాజా (టీడీపీ), మార్కాపురం జిల్లా కొమరోలు జడ్పీటీసీగా హరితమ్మ (టీడీపీ) గెలుపొందారు.

అలాగే నంద్యాల జిల్లాలో 8 జడ్పీటీసీ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. బనగానపల్లె నియోజకవర్గంలోని 5 జెడ్పీటీసీ, 5 ఎంపీపీ స్థానాలు టీడీపీ ఏకగ్రీవంగా గెలుచుకుంది. బనగానపల్లి, కొలిమిగుండ్ల, అవుకు, సంజామల,కోవెలకుంట్ల జడ్పీటీసీ స్థానాలను కూటమి ఖాతాలో వేసుకుంది. నియోజకవర్గంలో మొత్తం 85 ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవం కాగా 57 స్థానాల్లో కూటమి.. 28 స్థానాల్లో వైసీపీ గెలుపొందాయి. ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థులకు ఎన్నికల అధికారులు డిక్లరేషన్ ఫారాలు అందజేశారు. డోన్ నియోజకవర్గంలో బేతంచెర్ల, ప్యాపిలి, శ్రీశైలం నియోజకవర్గంలోని వెలుగోడుస్థానాలనూ ఏకగ్రీవంగా కైవసం చేసుకుంది.

నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గంలో 30 ఎంపీటీసీ స్థానాల్లో టీడీపీ ఏకగ్రీవంగా విజయం సాధించింది. మొత్తం 67 ఎంపీటీసీ స్థానాలకు గాను 30 స్థానాలు టీడీపీ ఖాతాలో చేరాయి. మండలాల వారీగా మర్రిపాడులో 7, చేజర్లలో 9, సంగంలో 6, ఏఎస్‌పేటలో 4, అనంతసాగరంలో 3, ఆత్మకూరులో ఎంపీటీసీ స్థానాలను టీడీపీ ఏకగ్రీవంగా గెలుచుకుంది. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నాయకత్వంలో టీడీపీలో ఉత్సాహం ఉరకలేస్తుంటే ఆత్మకూరు నియోజకవర్గంలో వైసీపీ ప్రభ నానాటికీ మసకబారుతోంది.

## కాకినాడ జిల్లా తునిలో..

తుని మండలంలో టీడీపీ బోణీ కొట్టింది. వైసీపీ నేత, మాజీ మంత్రి దాడిశెట్టి రాజా స్వగ్రామం ఎస్. అన్నవరంలో టీడీపీ విజయం సాధించింది. తఎస్. అన్నవరం 4వ ఎంపీటీసీ స్థానాన్ని టీడీపీ కైవసం చేసుకుంది. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నామినేషన్ ఉపసంహరణతో టీడీపీ అభ్యర్థి తుమ్మలపల్లి నాగలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## పశ్చిమగోదావరి జిల్లాలో..

పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గంలో కాళ్ల 19 ఎంపీటీసీల్లో 10, ఆకివీడు 12 ఎంపీటీసీల్లో 8, ఉండి 19 ఎంపీటీసీల్లో 6, పాలకోడేరు 19 ఎంపీటీసీల్లో 4 ఏకగ్రీవమయ్యాయి.

# పెళ్లి పేరుతో బ్యాంకు ఉద్యోగి మోసం

- పట్టాదారు హక్కుల కోసం ఇబ్బందులు
- న్యాయం కోసం టీడీపీ కేంద్ర కార్యాలయంలో వినతులు
- అర్జీలు స్వీకరించిన గ్రీవెన్స్ మేనేజర్

అమరావతి (చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణకార్యక్రమంలో సమస్యలు విన్నవించుకునేందుకు వచ్చిన ప్రజల నుంచి కార్యాలయ గ్రీవెన్స్ మేనేజర్ అర్జీలు స్వీకరించారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన చెల్లూరి మీనాకుమారి అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. రాయపూడి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో క్లర్క్‌గా పనిచేస్తున్న వ్యక్తి పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనను తీవ్రంగా మోసం చేశాడని ఆవేదన వ్యక్తంచేశారు. దీనిపై ఫిర్యాదు చేయగా సదరు నిందితుడిపై గత జూలై 30న పోలీసులు సెక్షన్ 69కింద కేసు నమోదుచేశారు. కేసు దర్యాప్తులో భాగంగా నిందితుడిని పోలీసులు అరెస్టు చేయగా, న్యాయస్థానం అతనికి 42రోజుల జుడిషియల్ రిమాండ్ విధించింది. అనంతరం నిందితుడు బెయిల్‌పై విడుదలయ్యాడు. పోలీసులు ఈ కేసులో సమగ్ర దర్యాప్తు పూర్తిచేసి ఇప్పటికే చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేంద్ర ప్రభుత్వ, బ్యాంకింగ్ నిబంధనల ప్రకారం 48 గంటలకు పైగా జైలులో ఉంటే సదరుఉద్యోగిని విధుల నుంచి సస్పెండ్ చేయాల్సి ఉంటుంది. అయితే పోలీసు శాఖ నుంచి రిమాండ్ సర్టిఫికెట్, చార్జ్‌షీట్ వంటి అధికారిక పత్రాలు బ్యాంకు యాజమాన్యానికి అందకపోవడంతో నిందితుడు యథేచ్ఛగా బ్యాంకుకు వెళ్లి ఉద్యోగం చేసుకుంటున్నాడు. తాను బ్యాంకువద్దకు వెళ్లి విన్నవించినా నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు. నిందితుడి వెనుక బలమైన ఆర్థిక, రాజకీయ పలుకుబడి స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుల అండదండలు ఉండటంతో తమ కుటుంబాన్ని తీవ్రంగా బెదిరిస్తున్నారు. మాకు డబ్బూ, ఉద్యోగం ఉన్నాయి.. లాయర్లను, జడ్జీలను కొనేస్తాం..నీజీవితం నాశనం అయిపోతుంది అంటూ భయాందోళనలకు గురిచేస్తున్నారు.తగు చర్యలు తీసుకుని తమసమస్యను పరిష్కరించాలనికోరారు.



గుంటూరు జిల్లా తాడికొండకు చెందిన షేక్ బాషా విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నంబర్లు 1515–4ఏ లో 2.00 ఎకరాలు, 1515–4–2లో సుమారు 44 సెంట్లు, 70 సెంట్లు భూమి ఉందన్నారు. ఈ భూమి సంబంధించిన విస్తీర్ణ వివరాలు రెవెన్యూ రికార్డులలో సక్రమంగా నమోదు కాకపోవడం వల్ల పట్టాదారు హక్కుల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి న్యాయం జరగలేదు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

గుంటూరు జిల్లా నవులూరు గ్రామానికి చెందిన చిట్టెం గంగ విజ్ఞప్తిచేస్తూ..తమకుటుంబంలో తమ్ముడు వేరే చోటుకు వెళ్లి జీవిస్తున్నప్పటికీ, రికార్డుల్లో హౌస్ మ్యాపింగ్ మార్పు చేయకపోవడంతో పింఛనుకు అనర్హులుగా చూపించారని ఫిర్యాదు చేశారు. ఈ సమస్య పరిష్కారం కోసం జిల్లాపరిషత్ కార్యాలయం, డీఆర్డీఏ కార్యాలయం చుట్టూ తిరిగినా మ్యాపింగ్ తొలగింపు ప్రక్రియ జరగలేదు. కావున హౌస్ మ్యాపింగ్ చేసి తమ తమ్ముడి పేరిట తొలగించి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా..మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థిక తోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.



# కోస్తాపై అర్నబ్ పడగ!

- తీరానికి చేరువలో తీవ్ర తుఫాన్
- తీరం దాటే సమయంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు
- సర్వ సన్నద్ధంగా యంత్రాంగం
- 2,131 పునరావాస కేంద్రాలు, వైద్య బృందాలు, అంబులెన్సులు సిద్ధం
- పలు రైళ్లు, విమాన సర్వీసులు రద్దు

అమరావతి (చైతన్యరథం): పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుపాను 'అర్నబ్' గంటకు 20 కిలోమీటర్ల వేగంతో తీరం వైపు దూసుకొస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. గడిచిన 6 గంటల్లో గంటకు 18 కి.మీ వేగంతో కదిలిన అతి తీవ్ర తుపాను.. మంగళవారం రాత్రి 10 గంటల సమయానికి విశాఖపట్నానికి 170 కిలోమీటర్లు, కాకినాడకు 90, మచిలీపట్నంకు 170, బాపట్లకు 240 కి. మీ దూరంలో కేంద్రీకృతమైంది. పశ్చిమ వాయవ్య దిశగా ముందుకు కదిలి బుధవారం తెల్లవారుజామున డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఐ.పోలవరం-రాజోలు మధ్య తీరం దాటే అవకాశం ఉంది. ఈ మేరకు కోనసీమ జిల్లా యంత్రాంగాన్ని ఆర్టీజీఎస్, వాతావరణశాఖ అప్రమత్తం చేశాయి. తీరం దాటే సమయంలో ప్రమాదకర పరిస్థితులు వస్తాయి.. తీరం దాటే వరకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించాయి.

తీరం దాటే సమయంలో 125-135 కి.మీ వేగంతో గరిష్ఠంగా 150 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. తీరప్రాంత జిల్లాల్లో, ముఖ్యంగా కాకినాడ, కోనసీమ, తూర్పు, పశ్చిమ గోదావరి, ఏలూరు, అనకాపల్లి, విశాఖ జిల్లాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. చాలా జిల్లాల్లో 20 సెంటీమీటర్లకు మించి వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. ప్రజలు బయటకు రావొద్దని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించా రు. పూరిళ్లు, రేకుల షెడ్లలో నివసించే వారు తమకు దగ్గర్లోని పునరావాస కేంద్రాలకు వెంటనే వెళ్లాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లోని తుఫాన్ సమస్యల కు ప్రజలు మనమిత్ర వాట్సాప్ నంబర్ 9552300009 ద్వారా వేగవంతమైన పరిష్కారం పొందవచ్చని చెప్పారు. అత్యవసర సహాయం కోసం విపత్తుల నిర్వహణ సంస్థ టోల్ ఫ్రీ నంబర్లు 1070, 112, 18004250101 లను సంప్రదించాలని సూచించారు. ప్రభావిత జిల్లాల్లో కంట్రోల్ రూమ్ నంబర్లు ఏర్పాటు చేశామని తెలిపారు.

మంగళవారం పోలవరం, కోనసీమ, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో భారీ వర్షాలతో జన జీవనం అస్తవ్యస్తమయింది. యానాం నియోజకవర్గం మొత్తం విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పలుచోట్ల చెట్లు నేలకొరిగాయి. తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన భారీవర్షాలు కురుస్తున్నా యి. పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం, మొగల్తూరు తీర ప్రాంతాల్లో భారీ ఈదురుగాలులతో భయానక వాతావరణం నెలకొంది. పెద్దమైనవానిలంక, చిన్నమైనవానిలంక.. బియ్యపు తిప్ప ఎన్డీఆర్ఎఫ్ బలగాలు చేరుకుని సన్నద్ధంగా ఉన్నాయి.

అనకాపల్లి జిల్లా ఎలమంచిలి పరిధిలో కుండపోత వర్షం కురిసింది. ఈదురుగాలుల కారణంగా ఎల మంచిలి మం. రేగుపాలెం వద్ద జాతీయరహదారిపై భారీ చెట్టు కూలి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రాంబిల్లి మండలం కుండలదేవుపాలెంలో రేకుల ఇంటిపై కొబ్బరి చెట్టు కూలటంతో ఇంట్లో సామగ్రి ధ్వంసమయింది, ఇద్దరికి గాయాలయ్యాయి. అచ్యుతాపురం మండలంలో భారీ వర్షాలకు తోడు గసిపడుతున్న సముద్రపు కెరటాలు ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి.

కాకినాడ జిల్లాలో వర్షం దంచికొడుతోంది. సముద్రతీర ప్రాంతంలో అలలు భారీగా ఎగసిపడుతున్నాయి. ఉప్పాడలో అలల బీభత్సానికి తీరం భారీగా కోతకు గురయింది.

విశాఖ నగరంపై తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉంది. భారీగా ఈదురుగాలులు, వర్షంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. పలుచోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడి భారీగా నష్టం వాటిల్లుతోంది. పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. రావమ్నగర్, జేవీ నగర్, ఎంవీపీ సెక్టార్ 3లో పలుచోట్ల నిలిపి ఉంచిన కార్లపై చెట్లు కూలిపడ్డాయి. భారీ వర్షాలతో పాత గాజువాక ప్రాంతం జలమయమయింది.

## రైళ్ల రద్దు..

అలాగే, ఆర్నబ్ తుఫాన్ కారణంగా భారీగా రైళ్లను అధికారులు రద్దు చేశారు. ఇవాళ(మంగళవారం), రేపు (బుధవారం) విశాఖపట్నం మీదుగా రాకపోకలు సాగించే 45 రైళ్లను రద్దు చేసినట్లు విశాఖపట్నం వాల్తేరు డివిజన్ అధికారులు తెలిపారు. వందేభారత్, గరీబ్‌రథ్, ఫలక్‌నుమా, గోదావరి, ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌తో పాటు ప్రధాన రైళ్లను రద్దు చేసినట్లు అధికారులు వెల్లడించారు.



## పలు విమాన సర్వీసులు రద్దు

అర్నబ్ అతి తీవ్ర తుపాను నేపథ్యంలో భోగాపురం విమానాశ్రయం నుంచి పలు విమాన సర్వీసులను అధికారులు రద్దు చేశారు. భోగాపురం నుంచి ఢిల్లీ, హైదరాబాద్, కర్నూలు తిరుపతి, బెంగళూరు, కోల్‌కతా, చెన్నైకి వెళ్లాల్సిన 16 విమానాలను రద్దు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

## విజయవాడ నుంచి..

వాతావరణ మార్పుల కారణంగా విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రాకపోకలు సాగించే 6 విమాన సర్వీసులను మంగళవారం రద్దు చేశారు. బుధవారం కూడా ఇండిగో సంస్థకు చెందిన అన్ని విమాన సర్వీసులను, ఎయిర్ ఇండియా ఢిల్లీ విమాన సర్వీసు, ఫ్లై 91 సంస్థకు చెందిన రెండు హైదరాబాద్ విమాన సర్వీసులను రద్దు చేస్తున్నట్లు విమానాశ్రయ అధికారులు ప్రకటించారు.

## సర్వ సన్నద్ధంగా యంత్రాంగం

ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో ప్రచండ గాలులతో అత్యంత భారీ వర్షాలు కురిసే సూచనలు ఉండటంతో అధికార యంత్రాంగాన్ని ప్రభుత్వం సర్వ సన్నద్ధంగా ఉంచింది. 14 జిల్లాలకు 12 ఎన్డీఆర్ఎఫ్, 10 ఎస్డీఆర్ఎఫ్ దళాలను సహాయ చర్యల కోసం తరలిం చారు. 2,131 తుఫాన్ షెల్టర్ ప్రాంతాలను ఏర్పాటు చేశారు. 18 జిల్లాల్లో 2.70 కోట్ల మంది మొబైల్స్‌కు నిరంతరం తుఫాన్ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. సముద్ర తీర ప్రాంతాల్లో 30,043 ఫిషింగ్ బోట్లు నిలిచిపోయాయి. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో 1,087 వైద్య బృందాలను ఏర్పాటు చేశారు. 8,281 అత్యవసర పడకలు, 1,274 అంబులెన్సులను అధికారులు సిద్ధం చేశారు. పాముకాటు బారి నుంచి రక్షించేలా ఆస్పత్రుల్లో 21,536 యాంటీ స్నేక్ వీనమ్ లు సిద్ధంగా ఉన్నాయి. 1,351 మంది గర్భిణులను ఇప్పటికే ఆస్పత్రులకు సురక్షితంగా తరలించారు. 2,613 మంచినీళ్ల ట్యాంకర్లు, 2,430 జనరేటర్లు, 4,448ఆర్వో ప్లాంట్లు సిద్ధం చేశారు. 14,686 రేషన్ దుకాణాల్లో రెండు నెలలకు సరిపడా నిత్యావసరాలను ముందస్తుగానే నిల్వ చేశారు. పంటలకు నష్టం వాటిల్లకుండా భద్రతా చర్యలు తీసుకోవాలని 35.96 లక్షల మంది రైతులకు సూచనలు జారీ చేశారు. ప్రభుత్వ వసతి గృహాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. 419 గిరిజన హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి సారించారు. హాస్టళ్లలో ఉంటున్న 88,083 మంది విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా అధి కారులు ముందస్తు ఏర్పాట్లు చేశారు. 550 జేసీబీలు, 596 ఎలక్ట్రిక్ రంపాలను రోడ్లు, భవనాలశాఖ సిద్ధం చేసింది. 1,079 జలాశయాల వద్ద పరిస్థితిని నిరంత రం అధికారులు సమీక్షిస్తున్నారు. ఆర్టీజీఎస్ నుంచి జిల్లాల్లో పరిస్థితిని 24/7 అధికారులు పర్యవేక్షిస్తున్నా రు. జిల్లాల్లో చేపట్టిన తుఫాన్ ముందస్తు సన్నద్ధత ఏర్పాట్లను ఆర్టీజీ కార్యదర్శి భాస్కర్ కాటంనేని, ఆర్టీజీ ఎస్ సీఈఓ ప్రఖర్‌జైన్‌లు నిరంతరం సమీక్షిస్తున్నారు. తుఫాన్ ప్రభావిత జిల్లాల్లో ఎప్పటికప్పుడు పరిస్థితిని జిల్లాల యంత్రాంగానికి ఆర్టీజీఎస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు చేరవేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది.

## ఏపీసీపీడీసీఎల్ అప్రమత్తం

అర్నబ్ తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ఏపీసీపీడీసీఎల్ అప్రమత్తమైంది. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ఉండాలని అధికారులకు సీఎండీ పి.పుల్లారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అత్య వసర పరిస్థితుల దృష్ట్యా సర్కిల్, డివిజన్ స్థాయిల్లో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యుత్ సిబ్బంది, అధికారులు ఎవరూ సెలవులు తీసుకోకూడదని సీఎండీ స్పష్టం చేశారు. వర్షాలు, గాలులకు దెబ్బతిన్న తీగలు, స్తంభాల పునరుద్ధరణకు సిబ్బంది, వాహనాలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. తెగిపడిన విద్యుత్ తీగలను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో నూ తాకొద్దని సీఎండీ పి.పుల్లారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఏపీసీపీడీసీఎల్ కంట్రోల్ రూమ్ నంబర్లు ఇవే..

కృష్ణా: 6281709355, ఎన్టీఆర్: 9440817561, గుంటూరు: 9440817526, బాపట్ల: 9281413774, ప్రకాశం: 9440817491, పల్నాడు: 7661019447

## ప్రాణ నష్టం ఉండొద్దు: పవన్ కళ్యాణ్

అర్నబ్ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. కాకినాడ జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో ఆయన రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ప్రాణనష్టం జరగకుండా అన్ని చర్యలూ తీసుకోవాలని చెప్పారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం తాగునీరు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**● ఓటర్లను కోరిన మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్**



అనకాపల్లి (చైతన్యరథం): ఈనెల 1వ తేదీన జరగనున్న అనకాపల్లి కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపిచాలని, కూటమితోనే అభివృద్ధి సాధ్యమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించి ఓటు వేయాలని టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్ కోరారు. జీవీఎంసీ విశాఖ మేయర్ అభ్యర్థిగా ముక్క శ్రావణిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే... జీవీఎంసీ అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు. అనకాపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ నియోజకవర్గ వ్యాప్తంగా పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని, అందులో భాగంగా రూ.49 కోట్లతో మంచినీటి రిజర్వాయర్ పనులు చేపట్టడం జరిగిందన్నారు. విద్య, వైద్యం కోసం పట్నంలోని పాఠశాలలో భవన నిర్మాణాలు, మరమ్మత్తులు విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తున్నారని అన్నారు. ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రిని అన్ని వ్యాధులకు సంబంధించిన డాక్టర్లను నియమించడంతో పాటుగా... సిటీ స్కాన్, డయాలసిస్ సెంటర్ వంటి అధునిక వసతులతో క్రిటికల్ కేర్ ఆస్పత్రిని అందుబాటులోకి తీసుకొచ్చారని అన్నారు. పార్లమెంట్ సభ్యుడు సీఎం రమేష్ గెలుపుతో ఈ ప్రాంత రూపురేఖలు వేగంగా మారుతున్నాయని, రూ.90 కోట్లతో లక్ష్మీదేవి పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు చేపట్టేందుకు అనుమతులు తీసుకొచ్చారని అన్నారు. అనకాపల్లి ప్రాంతం నుంచి దేశంలోని ఇతర ప్రాంతాలకు వెళ్లేందుక వీలుగా పలు రైళ్లకు హాల్ట్ సౌకర్యం కల్పించండం జరిగిందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన 28 నెలల కాలంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని, వైసీపీ పాలనలో నాశనమైన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వేగంగా అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని అన్నారు. విశాఖలో పెద్దఎత్తున ఐటీ రంగాన్ని అభివృద్ధి చేస్తున్నారని రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి ఎదగడం ఖాయమన్నారు.

## అర్నబ్ తుపాను నేపథ్యంలో ప్రజల భద్రత కోసమే హైటెక్ బస్టాండ్ వద్ద ట్రాఫిక్ ఆంక్షలు

**●రూ.8 కోట్లతో డ్రెయినేజీ పనులు ప్రారంభమవుతాయి : ఎమ్మెల్యే ఆదిరెడ్డి**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): అర్నబ్ తుపాను నేపథ్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని రాజమహేంద్రవరంలోని హైటెక్ బస్టాండ్ వద్ద ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. తుపాను లో సైతం ఆయన మంగళవారం హైటెక్ బస్టాండ్ వద్ద పరిస్థితిని పరిశీలించి, ట్రాఫిక్, అలాగే సంబంధిత అధికారులతో సమీక్షించారు. వర్షాలు కురిసిన సమయంలో హైటెక్ బస్టాండ్ ప్రాంతం నీట మునగడం వల్ల ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఎప్పటి నుంచో ఉన్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు సుమారు రూ.8 కోట్లతో భారీ డ్రెయినేజీ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. తుపాను ప్రభావం తగ్గిన వెంటనే పనులు ప్రారంభించి, మూడు నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. పనులు జరిగే సమయంలో ప్రజలు, వాహనదారులు అధికారులకు సహకరించాలని కోరారు. ప్రస్తుత అర్నాబ్ తుపాన్, తుపాన్ తరువాత జరిగే పనుల కోసం తాత్కాలిక ట్రాఫిక్ ఆంక్షలు ప్రజల ఇబ్బందుల కోసం కాకుండా, భద్రతతో పాటు దీర్ఘకాలిక సమస్య పరిష్కారం కోసమే విధిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

## వైభవంగా సాగిన విజయనగరం పైడితల్లి సిరిమానోత్సవం



విజయనగరం (చైతన్యరథం): విజయనగరం పైడితల్లి అమ్మవారిని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బబితా, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఓవైపు వర్షం పడుతున్న భక్తులు రద్దీతో అమ్మవారి ఆలయం కిటకిటలాడింది. ఎస్పీ ఏ. ఆర్ దామోదర్.. అమ్మవారికి పోలీస్ శాఖ తరపున తొలిసారి సారె సమర్పించారు. మధ్యాహ్నం మూడు గంటలకు ప్రధాన ఘట్టమైన సిరిమహోత్సవం ప్రారంభమైంది. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు అన్నారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో భక్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని... విస్తరణ పనులు చేసి ఇబ్బందులు తొలగించామని అన్నారు. మరోవైపు ఉత్తరాంధ్రుల కల్పవల్లి, విజయనగరం ప్రజల ఆరాధ్య దైవం పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం వైభవంగా సాగింది. ఉత్సవాన్ని కళ్లారా తిలకించేందుకు ఉత్తరాంధ్రతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

## కోటబొమ్మాళి మండలంలో ఐదుగురు టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థులు ఏకగ్రీవం!

**●నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో అభ్యర్థులకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అభినందనలు**



కోటబొమ్మాళి (చైతన్యరథం): టెక్కలి నియోజకవర్గ పరిధిలోని కోటబొమ్మాళి మండలంలో తెలుగుదేశం పార్టీకి చెందిన ఐదుగురు ఎంపీటీసీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చిన్నసాన, దంత, పెద్దబమ్మిడి, నిమ్మాడ, చిట్టేవలస ఎంపీటీసీ సెగ్మెంట్ల నుంచి పోటీ చేసిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేస్తూ వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థులను మంత్రి అచ్చెన్నాయుడు అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నసాన: వాన లక్ష్మి,దంత, మెండ పాపారావు, పెద్దబమ్మిడి: కింజరాపు అమ్ములు నిమ్మాడ: నేతింటి లక్ష్మి, చిట్టేవలస: తర్ర రామకృష్ణ ఏకగ్రీవం! ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో స్థానిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆకాంక్షించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేస్తూ, ప్రజాప్రతినిధులుగా తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని మంత్రి సూచించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన ఐదుగురు అభ్యర్థులకు మరోసారి అభినందనలు తెలియజేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యం : ఎమ్మెల్యే కోండ్రు



రాజాం (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కూటమి అభ్యర్థులు పనిచేయాలని రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ పిలుపునిచ్చారు. విజయనగరం జిల్లా రాజాం మండలం శ్యాంపురంలోని టీడీపీ కార్యాలయంలో నాలుగు మండలాల ఎంపీటీసీ అభ్యర్థులకు బీ ఫాంలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా నాయకులు, కార్యకర్తలు చొరవ చూపాలని పిలుపునిచ్చారు. ప్రజలకు చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమాన్ని గడపగడపకు తీసుకెళ్లి వివరించాలని సూచించారు. గత రెండేళ్లలో చేసిన అభివృద్ధి పనులతోపాటు భవిష్యత్తులో చేపట్టనున్న కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలన్నారు.

## భారీ మెజార్టీతో విజయం సాధించాలి : ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు

ఉంగుటూరు (చైతన్యరథం): ప్రాదేశిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించాలని ఏలూరు జిల్లా ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. ఉంగుటూరు, భీమడోలులోని వారి కార్యాలయాల్లో జనసేన, టీడీపీ జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులకు వేరువేరుగా బీ-ఫాంలు అందజేశారు. ఉంగుటూరు టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థి చింతల శ్రీనివాస్‌కి బీ-ఫాం దక్కింది. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 45 పైసలకే రూ.10 లక్షల రైల్వే ప్రయాణ బీమా.. అక్టోబర్ 27 నుంచి కొత్త సౌకర్యం

**●రైల్వే కౌంటర్లలో టికెట్లు కొనేవారికీ బీమా వర్తింపు.. సుప్రీంకోర్టు ఆదేశాలతో రైల్వే బోర్డు కీలక నిర్ణయం**



న్యూఢిల్లీ / చైతన్యరథం) : రైలు ప్రయాణికులకు భారతీయ రైల్వే కీలక సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. రైల్వే స్టేషన్లలోని రిజర్వేషన్ కౌంటర్ల వద్ద టికెట్లు కొనుగోలు చేసే ప్రయాణికులకు కూడా అక్టోబర్ 27, 2026 నుంచి ప్రయాణ బీమా సౌకర్యం వర్తించనుంది. ఇప్పటివరకు ఆన్‌లైన్‌లో ఐఆర్‌సీటీసీ ద్వారా టికెట్లు బుక్ చేసుకునే అర్హులైన ప్రయాణికులకు మాత్రమే అందుబాటులో ఉన్న ఈ సదుపాయాన్ని ఆఫ్‌లైన్ టికెట్లకు కూడా విస్తరించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

### 45 పైసలతో రూ.10 లక్షల వరకు బీమా

ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రయాణ బీమా పథకం ప్రకారం, ఒక్కో ప్రయాణికుడు కేవలం 45 పైసలు చెల్లించి గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు బీమా రక్షణ పొందవచ్చు. అయితే, ఈ మొత్తం ప్రతి సందర్భంలోనూ చెల్లిస్తారని భావించకూడదు. ప్రమాదం వల్ల కలిగిన నష్టం, వైకల్యం, గాయాలు తదితర అంశాలతో పాటు పాలసీ నిబంధనల ఆధారంగా పరిహారం నిర్ణయిస్తారు.

### బీమా ద్వారా లభించే ప్రయోజనాలు

ప్రస్తుత పథకంలోని నిబంధనల ప్రకారం, రైలు ప్రమాదం లేదా బీమా పరిధిలోకి వచ్చే అవాంఛనీయ ఘటనల కారణంగా మరణం సంభవించినా, శాశ్వత సంపూర్ణ వైకల్యం ఏర్పడినా గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు పరిహారం లభించే అవకాశం ఉంది. శాశ్వత పాక్షిక వైకల్యానికి రూ.7.5 లక్షల వరకు, గాయాల కారణంగా ఆసుపత్రి ఖర్చులకు రూ.2 లక్షల వరకు బీమా ప్రయోజనం వర్తించవచ్చు. మృతదేహాన్ని తరలించేందుకు రూ.10 వేల వరకు సహాయం అందించే నిబంధన కూడా ఉంది. వీటన్నింటికీ సంబంధిత బీమా పాలసీ షరతులు వర్తిస్తాయి.

### సుప్రీంకోర్టు ఆదేశాలతో అమలు

ఆన్‌లైన్‌లో టికెట్లు కొనుగోలు చేసే వారికి బీమా సౌకర్యం అందుబాటులో ఉండగా, రైల్వే కౌంటర్ల వద్ద టికెట్లు తీసుకునే ప్రయాణికులకు ఇదే అవకాశం లేకపోవడాన్ని సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంది. ముఖ్యంగా ఆన్‌లైన్ సదుపాయాలను ఉపయోగించలేని సాధారణ, ఆర్థికంగా వెనుకబడిన ప్రయాణికులకు కూడా బీమా రక్షణ అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంది. 2026 అక్టోబర్ 6న విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. అక్టోబర్ 27 నుంచి రైల్వే కౌంటర్లలో విక్రయించే టికెట్లకూ ఆన్‌లైన్ టికెట్ల తరహాలో బీమా సౌకర్యాన్ని అమలు చేయాలని స్పష్టం చేసింది. ఈ ఆదేశాల అమలులో విఫలమైతే రైల్వే బోర్డుదే బాధ్యత అని పేర్కొంది.

### డిజిటల్ చెల్లింపుల ద్వారానే ప్రీమియం

టికెట్ కౌంటర్లలో బీమా ప్రీమియాన్ని నగదు రూపంలో స్వీకరించకుండా డిజిటల్ చెల్లింపుల ద్వారా వసూలు చేసే ఏర్పాట్లు చేయాలని రైల్వే బోర్డు సూచించినట్లు సమాచారం. ప్రయాణికులు టికెట్ తీసుకునే సమయంలో బీమా సౌకర్యం గురించి తెలుసుకొని, సంబంధిత నిబంధనలను పరిశీలించాలి. టికెట్ రకం, అర్హత, బీమా వర్తించే పరిస్థితులపై రైల్వే అధికారుల సూచనలను పాటించాలి.

### ప్రయాణికులకు ఉపయోగకరమైన నిర్ణయం

దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రతిరోజూ రైళ్లలో ప్రయాణిస్తున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు, వారి కుటుంబాలకు ఆర్థికంగా కొంత అండగా నిలిచేందుకు ప్రయాణ బీమా ఉపయోగపడుతుంది. కేవలం 45 పైసల ప్రీమియంతో బీమా రక్షణ పొందే అవకాశాన్ని కౌంటర్ టికెట్లకూ విస్తరించడం ప్రయాణికులకు ప్రయోజనకరమైన పరిణామం. అయితే, బీమా పొందినంత మాత్రాన ప్రతి ప్రమాదానికి గరిష్ఠ పరిహారం అందుతుందని భావించకుండా, పాలసీ నిబంధనలను పూర్తిగా తెలుసుకోవడం అవసరం.

## కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు ఇంటింటి ప్రచారం



అమలాపురం (చైతన్యరథం): అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎన్నికల పరిశీలకులు, రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు అమలాపురం మున్సిపాలిటీలోని 22వ వార్డులో కూటమి అభ్యర్థుల తరపున విస్తృతంగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ బాలయోగి, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి గంధం పల్లం రాజు, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రజలను కలుసుకుని కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి నల్లా శ్రీధర్, 22వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అబ్బిరెడ్డి వెంకట నాగేశ్వరరావు విజయమే లక్ష్యంగా నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమయ్యారు. గత రెండున్నరేళ్లలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో సానుకూల స్పందన కనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదంతో అమలాపురం మున్సిపాలిటీలో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

## అభివృద్ధి కోసం కూటమికి మద్దతు ఇవ్వాలి : ఎంపీ కేశినేని శివనాథ్

● చైర్మన్ అభ్యర్థి, కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని తిరువూరులో ఇంటింటి ప్రచారం



తిరువూరు (చైతన్యరథం): స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ఓటర్లను విజ్ఞప్తి చేశారు. మంగళవారం తిరువూరు ఛైర్మన్ అభ్యర్థి పి.మాధవి, కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ ప్రచారంలో పాల్గొన్నారు. బైపాస్ రోడ్డు, రేపూడి బజార్, మధిర రోడ్డు మీదుగా ఎంపీ కేశినేని చిన్ని రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోలో భారీ సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారం చేపట్టిన ఎంపీ కేశినేని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గాజు గ్లాసు, సైకిల్ గుర్తులకు ఓట్లు వేసి కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. ప్రజలు మా దృష్టికి తీసుకొచ్చిన సమస్యలన్నింటినీ చైర్మన్, ఆయా వార్డుల కౌన్సిలర్లతో చర్చించి మూడు నెలల్లోపు పరిష్కరిస్తామని, త్రాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారంతో పాటు సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఎంపీగా తనకు, ఎమ్మెల్యేగా కొలికపూడి శ్రీనివాసరావుకు అందించిన భారీ మెజార్టీనే రాబోయే ఎన్నికల్లో మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థి, వార్డు కౌన్సిలర్ అభ్యర్థులకు అందించాలన్నారు. తిరువూరు మున్సిపాలిటీ అభివృద్ధికి కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని, ప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రధాన లక్ష్యమని, అభివృద్ధి కోసం కూటమికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కూటమి కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సహకారంతో గుంటూరు అభివృద్ధికి భారీగా నిధులు

●పార్లమెంట్ పరిధిలో రూ.700 కోట్లతో రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం

●నందివెలుగు ఆర్ఓబీ నవంబర్ నెలాఖరుకు ప్రారంభానికి సిద్ధం : కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



గుంటూరు (చైతన్యరథం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గుంటూరు ప్రాంతంలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు పార్లమెంట్ పరిధిలో దాదాపు రూ.700 కోట్లతో, 100 శాతం కేంద్ర ప్రభుత్వ నిధులతో పలు రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా పశ్చిమ నియోజకవర్గంలోని 41, 43 డివిజన్లలో మేయర్ అభ్యర్థిని కోవెలమూడి లక్ష్మీ అపర్ణ అలాగే కార్పొరేటర్ అభ్యర్థినులు అయిన రంగావఝ్జుల గాయత్రి, బెహరా గాయత్రికు మద్దతుగా స్థానిక ఎమ్మెల్యే గల్లా మాధవితో కలిసి గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ ప్రచార కార్యక్రమాల్లో మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో నందివెలుగు రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ నిధులతో పనులు పూర్తి కావస్తున్నాయని, నవంబర్ నెలాఖరులోగా ప్రారంభోత్సవం చేసుకునేందుకు సిద్ధమవుతున్నామని తెలిపారు. శంకర్ విలాస్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.100 కోట్లు అందించగా, భూసేకరణ కోసం నగరపాలక సంస్థ నుంచి రూ.50 కోట్లు కేటాయించినట్లు వివరించారు. మొత్తం రూ.150 కోట్లతో చేపట్టిన ఈ పనులను వచ్చే ఏడాది ఆగస్టు నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. గడ్డిపాడు వద్ద రూ.150 కోట్లతో, పెదపలకలూరు వద్ద రూ.70 కోట్లతో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. శ్యామలానగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జికి సంబంధించి రానున్న ఆరు నెల్లలో టెండర్ల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు పేర్కొన్నారు.

రాజధాని అమరావతి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.15,000 కోట్ల మేర సహకారం అందించిందని పెమ్మసాని తెలిపారు. జాతీయ రహదారుల నిర్మాణం, అభివృద్ధితో పాటు గుంటూరు రైల్వే స్టేషన్‌ను ఆధునిక సదుపాయాలతో సుందరంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర నిధులతో చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం ఆర్థికంగా బలపడుతూ, తయారీ రంగంలో స్వావలంబన దిశగా ముందుకు సాగుతోందని పెమ్మసాని పేర్కొన్నారు. 2014లో దేశంలో రెండు మొబైల్ ఫోన్ తయారీ యూనిట్లు మాత్రమే ఉండగా, ప్రస్తుతం 300కు పైగా తయారీ యూనిట్లు ఉన్నాయని వివరించారు. భారతదేశంలో తయారవుతున్న మొబైల్ ఫోన్లు దేశీయ అవసరాలను తీర్చడంతో పాటు విదేశాలకు కూడా ఎగుమతి అవుతున్నాయని తెలిపారు.

**గుంటూరు అభివృద్ధికి కూటమి అభ్యర్థులను గెలిపించండి**

గుంటూరు నగరంలో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని డా. పెమ్మసాని తెలిపారు. కోవెలమూడి నాని మేయర్‌గా ఉన్న కాలంలో నగరంలోని పలు ప్రాంతాల్లో వందల కోట్ల రూపాయలతో రహదారులు, డ్రైనేజీ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం గుంటూరు అభివృద్ధికి అందిస్తున్న సహకారాన్ని గుర్తించి, కూటమి అభ్యర్థులను గెలిపించడం ద్వారా నగరానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావడానికి అవకాశం కల్పించాలని పెమ్మసాని చంద్రశేఖర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రజల మద్దతుతో స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు ఏకపక్షమే : దేవినేని ఉమామహేశ్వరరావు

●బూరుగుపూడిలో “చెప్పాం - చేస్తున్నాం” ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి



రాజానగరం (చైతన్యరథం): స్థానిక ఎన్నికల్లో ప్రజల మద్దతుతో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించడం ఖాయమని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామంలో నిర్వహించిన “చెప్పాం – చేస్తున్నాం” ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఉమా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందిస్తూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, హామీలను ఆచరణలో అమలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని వివరించారు. అనంతరం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో జిల్లా టిడిపి అధ్యక్షులు బొడ్డు వెంకటరమణతో కలిసి “చెప్పాం చేస్తున్నాం” పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## జెడ్పీటీసీ అభ్యర్థికి బీ-ఫారం అందజేసిన చింతలపూడి ఎమ్మెల్యే

●జంగారెడ్డిగూడెం జెడ్పీటీసీ కూటమి అభ్యర్థిగా అక్కంపేటకు చెందిన గొల్లమందల సంకీర్తన ఖరారు



జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): జంగారెడ్డిగూడెం జెడ్పీటీసీ స్థానానికి ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా జంగారెడ్డిగూడెం మండలం అక్కంపేట గ్రామానికి చెందిన గొల్లమందల సంకీర్తన ఖరారయ్యారు. ఈ మేరకు చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ జెడ్పీటీసీ అభ్యర్థి గొల్లమందల సంకీర్తనకు బీ-ఫారంఅందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు. బీ-ఫారం అందుకున్న అనంతరం జెడ్పీటీసీ అభ్యర్థి గొల్లమందల సంకీర్తన మాట్లాడుతూ... తనకు అవకాశం కల్పించిన చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్‌కి, జంగారెడ్డిగూడెం మండలంలో ఉన్న కూటమి నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కూటమి నాయకులందరి సహకారంతో జెడ్పీటీసీ ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. బీ-ఫామ్ అందుకోవడంతో నామినేషన్ ప్రక్రియకు లైన్ క్లియర్ అయింది. అక్కంపేట గ్రామానికి చెందిన సంకీర్తనకు కూటమి టికెట్ దక్కడంపై స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది.

## బాపట్లలో జోరుగా స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం!

●నరసాయపాలెం, కంకటపాలెం, మురకుండపాడు గ్రామాలలో ఘన స్వాగతం



బాపట్ల (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు బాపట్ల మండలం నరసాయపాలెం, కంకటపాలెం, మురకుండపాడు గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కూటమి అభ్యర్థి చక్కు నర్మద, ఎంపిటిసి, ఎంపిపి అభ్యర్థి మున్నం ఏడుకొండలురెడ్డి, నరసాయపాలెం ఎంపీటీసీ సెగ్మెంట్ కూటమి అభ్యర్థి ఊట్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై టీడీపీ నేతల సమాలోచనలు

అవనిగడ్డ: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అవనిగడ్డ నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు, ఎన్నికల సన్నద్ధతపై తెలుగుదేశంపార్టీ నాయకులు దృష్టి సారించారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల నుంచి వచ్చిన పార్టీ నాయకులతో అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు, పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు చర్చించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల ఎంపిక, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం, నాయకులు, కార్యకర్తల సమన్వయం తదితర అంశాలపై సమాలోచనలు చేసినట్లు తెలిపారు. ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని, క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పార్టీ విజయానికి పనిచేయాలని చర్చించినట్లు పేర్కొన్నారు.

## 59వ డివిజన్‌లో లక్ష్మీ అపర్ణ ఆత్మీయ సమావేశం



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు నగర కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 59వ డివిజన్‌లోని ముత్యాలరెడ్డి నగర్‌లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్డీఏ కూటమి మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ పాల్గొన్నారు. మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ మాట్లాడుతూ... నవంబర్ 1న సైకిల్ గుర్తుకు ఓటు వేసి 76 డివిజన్ల కార్పొరేటర్ అభ్యర్థులకు కూడా ఓటు వేయాలని నగరంలో ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనులు మరింత వేగంగా ముందుకు సాగేందుకు తనకు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, రాష్ట్ర శిల్పకళా చైర్మన్ మంజుల రెడ్డి, మాజీ మేయర్ కోవెలమూడి రవీంద్ర,(నాని), తాడికొండ మాజీ ఎమ్మెల్యే కుమార్తె ఉమాదేవి, అబ్బూరి మల్లి, భాష్యం నరసయ్య, 59వ డివిజన్ కూటమి కార్పొరేటర్ అభ్యర్థి పేరం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి లోపు లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు



ఉయ్యూరు (చైతన్యరథం): మున్సిపాలిటీలోని 14వ వార్డులో టీడీపీ చైర్మన్ అభ్యర్థి చేదుర్తిపాటి ప్రవీణ్ కుమార్, 14వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బూరెల నరేష్ విజయాన్ని కాంక్షిస్తూ మాజీ ఎమ్మెల్సీ వై.వీ.బీ రాజేంద్రప్రసాద్ మంగళవారం ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా టిడ్కో ఇళ్ల అంశాన్ని ప్రస్తావిస్తూ గత వైసీపీ ప్రభుత్వం ఇళ్లను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేసి పాడుబెట్టిందని విమర్శించారు. "తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే టిడ్కో ఇళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాం. అవసరమైన మరమ్మతులు పూర్తి చేసి, రాబోయే సంక్రాంతిలోపు ఇళ్లను లబ్ధిదారులకు అందజేసే బాధ్యతను తీసుకుంటాం. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ఉయ్యూరు అభివృద్ధికి టీడీపీ అభ్యర్థులను సైకిల్ గుర్తుపై ఓటు వేసి చైర్మన్ 32 మంది కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించి మరింత బలమైన పాలనకు ప్రజలు సహకరించాలి" అని రాజేంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ నాని, టీడీపీ నేతలు వంగవీటి శ్రీనివాస్ ప్రసాద్, రత్నం శివప్రసాద్, టీడీపీ చైర్మన్ అభ్యర్థి చేదుర్తిపాటి ప్రవీణ్ కుమార్, చేదుర్తిపాటి శ్యామల, జంపన శ్రీనివాస్, సయ్యద్ అజ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థులను గెలిపించండి

**●కూటమి ఆధ్వర్యంలో విజయవాడలో భారీ రోడ్ షో... పాల్గొన్న స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్**



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ కార్పొరేషన్ ఎన్నికలలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు మద్దతుగా మంగళవారం నగరంలో జరిగిన భారీ రోడ్ షోలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పాల్గొని, విస్తృత స్థాయిలో ప్రచారం చేశారు. ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు నిర్వహించిన ఈ రోడ్ షోకు 'ప్రజా సంక్షేమ పర్యటన'గా పేరు పెట్టారు. ఎన్డీఏ కూటమి మేయర్ అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణతోపాటు మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, ఆంధ్రప్రదేశ్ నూర్ భాషా దూదేకుల సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా కె.నాగుల్ మీరా, కూటమి తరపున పోటీ చేసే కార్పొరేటర్ అభ్యర్థులు పాల్గొన్న ఈ ప్రజా సంక్షేమ పర్యటన విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో జరిగింది. ఈ సందర్భంగా కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ... నిరంతరం ప్రజాసంక్షేమం కోసం పాటుపడే కూటమి అభ్యర్థులను ఈ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా కూటమి అభ్యర్థుల ప్రచారానికి మంచి స్పందన వస్తోందన్నారు. ఈ ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉదయం 10 గంటలకు 33వ డివిజన్‌లో ప్రారంభమైన ఈ రోడ్‌షో 41వ డివిజన్ సితార సెంటర్ నుంచి మిథిలానగర్‌లోకి ప్రవేశించి చనుమోలు వెంకట్రావ్ ఫ్లై ఓవర్ వరకు సాగింది. తొలుత ఈ రోడ్ షో 33వ డివిజన్ బాల భాస్కర్ నగర్ మీదుగా స్వాతి సెంటర్ చేరింది. అక్కడ నుంచి 34వ డివిజన్ గాంధీబొమ్మ రోడ్డు నుండి కోళ్ల ఫారం రోడ్డు వరకు, అక్కడి నుండి మానవ మందిర్ రోడ్డు మీదుగా స్వాతి రోడ్డులోకి ప్రవేశించింది. 38వ డివిజన్‌లో పీఆర్ కే. బిల్డింగ్ సెంటర్‌కు చేరుకుని, ఆ తర్వాత పాకల ప్రాంత వాసులతో ప్రత్యేక ఆత్మీయ సమావేశం నిర్వహించారు.

## వినుకొండలో హోరాహోరీగా కూటమి పుర ఎన్నికల ప్రచారం

**● కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరిన చీఫ్ విప్ జీవీ, ఎంపీ లావు**



వినుకొండ (చైతన్యరథం): వినుకొండ పట్టణంలోని 28, 29, 30 మరియు 31 వార్డులలో పురపాలక ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొని ప్రచారం నిర్వహించారు. వార్డుల అభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులతో పాటు చైర్మన్ అభ్యర్థి షమీంఖాన్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన దౌర్జన్యాలు, దాడుల వల్లే ఆ పార్టీ 11 సీట్లకు పరిమితమైందని ఎద్దేవా చేశారు. గతంలో వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించలేదని, తమ ప్రభుత్వంలో 36 వార్డులకు సంబంధించి సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు త్వరలోనే వేస్తామని తెలిపారు. రూ. 240 కోట్లతో జరుగుతున్న తాగునీటి ప్రాజెక్టు పనులపై నిరాధార విమర్శలు చేస్తున్న వారికి సవాల్ విసురుతూ.. సాయంత్రం 5 గంటలకు వెళ్లి పనులను స్వయంగా పరిశీలిద్దాం రండని పిలుపునిచ్చారు. ఏ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరిగిందో ప్రజలకు బాగా తెలుసని, అభివృద్ధికి పట్టం కట్టాలని ఎంపీ లావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు మానుకొండ శివప్రసాద్, కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

వినుకొండ పట్టణంలోని బోసు బొమ్మ సెంటర్ వద్ద గల వాసవి కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు, ప్రతినిధులతో సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జీవీ మాట్లాడుతూ... మున్సిపల్ వైస్ చైర్మన్ పెనుగొండ శ్రీనివాసరావుతో పాటు ఆర్యవైశ్య సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. పట్టణంలోని 36 వార్డుల్లోనూ కూటమి అభ్యర్థులు పోటీ చేస్తున్నారని, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా షమీంఖాన్ బరిలో ఉన్నారని తెలిపారు.

## గుంటూరు అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వండి: ఎమ్మెల్యే గల్లా మాధవి

**●కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి, ఎమ్మెల్యే గల్లా మాధవి పిలుపు**



గుంటూరు (చైతన్యరథం): నగర సమగ్ర ప్రగతి, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే ఎన్డీయే కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 49వ డివిజన్ అభ్యర్థి బిలిజి సుగుణ దేవి, 50వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి నులుపూరి శ్రీనివాస్, అలాగే బ్రాడీపేట 2వ లైన్ ఓంకార క్షేత్రం వద్ద కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి 41వ డివిజన్ అభ్యర్థి బెహరా గాయత్రి, 43వ డివిజన్ అభ్యర్థి రంగావఝుల గాయత్రి తరపున నిర్వహించిన రోడ్ షోలో ఎమ్మెల్యే గల్లా మాధవి పాల్గొన్నారు. అనంతరం ఎస్వీఎన్ కాలనీ 4వ లైన్‌లోని పావులూరి కృష్ణ కుమార్ నివాసంలో 54వ డివిజన్ అభ్యర్థి పాకలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ముత్యాలరెడ్డి నగర్ వెంకట సాయి రెసిడెన్సీ వద్ద జరిగిన సభలో ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ... గత రెండున్నరేళ్ల కాలంలో ప్రజా ఆశీర్వాదంతో ఒక్క డివిజన్ పరిధిలోనే దాదాపు రూ. 12 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ సమస్యల శాశ్వత పరిష్కారం సాధించామని, చైతన్యపురి, గౌతమీ నగర్, ముత్యాలరెడ్డి నగర్ ప్రాంతాల్లో ప్రతి రోడ్డునూ సీసీ రోడ్డుగా మార్చేందుకు కృషి చేశామన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సొంత మనుషులకు మాత్రమే పనులు చేయడం, పక్షపాత వైఖరి ప్రదర్శించడం చూశామని, కానీ కూటమి ప్రభుత్వంలో సమస్యను సమస్యగా గుర్తించి నిష్పక్షపాతంగా పరిష్కరించే నిజాయితీ గల నాయకత్వం ఉందని పేర్కొన్నారు. సానుకూల దృక్పథం కలిగిన కోవెలమూడి లక్ష్మీ అపర్ణ కార్పొరేషన్‌కు నాయకత్వం వహిస్తే గుంటూరు వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. మేయర్ కోవెలమూడి లక్ష్మీ అపర్ణ సహకారంతో పశ్చిమ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే బెస్ట్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతుందని స్పష్టం చేశారు. కూటమి అభ్యర్థుల పనితీరుకు తాము పూర్తి బాధ్యత వహిస్తామని భరోసా ఇచ్చారు.

## స్థానిక ఎన్నికల్లో నూరు శాతం గెలుపు ఖాయం : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**●భారీ మెజార్టీలపై ప్రతి ఒక్కరూ దృష్టిపెట్టాలి... ప్రతిపక్షాన్ని జీరో చేద్దాం**



గుడివాడ (చైతన్యరథం): నియోజకవర్గంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చేపట్టిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం రెండో రోజుకు చేరుకుంది. గుడ్లవల్లేరు మండలంలో మంగళవారం ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని కౌతవరం 1, 2 ఎంపీటీసీ సెగ్మెంట్లలో ఎమ్మెల్యే రాము పర్యటించారు. గ్లాసు గుర్తుపై ఓటు వేసి జనసేన జడ్పీటీసీ అభ్యర్థి వర్రె బలరామకృష్ణను, సైకిల్ గుర్తుపై ఓటు వేసి 1, 2 సెగ్మెంట్ల టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థులు యార్లగడ్డ కళ్యాణి, కంచర్ల ప్రకాష్‌లను భారీ మెజార్టీలతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ముందుగా గ్రామంలోని ఉమ్మడి కృష్ణా జిల్లా మాజీ టీడీపీ అధ్యక్షుడు వల్లభనేని బాబూరావు స్వగృహంలో మండల పరిధిలోని టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థులకు ఎమ్మెల్యే రాము పార్టీ బీ-ఫారాలను అందజేసి అభినందించారు. అనంతరం గ్రామంలోని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. రెండు సెగ్మెంట్లలో పర్యటనలో భాగంగా ఆయా ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల నివేదికలను ప్రజలకు వివరించారు. తమ వీధులకు వచ్చిన ఎమ్మెల్యే రాము, కూటమి అభ్యర్థులకు మహిళలు మంగళ హారతులతో ఆత్మీయ స్వాగతం పలికారు. శివారు గ్రామాలకు సైతం వెళ్తూ అక్కడి ప్రజలతో ఎమ్మెల్యే రాము మమేకమవుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డప్పు వాయిద్యాల మధ్య టపాసులు కాలుస్తూ యువత సందడి చేశారు.

**వివిధ గ్రామాల్లోని కూడళ్లలో ప్రచార వాహనప సభల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ...**

కూటమి నాయకత్వమంతా ఐకమత్యంగా ముందుకు వెళ్లాలని, ఇప్పటి వరకు ప్రతి కార్యక్రమాన్ని ప్రజలతో మమేకమై చేశామన్నారు. ప్రజల కోసం కూటమి శ్రేణులందరూ అహర్నిశలు పనిచేస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు నమ్మి అధికారం ఇస్తే వారిని గాలికి వదిలేశారని, కనీసం తాగునీరు కూడా ఇవ్వలేని స్థితిలో ప్రతిపక్షం పాలన ఉండేదని విమర్శించారు. నేడు కనీసం ఓటు అడిగే నైతిక హక్కు కూడా వారికి లేదన్నారు. పనిచేసే వ్యక్తులు కావాలని ప్రజలు కూడా భావిస్తున్నారని, స్థానిక ఎన్నికల్లో నూటికి నూరు శాతం గెలుపు ఖాయం అయిపోయిందన్నారు. మనకు గెలుపు ముఖ్యం కాదు, ప్రతిపక్షానికి డిపాజిట్లు పోగొట్టడమే మా టార్గెట్ అని, అలా అని కూటమి నాయకత్వం అలసత్వం ప్రదర్శించవద్దని, అత్యధిక మెజార్టీలు సాధిద్దాం, ప్రతిపక్షాన్ని జీరో చేద్దాం అని పిలుపునిచ్చారు. రెండు ప్రధాన టార్గెట్లతో మనందరం ముందుకు సాగుదామన్నారు. ఒకటి ప్రతిపక్షానికి డిపాజిట్లు పోగొట్టాలి, రెండోది జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు ఇద్దరికీ ఒకే స్థాయి మెజార్టీ సాధించాలని పిలుపునిచ్చారు.మరో పది రోజుల్లో ప్రజలకు సేవ చేయడానికి అభ్యర్థులు సిద్ధంగా ఉండాలని, కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, ఎన్నికల్లో మాత్రమే కనిపించే ప్రతిపక్ష రాజకీయాలను ప్రజలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

చైతన్యరథం

# జోన్-4

**(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)**

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం : ఆర్. కృష్ణయ్య

అనంతపురం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్న విషయాన్ని అనంతపురం ప్రజలు తెలుసుకోవాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య చెప్పారు. అనంతపురంలోని కమ్మ భవన్లో బీసీ ఆత్మీయ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో ప్రధాని, రాష్ట్రంలో చంద్రబాబు అభివృద్ధి సంక్షేమంతో పరిపాలన సాగిస్తున్నారని కొనియాడారు. అనంతపురంలో కూటమి బలపరిచిన బీజేపీ అభ్యర్థి అజేష్ బాబును గెలిపించాలని పిలుపునిచ్చారు. కూటమి అధికారంతో అనంతపురం మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు.

## పసుపుమయమైన పడారుపల్లి వేలాదిమందితో భారీ ర్యాలీ



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధిలోని 35వ డివిజన్ పడారుపల్లిలో ఎన్నికల ప్రచార ర్యాలీలో నెల్లూరు నగర మేయర్ కూటమి అభ్యర్థి పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్‌తో కలిసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. నెల్లూరు నగర అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, రాబోయే ఎన్నికల్లో నెల్లూరు నగర మేయర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్‌ని, అలాగే 35వ డివిజన్ కూటమి కార్పొరేటర్ అభ్యర్థి దుద్దుగుంట (ఒరిస్సా) శ్రీనివాసులురెడ్డిని అత్యధిక ఓట్లు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇక గొడ్డలి పార్టీ దుకాణం మూతే... టీడీపీలోకి వైసీపీ మాజీ కార్పొరేటర్ల చేరిక

**●టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు (చైతన్యరథం): గొడ్డలి పార్టీ దుకాణం మూసివేసేందుకు ఎక్కువ రోజులు లేవని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నుంచి నాయకులు వస్తున్నారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. మంగళవారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో టీడీపీ నాయకులు భరత్ రెడ్డి ఆధ్వర్యంలో రెండో డివిజన్ వైఎస్ఆర్ సీపీ మాజీ కార్పొరేటర్ మర్రి అంజలి, ఆమె భర్త వైఎస్అర్ సీపీ డివిజన్ అధ్యక్షుడు మర్రి సత్యనారాయణ తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే నసీర్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ సీపీ అంటేనే అరాచకమని విమర్శించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని మండిపడ్డారు. కనీసం రాజధాని కూడా లేని రాష్ట్రంగా మార్చిన దుర్మార్గమైన పాలన వైసీపీదన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో గత పదేళ్లుగాబఅభివృద్ధి అనే మాట ఎక్కడా కనిపించలేదని అన్నారు. ప్రధాన రోడ్లను సైతం గుంతలుగా మార్చిన దయనీన దయనీయ స్థితిలో ఉందన్నారు. కుహటమి ప్రభుత్వం వచ్చిన రెండేళ్ల కాలంలోనే 400 కోట్ల రూపాయలతో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. నూతనంగా పార్టీలో చేరిన అంజలి, సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు, నియోజకవర్గంలో ఎమ్మెల్యే నసీర్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై తెలుగుదేశం పార్టీలో చేరామని తెలిపారు.

## గన్నవరం టీడీపీ కార్యాలయంలో కూటమి అభ్యర్థులకు భీ-ఫారాలు అందజేత

**●ప్రజాస్వామ్య పద్ధతిలోనే ఎన్నికలు... అభివృద్ధికి కూటమి అభ్యర్థులను గెలిపించాలి: యార్లగడ్డ వెంకట్రావు**



గన్నవరం (చైతన్యరథం): గత స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఏకగ్రీవాల కోసం ప్రలోభాలు, బెదిరింపులకు పాల్పడ్డారని, ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల్లో అటువంటి రాజకీయాలకు తావులేకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలకు వెళు _న్నామని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అన్ని ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో పోటీ చేస్తున్నారని, ఎక్కడా నామినేషన్లను అడ్డుకోలేదని చెప్పారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి కోసమే రాజకీయాల్లోకి వచ్చానని, అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రత్యర్థుల గొంతు నొక్కడం తన విధానం కాదని పేర్కొన్నారు. మంగళవారం గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాలుగు మండలాలకు చెందిన 91 మంది ఎంపీటీసీ, నలుగురు జడ్పీటీసీ అభ్యర్థులకు టీడీపీ భీ-ఫారాలు అందజేశారు. జనసేన, బీజేపీ అభ్యర్థులకు ఆయా పార్టీల కార్యాలయాల్లో భీ-ఫారాలు అందించినట్లు తెలిపారు. అభ్యర్థుల ఎంపికలో బీసీలకు 28.6 శాతం ప్రాధాన్యం కల్పించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాను రాజకీయాల్లోకి వచ్చి తొమ్మిదేళ్లు పూర్తయిందని, తొలిసారిగా స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొంటున్నానని యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం నియోజకవర్గానికి పూర్వ వైభవం తీసుకురావాలని, అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. నియోజకవర్గంలో పాదయాత్ర చేసినప్పటి నుంచి ఎన్నికల వరకు జరిగిన పరిణామాలు ప్రజలకు తెలుసన్నారు. సెంట్రల్ బ్యాంకు ఛైర్మన్‌గా ఉన్న సమయంలోనూ నియోజకవర్గానికి మేలు చేయలేకపోయానని పేర్కొన్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రలోభాలు, బెదిరింపులతో ఏకగ్రీవాలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు.

### వైసీపీ హయాంలో ప్రజాస్వామ్యం అపహాస్యం

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా అప్పటి పరిస్థితులు గన్నవరంలో ఉన్నాయని చెప్పారు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవని, ప్రతి అభ్యర్థికి పోటీ చేసే అవకాశం కల్పించామని స్పష్టం చేశారు. మాటల్లో ప్రజాస్వామ్యం గురించి చెప్పడం కాదు.. చేతల్లో చూపించాలన్నదే తన విధానమని తెలిపారు. వైసీపీ అభ్యర్థులు అన్ని స్థానాల్లో పోటీ చేస్తున్నారని, ఎక్కడా నామినేషన్లను అడ్డుకోలేదని యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. పోలీసులను ఉపయోగించి తప్పుడు కేసులు పెట్టడం, ప్రత్యర్థులను భయపెట్టడం, బలవంతంగా ఏకగ్రీవాలు చేయించడం వంటి చర్యలకు తాను పాల్పడలేదని స్పష్టం చేశారు. గతంలో తనపై ఎస్సీ, ఎస్టీ కేసులు, హత్యాయత్నం కేసులు నమోదైనా రాజకీయ ప్రత్యర్థులపై తప్పుడు కేసులు పెట్టే విధానాన్ని అనుసరించలేదన్నారు. తనపై విమర్శలు చేసే వారిని అధికార బలంతో అణచివేయవచ్చని, అయినా అలా చేయడం ప్రజాస్వామ్యం కాదని వ్యాఖ్యానించారు. సద్విమర్శలను స్వీకరించే సంస్కారం ఉండాలని, రాజకీయాల్లో ప్రత్యర్థులు ఉంటారే తప్ప వ్యక్తిగత శత్రుత్వాలకు తావుండకూడదని పేర్కొన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు ఒకే కుటుంబంలా పనిచేసి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థలు కూటమి ఆధ్వర్యంలో ఉంటే నియోజకవర్గ అభివృద్ధిని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లవచ్చని యార్లగడ్డ వెంకట్రావు అన్నారు.

## జెడ్పీ కార్యాలయంపై టీడీపీ జెండా రెపరెపలు ఖాయం



నెల్లూరు (చైతన్యరథం): జిల్లాలోని అన్ని జెడ్పీటీసీ స్థానాల్లోనూ టీడీపీ అభ్యర్థులు భారీ విజయాలు సాధించబోతున్నారని, విజయం లాంఛనమే అయినప్పటికి భారీ మెజార్టీ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్వేపల్లి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం నెల్లూరులోని టీడీపీ జిల్లా కార్యాలయంలో జెడ్పీటీసీ అభ్యర్థులకు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి బీఫారంలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, మాజీ ఎంఎల్ఏ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి రాష్ట్ర పరిశీలకులు దూండి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ జెడ్పీటీసీ అభ్యర్థులకు బీ-ఫారంలు అందజేత



నెల్లూరు (చైతన్యరథం): స్థానిక తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తదితరులతో కలిసి టీడీపీ జెడ్పీటీసీ అభ్యర్థులకు జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీద రవిచంద్రయాదవ్, పరిశీలకులు దూండి రాకేష్, పార్టీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థులకు భీ-ఫారంలు అందజేశారు. ముందుగా అభ్యర్థులతో బీద రవిచంద్ర ప్రమాణం చేయించారు. జడ్పీటీసీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి, జడ్పీ పీఠంపై తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడించాలని అభ్యర్థులను బీద రవిచంద్ర కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో ఒంగోలు ఎమ్మెల్యే కుమార్తె



ఒంగోలు (చైతన్యరథం): నగరంలోని కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా మంగళవారం ఉదయం కూటమి మేయర్ అభ్యర్థి శిల్ప, 25,37,36 డివిజన్ల కార్పొరేటర్ల అభ్యర్థుల ఎన్నికల ప్రచారంలో స్థానిక శాసనసభ్యుడు దామచర్ల జనార్దన్‌రావు కుమార్తె దామచర్ల తనూజలక్ష్మి పాల్గొని ఇంటింటి ప్రచారం చేపట్టారు. కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## రాష్ట్రాభివృద్ధి కూటమితోనే సాధ్యం : మాన్వి దేవేంద్రప్ప



ఆదోని (చైతన్యరథం):రాష్ట్రాభివృద్ధి కూటమితోనే సాధ్యమని రాష్ట్ర కురుబ, కురుమ కార్పొరేషన్ ఛైర్మన్ మాన్వి దేవేంద్రప్ప వ్యాఖ్యానించారు. మంగళవారం ఆయన ఆదోని మున్సిపాలిటీలోని 38వ వార్డు కౌన్సిలర్ మేదరి సరోజమ్మ, 39వ వార్డులో కౌన్సిలర్ మనోహరయ్యకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కూటమి పాలనలో రాష్ట్రం ఎంత అభివృద్ధి చెందుతుందో ప్రజలందరూ చూస్తున్నారని, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయని అన్నారు. రాష్ట్రాభివృద్ధి, యువతకు ఉద్యోగ అవకాశాలు, ప్రజలు క్షేమంగా కొనసాగాలంటే కూటమి పాలన అధికారంలో ఉండాలన్నారు. మహిళలకు రక్షణ కల్పించాలంటే మన విజనరీ నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీఎంగా ఉండాలని, దేశంలో ఎక్కడా లేని విధంగా 26% మన రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయంటే అది చంద్రన్న విజన్‌కు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో తల్లికి వందనం, న్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ పెన్షన్ భరోసా, అన్న క్యాంటీన్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి ఉచిత మూడు సిలిండర్లు లాంటి సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేని విధంగా అందిస్తున్నామన్నారు. స్థానిక ఎన్నికల్లో కూడా సైకిల్ గుర్తుకే ఓటు వేసి రాష్ట్ర అభివృద్ధికి పాటు పాడాలని ప్రజలను కోరుకుంటారు. ఈ ప్రచారంలో తెలుగుదేశం పార్టీ నేతలు కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు విడిచే ఆదికిష్టమ్మ, భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సాదీ రఫ్ ఉమ్మి సలీం మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# విజయంతో తిరిగి రండి : ఎమ్మెల్యే పరిటాల

●అనంతపురం క్యాంప్ కార్యాలయంలో బీ-ఫారాల అందజేత

●ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన



రాప్తాడు (చైతన్యరథం): భీ-ఫారాలు అందుకున్న వారంతా విజయంతో తిరిగి రావాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థులను అధికారికంగా బరిలోకి దించే ప్రక్రియను వేగవంతం చేశారు. మంగళవారం అనంతపురంలోని ఆమె క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 6మండలాల ముఖ్య నాయకుల సమక్షంలో అభ్యర్థులకు పార్టీ అధికారిక భీ-ఫారాలను అందజేశారు. పరిటాల కుటుంబానికి మొదటి నుంచి ఉన్న రాజకీయ సెంటిమెంట్‌ను పాటిస్తూ.. కనగానపల్లి మండలం ముత్తవకుంట్ల ఎంపీటీసీ అభ్యర్థి భీ-ఫారాన్ని గ్రామ నాయకులకు అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాధారణంగా ప్రతి ఎన్నికల ప్రచారాన్ని ముత్తవకుంట్ల గ్రామం నుంచే ప్రారంభించడం పరిటాల కుటుంబానికి ఆనవాయితీగా వస్తోందని, అదే సెంటిమెంట్‌తో ఇవాళ భీ-ఫారాల పంపిణీని కూడా అక్కడి నుంచే మొదలుపెట్టామని ఈ సందర్భంగా నాయకులు గుర్తుచేశారు. ఎన్నికల్లో కూటమి విజయావకాశాలను దెబ్బతీయకుండా ఉండేందుకు ఎమ్మెల్యే సునీత వ్యూహాత్మకంగా వ్యవహరించారు. ఒకే ఎంపీటీసీ స్థానానికి పార్టీ తరపున ఇద్దరు లేదా ముగ్గురు అభ్యర్థులు పోటీలో ఉన్న చోట, వారితో ప్రత్యేకంగా మాట్లాడారు. పార్టీ క్రమశిక్షణ, భవిష్యత్తు అవకాశాలను వివరించారు. మిగిలిన వారితో నామినేషన్లు విత్‌డ్రా చేయించేలా స్థానిక ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేశారు. అందరూ కలిసికట్టుగా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసమే పనిచేయాలని సూచించారు. క్యాంప్ కార్యాలయంలో భీ-ఫారాలు తీసుకున్న అభ్యర్థులు, వాటిని సక్రమంగా, గడువులోగా సంబంధిత ఎన్నికల అధికారులకు అందజేశారా లేదా అనే విషయాలపై స్వయంగా పర్యవేక్షించారు. సాంకేతిక లోపాలు రాకుండా చూసుకోవాలని, నామినేషన్ల ప్రక్రియ సజావుగా ముగిసేలా ప్రతి మండలం నుంచి ముఖ్య నాయకులు బాధ్యత తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని 6మండలాల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, ముఖ్య నాయకులు, జెడ్పిటిసి, ఎంపీటీసీ అభ్యర్థులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో ప్రజాస్వామ్యబద్ధంగా స్థానిక ఎన్నికలు

● వైసీపీ హయాంలో కనీసం నామినేషన్ వేసే దుస్థితి కూడా లేదు

: ఎంపీ బస్తిపాటి నాగరాజు




కర్నూలు (చైతన్యరథం): కూటమి పాలనలో ప్రజాస్వామ్యబద్ధంగా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తున్నామని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు వ్యాఖ్యానించారు. వైసీపీ పాలనలో కనీసం అభ్యర్థులు నామినేషన్లు వేసే దుస్థితి లేదని, గొడ్డలి పార్టీ హయాంలో స్థానిక ఎన్నికల వేళ పెద్దఎత్తున హింసకు పాల్పడ్డారని అన్నారు. కానీ నేడు రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఎంతో స్వేచ్ఛగా నామినేషన్లు వేస్తూ స్థానిక ఎన్నికల్లో పోటీకి దిగడం చూస్తుంటే రాష్ట్రంలో ఎలాంటి పాలన సాగుతుందో అర్థం చేసుకోవచ్చునన్నారు. ఈ మేరకు మంగళవారం నగరంలోని మంత్రి టీజీ భరత్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి టీజీ భరత్‌తో కలిసి కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు. గొడ్డలి పార్టీ ప్రభుత్వంలో కర్నూలు జిల్లా అభివృద్ధికి నోచుకోలేదని, కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలు మేధావులు గమనించాలన్నారు. మంత్రి టీజీ భరత్ పరిశ్రమల శాఖ మంత్రిగా కర్నూలు జిల్లాకు అనేక పరిశ్రమలు తీసుకొస్తున్నారన్నారు. హంద్రీనీవా కాలువ విస్తరణ పనులు తక్కువ టైమ్‌లో పూర్తి చేసి నీళ్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందన్నారు. హార్టికల్చర్ పరిశ్రమలు తాగు సాగునీటి ప్రాజెక్టులకు సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో అభివృద్ధి చేసే కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలన్నారు.

# మడకశిర టీడీపీలోకి వైసీపీ నాయకుల చేరికలు



మడకశిర (చైతన్యరథం): అగళి మండలం జంగమనారనపల్లిలో వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరారు. మడకశిర నియోజకవర్గం అగళి మండలం జంగమనారనపల్లి గ్రామానికి చెందిన గొల్ల మంజునాథ్, రవిష్, చంద్ర, జగదీష్, కంభన్న తదితరులు వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేసి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. టీడీపీ సిద్ధాంతాలు, పార్టీ నాయకత్వంపై విశ్వాసంతో వారు తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ చేరికలతో జంగమనారనపల్లిలో టీడీపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది.

# ఇంటింటా ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



కదిరి (చైతన్యరథం): కదిరి పట్టణంలోని 37వ వార్డులో మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ 37వ వార్డులో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ కూటమి అభ్యర్థులకు మద్దతు కోరారు. ఈ సందర్భంగా ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, కదిరి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. నవంబర్ 1వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో చైర్‌పర్సన్ అభ్యర్థి షేక్ అర్షియా భానుతో పాటు, 37వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఎస్. రూపకి మద్దతు తెలపాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రజలను కోరారు. ప్రచారంలో స్థానిక ప్రజలు నాయకులకు ఆత్మీయ స్వాగతం పలుకుతూ తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. ప్రజలతో మమేకమై వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ, కదిరి పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి సంబంధించిన అంశాలను వివరించారు. ఎన్నికల్లో ప్రతి ఓటు విలువైనది. ప్రజలు తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకుని, అభ్యర్థుల హామీలు, అభివృద్ధి ప్రణాళికలు, ప్రజా సేవకు సంబంధించిన అంశాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొని తమ అభిప్రాయాన్ని ఓటు ద్వారా తెలియజేయాలని పిలుపునిచ్చారు. 37వ వార్డులో ఇంటింటా ప్రచారం ద్వారా ప్రజలతో నేరుగా మమేకమవుతూ ఎన్నికల ప్రచారం కొనసాగించారు.

# పుత్తూరులో కూటమి పార్టీల భారీ ర్యాలీ... పాల్గొన్న ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్



పుత్తూరు (చైతన్యరథం) : డీఎన్ ఎలుమలై అలియాస్ అమ్ములుతో పాటు 36 వార్డుల అభ్యర్థులకు మద్దతుగా ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జిల్లా అధ్యక్షుడు పసుపులేటి హరి ప్రసాద్, నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మెరుపుల మహేష్, కిరణ్ రాయల్, ప్రవీణ్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ... పుత్తూరులో ఎన్డీయే కూటమి ర్యాలీకి తరలివచ్చిన ప్రజలను చూసి తాము ఊహించని స్థాయిలో ప్రజా స్పందన కనిపిస్తోంది, కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులే ప్రజల నుంచి లభిస్తున్న స్పందనకు నిదర్శనమన్నారు. గత పాలనలో పుత్తూరు అభివృద్ధి నిర్లక్ష్యానికి గురైందని, ప్రస్తుతం రహదారులు, భవనాలు, కాలువలు, వీధి దీపాల ఏర్పాటు వంటి పనులు చేపడుతున్నామని, ప్రజలకు మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. వైసీపీ చైర్మన్ అభ్యర్థి ఎంపికను ప్రస్తావిస్తూ, బీసీ సామాజికవర్గాలకు చెందిన అభ్యర్థులను పక్కనపెట్టి ఓసీ బలిజ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిని ఎంపిక చేయడంపై అభ్యర్థి నామినేషన్‌కు సంబంధించిన ధ్రువపత్రాల విషయంలోనూ విమర్శలు చేశారు ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్. వైసీపీ పాలనలో భూముల వ్యవహారాలు, సెటిల్‌మెంట్ల పేరుతో దోపిడీ జరిగిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం పుత్తూరును అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నామని, జనసేన చైర్మన్ అభ్యర్థి అమ్ములుతో పాటు 35 వార్డుల అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేయడం జరిగిందని కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని గాలి భానుప్రకాష్ కోరారు.

# డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యం

●అనంతలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి ప్రచారానికి అనూహ్య స్పందన

●సప్తగిరి సర్కిల్ నుంచి విద్యుత్ నగర్ సర్కిల్ వరకు రోడ్ షో

●పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, కూటమి నాయకులు



అనంతపురం (చైతన్యరథం): డబుల్ ఇంజన్ సర్కార్‌లో జరుగుతున్న అభివృద్ధి మరింతగా కొనసాగాలంటే.. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని.. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె అనంతపురంలో పర్యటించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన రోడ్ షోలో ఆమె పాల్గొన్నారు. ఈరోజు షో నందు ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, మేయర్ అభ్యర్థి అజేష్ బాబు, జనసేన జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్ గారు సప్తగిరి సర్కిల్ నుండి విద్యుత్ నగర్ సర్కిల్ వరకు నిర్వహించిన రోడ్ షోకు ప్రజల నుండి అనూహ్య స్పందన కనిపించింది. కూటమి నాయకులు కూడా ఈ ప్రచారంలో భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ... 2024 ఎన్నికలకు ముందు రాష్ట్రంలో కక్షపూరిత రాజకీయాలు, విధ్వంసకర పాలన సాగిందని మండిపడ్డారు. డబుల్ ఇంజన్ సర్కార్‌ను గెలిపిస్తే ఆంధ్రప్రదేశ్ అక్షర క్రమంలోనే కాదు, అభివృద్ధిలోనూ అగ్రగామిగా నిలుస్తుందని నాడు చెప్పామన్నారు. ప్రజలు ఆశీర్వదించి ఊహించని స్థాయిలో మెజార్టీ ఇచ్చారన్నారు. నేడు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లా త్రిశక్తి నేతృత్వంలో ఆ అభివృద్ధి కళ్ళముందే జరుగుతోందని స్పష్టం చేశారు. గతంలో చంద్రబాబునాయుడు కియా పరిశ్రమను అనంతపురానికి తీసుకొస్తే, నేడు 57 వేల కోట్ల రూపాయల మోటార్ వెహికల్ పెట్టుబడులు వస్తున్నాయన్నారు. జిల్లా నేడు విండ్, సోలార్ ఎనర్జీతో పాటు పారిశ్రామిక పరికరాల తయారీ కేంద్రంగా మారుతోందన్నారు. ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక అనంతపురంలో ఉద్యాన పంటలైన అరటి తదితర ఉత్పత్తులు విదేశాలకు సైతం ఎగుమతి అయ్యాయని, కిసాన్ రైలు ద్వారా రైతులకు ఎంతో మేలు జరిగిందని వివరించారు. అమృత్ 2 స్కీమ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రహదారుల నిర్మాణాలకు కేంద్రం ఇస్తున్న నిధులను కూటమి ప్రభుత్వం అందిపుచ్చుకుంటోందని చెప్పారు. గత ప్రభుత్వం కేంద్రం ఇచ్చిన 145 కోట్ల మంచినీటి నిధులలో కేవలం 75 కోట్లు ఖర్చు పెట్టి మిగిలినవి దారిమళ్లించి ప్రజలను వంచించిందని ధ్వజమెత్తారు. అనంతపురం అభివృద్ధి చెందాలన్నా, రాష్ట్రంలో అగ్రగామిగా నిలబడాలన్నా బీజేపీ మేయర్ అభ్యర్థి అజేష్ బాబుని మరియు 62 డివిజన్లలోని ఎన్డీఏ కూటమి అభ్యర్థులందరినీ గెలిపించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ...** నగరంలో రెండున్నరేళ్లుగా జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. గతంలో గొడ్డలి పార్టీ విధానాలతో రాష్ట్రంతో పాటు అనంతపురం వెనుకబడిందన్నారు. కేంద్రం, రాష్ట్రం, స్థానికంగా ఒకే ప్రభుత్వం ఉంటుందని.. అందుకే కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రవాసాంధ్ర

చైతన్యరథం





# మాతృ భూమి రుణం తీర్చుకుందాం

## 'అడాప్ట్ ఎ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో 2కే వాక్ విజయవంతం

**వాషింగ్టన్ డీసీ (అమెరికా):** మాతృ భూమి, మాతృ భాష... మన రెండు కళ్లు. వృత్తి, ఉపాధి రీత్యా వేల మైళ్ల దూరంలో ఉంటున్నా మన మాతృ భూమిలో... ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్య, వైద్య రంగాల్లో అక్షరాస్యత, ఆరోగ్యం, పరిశుభ్రత, పోషణ ప్రాతిపదికగా చేయూతనందిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది 'అడాప్ట్ ఎ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్' సంస్థ (AAVGF). ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని 42 క్లస్టర్లలో 120 గ్రామాలను దత్తత తీసుకుని వివిధ సేవలు అందిస్తూ లక్షలాది మంది తెలుగు ప్రవాసులందరికీ స్ఫూర్తినిస్తోంది. అమెరికా రాజధాని పరిధిలోని మెట్రో ప్రాంతంలో 'నడక–ఆరోగ్యం–ఆనందం–సమాజ సేవ' నినాదంతో సమిష్టి కార్యాచరణ, సమగ్ర అవగాహనకై 2కే వాక్ నిర్వహించారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగిన కార్యక్రమంలో సంస్థ విధి విధానాలు, కార్యాచరణ, స్వచ్ఛ నీరు, మెడికల్ క్యాంపులు, కుష్టు వ్యాధి నిర్మూలన, మన ఆరోగ్యం మన చేతుల్లో... మొదలైన అంశాలపై అవగాహన కల్పించడమే కాక చిన్నారులకు వినోద కార్యక్రమాలు



నిర్వహించారు. సంస్థ ప్రతినిధులు డాక్టర్ భూపతిరాజు పందేటి, చంద్రశేఖరరాజు ముప్పాళ్ల మాట్లాడుతూ స్వచ్ఛ భారత్, హరిత భారత్, వికసిత్ భారత్ లక్ష్యంగా సాగుతున్న మనందరి మూలాలు గ్రామీణ ప్రాంతాలతో ముడిపడ్డాయన్నారు. మన జన్మభూమికి తిరిగి ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. కలెక్టర్లను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. తెలుగు పాఠశాల అధ్యక్షుడు భానుప్రకాష్ మాగులూరి మాట్లాడుతూ... ఏదేశ మేగినా మాతృ భూమిని, మాతృ భాషను కాపాడుకోవడమే మనందరి విధి అన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు ప్రభాకర్ రాజు, సునీల్, ప్రియాంక, భాస్కరరాజు, రామ్, రవి పులిగోటి, గిరి, ప్రవీణ్ ముప్పాళ్లతో పాటు స్థానిక పెద్దలు మన్నే సత్యనారాయణ, ఎందూరి సీతారామారావు, చింతా రాంబాబు, రామ్మోహన్ రెడ్డి, అన్నం పూర్ణచంద్రరావు, సురేష్ రాజు, నర్సిరెడ్డి, వెంకట్రావు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## న్యూయార్క్ 'టైమ్స్ స్క్వేర్'లో

# దీపావళి వేడుకలు ఆరంభం



**న్యూయార్క్:** న్యూయార్క్ నగరంలోని ప్రసిద్ధ 'టైమ్స్ స్క్వేర్'లో దీపావళి వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. అమెరికాలోని భారతీయ, దక్షిణ ఆసియా సమాజం వేలాదిగా తరలివచ్చి భారతీయ సంస్కృతి, కళలు, వంటకాలతో దీపకాంతుల పండుగను ఘనంగా జరుపుకుంది. 'దీపావళి బజార్', సంప్రదాయ దివ్య దీపాల కాంతుల వెలుగులు, వన్ టైమ్స్ స్క్వేర్ బాల్ డ్రాప్ టవర్‌పై వర్చువల్ దీపావళి కౌంట్‌డౌన్, 'లైట్ అప్ టైమ్స్ స్క్వేర్ కాన్సర్ట్' ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. అమెరికన్ ర్యాపర్ రాజాకుమారి, ప్రముఖ గాయని కనికాకపూర్ తమ సంగీత ప్రదర్శనలతో మైమరిపించారు. న్యూయార్క్‌లోని భారత కాన్సుల్ జనరల్ బినయ్ ప్రధాన్‌తో పాటు న్యూయార్క్ గవర్నర్ తరపున ఆసియన్ అమెరికన్ వ్యవహారాల డైరెక్టర్ షిబు నాయర్ వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకురాలు, న్యూయార్క్ స్టేట్ AAPI కమిషన్ సభ్యురాలు నీతా భాసిన్ మాట్లాడుతూ.. 'టైమ్స్ స్క్వేర్ వంటి ప్రపంచంలోనే అతిపెద్ద వేదికపై నుంచి శాంతి, సామరస్యం ఐక్యత అనే దీపావళి నిజమైన సందేశాన్ని చాటిచెబుతున్నాం' అని పేర్కొన్నారు. 2013లో ప్రారంభమైన ఈ 'దివాలీ ఎట్ టైమ్స్ స్క్వేర్' వేడుకలు ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే ప్రజలకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను, భిన్నత్వంలో ఏకత్వాన్ని పరిచయం చేస్తున్నాయని నిర్వహకులు తెలిపారు. న్యూయార్క్‌లోని ప్రసిద్ధ 'ది పీర్, ఏ తాజ్ హోటల్' ఓ ప్రత్యేక విందు ఏర్పాటు చేశాయి. ప్రముఖ రెస్టారెంట్లు 'ఛట్టి', 'జునూన్', 'ముసాఫిర్'లతో కలిసి 'కలినరీ జర్నీ త్రూ ఇండియా' పేరుతో భారతదేశంలోని వివిధ ప్రాంతీయ రుచులను విదేశీయులకు, భారతీయ–అమెరికన్లకు రుచి చూపించారు.

# షాంఘైలో ఘనంగా 10వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు

**షాంఘై:** తెలుగు భాషా సాహిత్య వైభవానికి మరో అంతర్జాతీయ వేదికగా షాంఘై నిలిచింది. చైనా దేశంలోని షాంఘై నగరంలో వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, షాంఘై తెలుగు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో 10వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు నిర్వహించారు. భారతదేశం, అమెరికా, మలేషియా, ఆస్ట్రేలియా, హాంకాంగ్, సింగపూర్, ఒమన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఖతార్ దేశాల నుంచి ప్రముఖ సాహితీవేత్తలు, రచయితలు, కవులు, భాషాభిమానులు ప్రత్యక్షంగా, ఆన్‌లైన్ ద్వారా పాల్గొని సదస్సును విజయవంతం చేశారు. వంగూరి ఫౌండేషన్ అధినేత వంగూరి చిట్టెన్‌రాజు మాట్లాడుతూ... ఈ సదస్సు ద్వారా తెలుగు భాషాభివృద్ధి పట్ల ఆసక్తి, సాహిత్యాభిలాష పట్ల అభిరుచి పెంపొందించాలని తాము ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. షాంఘైతో పాటు చైనాలోని ఇతర నగరాల్లో నివసిస్తున్న తెలుగు వారిలో అలాంటి ప్రేరణ కలిగితే ఈ కార్యక్రమం విజయవంతమైనట్లే అన్నారు. ఈ సందర్భంగా మలేషియాలోని ప్రముఖ తెలుగు భాషాభిమాని డాక్టర్ మద్దెల అచ్చయ్య కుమార్‌రావుకి 'జీవన సాఫల్య పురస్కారం' ప్రదానం చేశారు. దివంగత సాహితీవేత్త డాక్టర్ తెన్నేటి సుధాదేవి స్మృతికి సదస్సును అంకితం చేయడం ద్వారా నిర్వాహకులు తమ సాహిత్యాభిమానాన్ని చాటుకున్నారు. మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు పంపిన అభినందన సందేశం,



### డాక్టర్ అచ్చయ్య కుమార్‌రావుకి 'జీవన సాఫల్య పురస్కారం' ప్రదానం



ప్రముఖ నటుడు, రచయిత తనికెళ్ల భరణి ప్రధానోపన్యాసం ఆకట్టుకున్నాయి. సాయి రాచకొండ నిర్వహణలో జరిగిన సదస్సులో పది నూతన గ్రంథాల ఆవిష్కరణ జరిగింది. వాటిలో వెంకట్ నాగం రచించిన 'రచ్చబండ చర్చలు', 'కలగూర గంప', రాధిక మంగిపూడి రచించిన 'గీత నుంచి గీతాల దాకా', ఆర్.శర్మ దంతుర్తి రచించిన 'విలువల వంతెన', డాక్టర్ నోముల నర్మదరెడ్డి రచించిన 'చుక్ చుక్ రైలులో మా ప్రయాణం', వంగూరి చిట్టెన్‌రాజు రచించిన 'అవేమైనా జ్ఞాపకాలా, మర్చిపోవడానికి?', న్యూజిలాండ్ రచయిత సతీష్ గొల్లపూడి రచించిన బాల సాహిత్యం 'స్వర్గ కాలం', చైనా నుంచి వెలువడిన మొట్టమొదటి తెలుగు గ్రంథం సురేంద్ర నూకల, షాంఘై రచించిన–'భారతీయ హృదయం ప్రవాస జీవితం" గ్రంథాలు సాహితీప్రియుల ప్రశంసలు అందుకున్నాయి. రామా చంద్రమౌళి బృహత్ గ్రంథం 'కాల నాళిక'కి డాక్టర్ దుర్గా శశికిరణ్ స్వేచ్ఛానువాదంలో ఆంగ్ల గ్రంథం KairoNexus అంతర్జాతీయ ఆవిష్కరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

షాంఘై నివాసులైన భవాని వాసిరెడ్డి (శ్రీతాళ్ళపాక అన్నమాచార్యులు), సరిపల్లి వర్ణిక (చైనా–నా జీవితాన్ని మార్చిన ఎనిమిదేళ్ళు), పద్మలత నూకల (భాష ప్రాముఖ్యత), హరిబాబు రాయి (20ఏళ్ళ చైనా అనుభవాలు), గరిమ కొండా (ముందు తరానికి తెలుగు భాష, సంప్రదాయం), మోనిక సుంకర (వలస పాలన నాటి షాంఘైలో భారతీయ సిక్కు పోలీసుల నివాసాలు (1920–1940), విక్రమార్కుని కథలు–మంగోలు భాష, భారతీయ భాషల సమన్వయంపై బీజింగ్ వాసులు కీర్తి ఆజాద్ మండవ & సుమ కోదండరాం ప్రసంగాలు సభికులను ఎంతో ఆకట్టుకున్నాయి. తనికెళ్ళ భరణితో ముఖాముఖి, షాంఘై తెలుగు సంఘం అధ్యక్షులు మాధవరెడ్డి కొలన్ నిర్వహణలో 'చైనాలో తెలుగు' చర్చా వేదిక ఆసక్తికరంగా జరిగాయి. ప్రత్యక్ష సదస్సుకు అనుబంధంగా వంశీ ఇంటర్నేషనల్ అధినేత వంశీ రామరాజు, రాధిక మంగిపూడి సంధానకర్తలుగా



అంతర్జాలంలో నిర్వహించిన జూమ్ వేదికలో పలువురు సాహితీవేత్తలు ఆసక్తికరమైన ప్రసంగాలు చేశారు.

మలేషియా తెలుగు అకాడమీ బృందం ప్రదర్శించిన 'ప్రహ్లాద చరిత్ర" నృత్య నాటిక, హాంకాంగ్‌కు చెందిన నాట్యాచార్యుడు సంజయ్ వడ్లపల్లి ప్రదర్శనలు, షాంఘై కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని 'తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్' అంతర్జాతీయ రికార్డుగా గుర్తించి ప్రశంసాపత్రం అందజేసింది.

సదస్సు విజయవంతానికి షాంఘై తెలుగు సంఘానికి చెందిన మాధవరెడ్డి కోలన్, నాగమల్లికార్జునరావు తోట, మోనికా సుంకర, భవాని వాసిరెడ్డి, వర్ణిక సారేపల్లి, శ్రీహరి రాయి, పల్లవి చొప్పారపులతో పాటు సంఘ కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు విశేష కృషి చేశారు. స్పాన్సర్లకు, అతిథులకు రుచికరమైన విందు భోజనం అందించిన షాంఘైలోని స్థానిక బాలీవుడ్ రెస్టారెంట్ యాజమాన్యానికి నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఇమ్రాన్ ఖాన్‌కు ఊరట

## 'లీవ్ ఇండియా' నోటీసుపై బాంబే హైకోర్టు స్టే

బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ ఖాన్‌కు బాంబే హైకోర్టులో తాత్కాలిక ఉపశమనం లభించింది. ఆయనకు జారీ చేసిన 'లీవ్ ఇండియా' నోటీసుపై కోర్టు స్టే విధించింది. ఈ క్రమంలో తదుపరి విచారణ తేదీ నవంబరు 1 వరకు ఇమ్రాన్‌పై ఎలాంటి చర్యలూ తీసుకోబోమని ప్రభుత్వం హామీ ఇచ్చింది. అక్టోబరు 28లోగా ఇమ్రాన్ ఖాన్ భారత్ విడిచి వెళ్లాలని ఫారెనర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ నోటీసు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నోటీసును బాంబే హైకోర్టులో సవాలు చేయగా ఆయనకు స్వల్ప ఊరట లభించింది.

# మేజర్ ఎంట్రెన్స్ టెస్టుల తేదీలివే: ఎన్టీఏ




మేజర్ ఎంట్రెన్స్ టెస్టుల తేదీలు (ఎగ్జామినేషన్ క్యాలెండర్)ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) సవరించింది. ఈ ఏడాది డిసెంబరు నుంచి వచ్చే ఏడాది ఏప్రిల్ మధ్య జరిగే పరీక్షల కొత్త తేదీలను వెల్లడించింది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ జాతీయ అర్హత పరీక్ష (యూజీసీ నెట్), జాయింట్ సీఎస్ఐఆర్-యూజీసీ నెట్, జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) మెయిన్ 2027, కామన్ యూనివర్సిటీ ఎంట్రెన్స్ టెస్ట్ (క్యూట్) పీజీ 2027 పరీక్షల కొత్త తేదీలను ఎన్టీఏ విడుదల చేసింది. కొత్త షెడ్యూల్ ప్రకారం... యూజీసీ నెట్ 2026 పరీక్షలు డిసెంబరు14 నుంచి 18 వరకు, డిసెంబరు 21న నిర్వహిస్తారు. జాయింట్ సీఎస్ఐఆర్-యూజీసీ నెట్ పరీక్ష లను డిసెంబరు 19, 22, 27 తేదీల్లో నిర్వహించనున్నారు. జేఈఈ మెయిన్ 2027 సెషన్ 1 ఎగ్జామ్ జనవరిలో జరుగుతుంది. మార్చిలో క్యూట్ పీజీ, ఏప్రిల్‌లో జేఈఈ మెయిన్ సెషన్-2 జరుగుతాయి. రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజీ పరీక్ష డిసెంబరు 6న, 'స్వయం' పరీక్షలు డిసెంబరు 8 నుంచి 12 వరకు నిర్వహించనున్నారు. రాష్ట్రీయ మిలిటరీ స్కూల్స్ ఎగ్జామినేషన్ డిసెంబరు 13న జరుగుతుంది. సవరించిన షెడ్యూల్ తాత్కాలికమేనని ఎన్టీఏ తెలిపింది. అడ్మినిస్ట్రేటివ్, అకాడమిక్, లాజిస్టికల్, ఇతర కారణాల వల్ల పరీక్షల తేదీలను మారవచ్చని వెల్లడించింది. ఈ నేపథ్యంలో అభ్యర్థులు అప్‌డేట్ల కోసం ఎన్టీఏ వెబ్‌సైట్ ఞ్ఞ.ఖఎ.ఱఅ చెక్ చేస్తూ ఉండాలని ఎన్టీఏ సూచించింది.

# ఫ్యాషన్ రంగంలోకి రాష్ట్రపతి మాజీ ఏడీసీ రిషబ్

రాష్ట్రపతి 'ఎయిడ్-డీ-క్యాంప్' (ఏడీసీ)గా సేవలందించిన మాజీ మేజర్ రిషబ్ సింగ్ సంబ్యాల్ వ్యక్తిగత కారణాలతో ఇటీవల ఆర్మీని వీడారు. అయినప్పటికీ సోషల్ మీడియాలో ఆయనకున్న క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ఈ క్రమంలోనే రిషబ్ తాజాగా ఫ్యాషన్ రంగంలోకి అడుగుపెట్టారు. ఓ ఫ్యాషన్ దుస్తుల సంస్థకు మోడల్‌గా మారిన ఆయన కంపెనీ ప్రచారంలో నటి అనుష్క సేన్‌తో కలిసి పాల్గొనడం విశేషం. 32 ఏళ్ల రిషబ్ 2014లో నేషనల్ డిఫెన్స్ అకాడమీలో చేరి మిలిటరీ స్టడీస్, డిఫెన్స్ మేనేజ్ మెంట్ అభ్యసించారు. 2021 గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో కెప్టెన్‌గా 'జాట్ రెజిమెంట్' దళానికి ఆయన నాయకత్వం వహించారు. ఆ తర్వాత 2023లో రాష్ట్ర పతి ఏడీసీగా ఎంపికయ్యారు. అప్పటి నుంచి ఆయన కెరీర్ కీలకమలుపు తిరిగింది.రాష్ట్రపతి అధికారిక కార్య క్రమాల్లో తరచూ కనిపించడంతో సామాజిక మాధ్య మాల్లో ఆయనకువిపరీతమైన ఫాలోయింగ్ ఏర్పడింది.



# రాజీవ్ ప్రధాని కావడాన్ని వ్యతిరేకించా

## ఆత్మ కథలో సోనియా గాంధీ

కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తన జీవిత విశేషాలను పుస్తక రూపంలో తీసుకురానున్నారు. ఇప్పటిదాకా తనపై ఎన్నో రకాల కల్పిత కథనాలు, అతిశయోక్తులు ప్రచారంలోకి వచ్చాయని, అందుకే తన కథను వాస్తవాలతో ప్రపంచం ముందుంచేందుకు 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పేరుతో ఆత్మకథ రాసినట్లు ఆమె వెల్లడించారు. ఈ పుస్తకం నవంబరు 10న పాఠకుల ముందుకు రానున్న నేపథ్యంలో.. సోనియా గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. 'నాపై చాలా మంది చాలా రకాలుగా రాశారు. వాటిలో చాలా వరకు సత్యదూరమైనవి లేదా కల్పితమే. అందుకే నా కథను, వాస్తవాలను నా కోణంలో చెప్పాలనిపించింది. ఈ పుస్తకం వస్తే కొందరి అభిప్రాయాలు మారవచ్చు. మరికొందరిలో వ్యతిరేకత రావచ్చు. ప్రజా జీవితంలో ఉన్నప్పుడు ఇవన్నీ సహజమే' అని సోనియా గాంధీ పేర్కొన్నారు. ఇందిరా గాంధీ హత్య తర్వాత రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి పదవిని చేపట్టడాన్ని తాను తీవ్రంగా వ్యతిరేకించినట్టు తెలిపారు. 1965లో ఇంగ్లాండ్‌లోని కేంబ్రిడ్జ్‌లో ఓ చిన్న గ్రీకు రెస్టారెంట్‌లో రాజీవ్ గాంధీతో తన ప్రేమ ఎలా



ప్రారంభమైందనే మధురమైన జ్ఞాపకాలను కూడా ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు. తొలి పరిచయంతోనే రాజీవ్‌తో ప్రేమలో పడ్డానని, ఆ తర్వాత ఇద్దరి మనసులు కలిశాయని తెలిపారు. తామిద్దరం అందమైన జ్ఞాపకాలతో నిండిన ఒక ప్రపంచాన్ని సృష్టించుకున్నామని... నవంబరు 10న ఆ ప్రపంచాన్ని మీతో పంచుకుంటున్నానని సోనియా చెప్పారు.

అంతర్జాతీయ ప్రచురణ సంస్థ 'ఆల్ఫ్రెడ్ ఎ నాఫ్' ఈ పుస్తకాన్ని ప్రపంచవ్యాప్తంగా తీసుకువస్తుండగా, భారతదేశంలో 'హార్పర్ కాలిన్స్ ఇండియా' సంస్థ దీనిని విడుదల చేయనుంది.

# ప్రభుత్వం కళ్లముందే ఇదంతా...

## ఔషధాల ధరలపై 'సుప్రీం' కీలక వ్యాఖ్యలు



ఔషధాల ఎమ్మార్పీకి, రిటైలర్లకు విక్రయించే ధరకు మధ్య ఉన్న భారీ వ్యత్యాసంపై కేంద్రాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. 'మొత్తం వ్యవస్థ ఫార్మాస్యూటికల్ తయారీదారులకు సాయపడేలా ఎందుకు పనిచేస్తోంది?' అని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం నిలదీసింది. అయితే.. ఫార్మా రంగానికి సంబంధించిన మొత్తం వ్యవస్థను నియంత్రించకూడదనేది ప్రభుత్వ విధానమని సర్వోన్నత న్యాయస్థానానికి కేంద్రం తెలిపింది. దేశంలో ఔషధాల ధరలపై దాఖలైన రెండు పిటిషన్లను సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది.

'నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ' పూర్తిగా నిరుపయోగమైన సంస్థగా కనిపిస్తోందని వ్యాఖ్యానించింది. ఎమ్మార్పీకి, రిటైలర్ ధరకు మధ్య ఉన్న భారీ తేడాను ప్రస్తావిస్తూ.. "ప్రభుత్వమే దీనికి అనుమతిస్తోంది. దాని కళ్లముందే ఇదంతా జరుగుతోంది. దీన్ని ఇలాగే అదుపు లేకుండా సాగిపోనివ్వాలా?" అని ప్రశ్నించింది. కేంద్రం తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటీ వాదనలు వినిపిస్తూ.. భారత్లో మందుల ధరలు ప్రపంచంలోనే అత్యంత తక్కువగా ఉన్నాయని కోర్టుకు తెలిపారు. అనంతరం ధర్మాసనం ఈ వ్యవహారంపై తీర్పును రిజర్వ్ చేసింది.

# రూ.30 కోట్ల సైబర్ మోసం పట్టించిన 'కుర్తీ ఆర్డర్'

ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థిని ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసిన 'కుర్తీ' విషయంలో మోసానికి సంబంధించి దర్యాప్తు చేస్తుండగా.. రూ.30 కోట్లకు పైగా సైబర్ నేరం వెలుగులోకి వచ్చింది. దీంతో పోలీసులు అతిపెద్ద సైబర్ నెట్‌వర్క్‌ను ఛేదించగలిగారు. ఉత్తర్‌ప్రదేశకు చెందిన ఫాతిమా ఢిల్లీ యూనివర్సిటీ లో చదువుకుంటోంది. ఇన్స్టాగ్రామ్ రీల్స్ చూస్తున్న సమయంలో ఓ షాపింగ్ ప్రకటనలో చూపించిన కుర్తీని ఆర్డర్ చేసింది. వారి వాట్సాప్ ఖాతాలో పంపిన క్యూఆర్ కోడ్కు మొదట రూ.400 చెల్లిం చింది. అనంతరం పార్సిల్ డెలివరీకి సంబంధించి కాల్ చేసి పాస్‌కోడ్ ఇవ్వమని దుండగులు అడగ డంతో ఫోన్‌కు వచ్చిన కోడ్ చెప్పింది. కుర్తా డెలి వరీ కోసం ప్రాసెసింగ్ ఫీజుచెల్లించాలని.. తర్వాత వాటిని తిరిగి చెల్లిస్తామని నమ్మించి. పలుమార్లు రూ.1,150, రూ.2,000, రూ.2,650, రూ.650 బదిలీ చేసేలా ప్రేరేపించారు. చివరికి పార్సిల్ డెలివరీ కాకపోవడం, డబ్బు రీఫండ్ ఇవ్వకపోవడంతో విద్యార్థిని తాను మోసపోయానని గుర్తించింది. ఈ విషయంపై నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు చేపట్టారు. అనంతరం నార్త్ డిస్ట్రిక్ట్ సైబర్ పోలీస్ స్టేషన్లో ఎఫ్ఆర్ నమోదు చేశారు.

వివిధ క్యూఆర్ కోడ్లకు చెల్లించిన డబ్బు కెనరా బ్యాంక్‌లో లేని ఓ ఖాతాకు చేరినట్లు అధికారులు దర్యాప్తులో గుర్తించారు. దాంతో సంబంధం ఉన్న నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడు ఇచ్చిన సమాచారంతో మరో ఐదుగురిని అరెస్టు చేశారు. వీరిపై వివిధ రాష్ట్రాల్లో 27 సైబర్ మోసాల ఫిర్యాదులు ఉన్నట్లు తెలిపారు. నకిలీ సంస్థలు, వ్యక్తుల పేర్లతో తెరిచిన 25 బ్యాంకు ఖాతాల ద్వారా నిందితులు రూ.30కోట్ల సొమ్మును మళ్లించినట్లు పేర్కొన్నారు. ఈ మొత్తాన్ని సైబర్ నేరాల ద్వారా దోచుకున్నట్లు తేలడంతో దర్యాప్తు చేపట్టారు.



# 'స్టార్ గేట్' డ్రోన్లు... వచ్చేశాయ్!

## క్షతగాత్రులైన సైనికులను కాపాడేందుకు...



యుద్ధం జరుగుతున్న సమయంలో శత్రువులను మట్టుబెట్టడం ఎంత అవసరమో.. మన సైనికులను కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యం. ఓ వైపు దాడులను ఎదుర్కొంటూ మరోవైపు గాయపడిన తోటి సైనికులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం కష్టతరమైన విషయం. ఈ సమస్యను నివారించడానికి ఉక్రెయిన్... ప్రపంచంలోనే తొలిసారిగా ప్రత్యేక వైమానిక రెస్క్యూ డ్రోన్లు రూపొందించింది. యుద్ధ భూమిలో గాయపడిన సైనికులను గుర్తించి, వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేలా వీటిని తయారు చేసింది. అవే 'స్టార్‌గేట్' డ్రోన్లు.

ఉక్రెయిన్‌కు చెందిన టెక్నాలజీ కంపెనీ స్కైఫాల్.. ఫ్రంట్‌లైన్ సైనిక దళాలు, ఇతర టెక్ కంపెనీల భాగస్వామ్యంతో ఈ రెస్క్యూ డ్రోన్లను అభివృద్ధి చేసింది. రష్యా ఎలక్ట్రానిక్ యుద్ధ వ్యవస్థలను ఎదుర్కోవడానికి వీలుగా దీనికి సిగ్నల్ జామర్లు, స్వయంప్రతిపత్తి గల నావిగేషన్ అమర్చారు. ఈ డ్రోన్ల కోసం పైలట్లు, డిప్లాయ్‌మెంట్ నిపుణులను అందిస్తూ ఒక ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని స్కైఫాల్ యోచిస్తోంది. మానవులను గాల్లో మోసుకువెళ్లే విధంగా ఈ డ్రోన్లకు నాలుగు క్వాడ్కాప్టర్లు, ఆరు మోటార్లు (హెక్సాకాప్టర్లు) అమర్చారు.

### 150కిలోల బరువు మోసేలా...

ఇవి 70 నుంచి 150 కిలోల బరువు మోయగలవు. భారీగా యుద్ధ సామగ్రిని ధరించి, అపస్మారక స్థితిలో ఉన్న సైనికుడిని ఎత్తే విధంగా చిన్నపాటి స్ట్రెచర్ రూపొందించారు. వీటిలో ఉన్న డ్యూయల్-ఛానల్ జామ్- రెసిస్టెంట్ కమ్యూనికేషన్స్ ద్వారా డ్రోన్లు బహుళ-అంచెల కమ్యూనికేషన్ వ్యవస్థను ఉపయోగిస్తాయి. సాధారణంగా వీటి బ్యాండ్విడ్త్ స్టార్‌లింక్ శాటిలైట్ కనెక్టివిటీపై ఆధారపడి ఉంటుంది. అయితే రష్యన్ టెక్నాలజీ నుంచి ఎదుర్కొనేందుకు సమస్యలు ఏర్పడినప్పుడు.. వాటిని ఎదుర్కొనేందుకు సొంత సెకండరీ బ్యాకప్ ఛానల్ (ఎల్-లింక్) కూడా ఉంటుంది.

### స్వయం ప్రతిపత్తి గల ఏఐ వ్యవస్థ..

ఒకవేళ పైలట్, డ్రోన్‌కి మధ్య ఉన్న రేడియో లింక్‌ను శత్రువులు పూర్తిగా తెంచేస్తే.. డ్రోన్లో అమర్చిన స్వయంప్రతిపత్తి గల ఏఐ వ్యవస్థ రంగంలోకి దిగుతుంది. సైనికులు ఉన్న భూభాగాలను స్వయంగా అంచనా వేస్తూ.. జీపీఎస్ లేకుండానే స్వదేశీ సైనిక స్థావరాలకు చేరుకుంటుంది. పగలు, రాత్రి తేడా లేకుండా అన్ని కఠిన వాతావరణ పరిస్థితులను తట్టుకుని సైనికులను గుర్తించేలా అధునాతన థర్మల్-ఇమేజింగ్ కెమెరాలు పొందుపరిచారు. శత్రువుల డ్రోన్లు, ఆయుధాలను సమర్థంగా ఎదుర్కోవడానికి వీలుగా ఎలక్ట్రానిక్ షీల్డ్‌తో గాలిలోనే భౌతిక కౌంటర్-డ్రోన్ వలలను మోహరించేలా వీటిని రూపొందించారు. అధికారికంగా వీటిని సైన్యంలోకి తీసుకురావడానికి ముందు పలు తుది పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.

# అమెరికా భారీ సైనిక ప్రణాళిక

## భారీ యుద్ధం వచ్చినా 90 రోజులు పనిచేసేలా..



ప్రపంచవ్యాప్తంగా యుద్ధ భయాలు, భద్రతాపరమైన సవాళ్లు పెరుగుతున్న నేపథ్యంలో అమెరికా కీలక రక్షణ ప్రణాళికను సిద్ధం చేస్తోంది. భారీ యుద్ధం సంభవించి దేశంలోని సాధారణ విద్యుత్, నీటి సరఫరా, ఇంధన వ్యవస్థలు దెబ్బతిన్నా... తమ సైనిక స్థావరాలు కనీసం 90 రోజులపాటు స్వతంత్రంగా పనిచేసేలా ఏర్పాట్లు చేయాలని అమెరికా రక్షణ శాఖ భావిస్తోంది. ఈ ప్రణాళికకు ఫోర్ట్రెస్ అని పేరు పెట్టింది.

పౌర మౌలిక సదుపాయాలపై ఆధారపడి సైనిక స్థావరాల కార్యకలాపాలు సాగకుండా, స్వతంత్రంగా పనిచేసేలా ఏర్పాట్లు చేయడమే ఈ ఫోర్ట్రెస్ ప్రణాళిక లక్ష్యం. సైనిక స్థావరాల్లో కమ్యూనికేషన్ వ్యవస్థలు, ఆయుధాల నిర్వహణ, రవాణా, సైనికుల అవసరాలు, ఇతర కీలక కార్యకలాపాలు నిరంతరాయంగా సాగాలంటే విద్యుత్ ఎంతో అవసరం. అయితే భారీ యుద్ధం జరిగితే విద్యుత్ సరఫరా వ్యవస్థలు, రవాణా మార్గాలు, సరఫరా గొలుసులు దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. ఈ పరిస్థితుల్లో బయటి నుంచి విద్యుత్, నీరు, ఇంధనం అందకపోయినా స్థావరాలు పనిచేసేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని అమెరికా రక్షణ శాఖ ప్రణాళిక రూపొందిస్తోంది.

ఫోర్ట్రెస్ ప్రణాళికలో భాగంగా పోర్టబుల్ అణు రియాక్టర్లు, భారీ బ్యాటరీ నిల్వ వ్యవస్థలు, మైక్రోగ్రిడ్లను ఉపయోగించనున్నారు. మైక్రోగ్రిడ్లు అంటే ప్రధాన విద్యుత్ గ్రిడ్‌తో సంబంధం తెగిపోయినా స్వతంత్రంగా విద్యుత్ సరఫరా చేయగల చిన్న విద్యుత్ వ్యవస్థలు. బయటి విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సందర్భాల్లోనూ వీటి ద్వారా సైనిక స్థావరాలకు విద్యుత్తును అందించవచ్చు. కనీసం 90 రోజులకు సరిపడా నీరు, ఇంధనం, సమాచార వ్యవస్థలను అందుబాటులో ఉంచేలా ఏర్పాట్లు చేయనున్నారు.

కొన్ని కర్మాగారాలను రక్షణ రంగానికి అవసరమైన ఉత్పత్తుల తయారీకి కేటాయించాలని భావిస్తున్నారు. యుద్ధ సమయంలో ఆయుధాలు, సైనిక పరికరాలు, ఇతర కీలక సామగ్రి సరఫరా కొనసాగించేందుకు వీటిని ఉపయోగించుకోవాలని భావిస్తున్నారు. అయితే ఈ ఫోర్ట్రెస్ ప్రణాళికకు సంబంధించిన పూర్తి అమలు వివరాలు, ఖర్చు, ప్రతి స్థావరంలో ఏర్పాట్లపై పూర్తి సమాచారం బయటకు రావాల్సి ఉంది.

# జెన్ జీ దెబ్బకు కూలిన మరో సర్కార్

## సెర్బియాలో దేశాధ్యక్షుడు అలెగ్జాండర్ వూసిచ్ ఓటమిపాలు



బెల్‌గ్రేడ్: విద్యార్థి ఉద్యమానికి మరో ప్రభుత్వం కుప్పకూలింది. సెర్బియాలో జరిగిన తాజా పార్లమెంటరీ ఎన్నికల్లో సంచలన రాజకీయ మార్పు చోటుచేసుకుంది. దేశాధ్యక్షుడు, రైట్ వింగ్ నేత అలెగ్జాండర్ వూసిచ్ తన ఓటమిని అంగీకరించడంతో విద్యార్థి నాయకత్వంలోని 'స్టూడెంట్ లిస్ట్' ఉద్యమం విజయం సాధించింది. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే రాజధాని బెల్గ్రేడ్‌తో పాటు పలు నగరాల్లో వేలాది యువత, విద్యార్థులు రోడ్లపైకి వచ్చి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. కార్లపై తిరుగుతూ గట్టిగా హారన్లు కొడుతూ, పాటలు పాడుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో స్టూడెంట్ లిస్ట్ సుమారు 2.2 మిలియన్ల ఓట్లను (52శాతం ఓటు షేరింగ్) సాధించింది. పార్లమెంట్‌లో 135 నుంచి 140 సీట్లను కైవసం చేసుకుని, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. అలెగ్జాండర్ వూసిచ్‌కు చెందిన సెర్బియన్ ప్రోగ్రెసివ్ పార్టీ (ఎస్ఎన్ఎస్) సుమారు 1.7 మిలియన్ల ఓట్లను (32.3 శాతం) మాత్రమే సాధించి దాదాపు 105 సీట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఎన్నికల ఫలితాల అనంతరం వూసిచ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు నిర్వహించిన సర్వేలను నమ్ముకుని, తాము ఓడిపోయామని బహిరంగంగా అంగీకరించారు.

ఈ ఎన్నికల్లో విజయం సాధించిన స్టూడెంట్ లిస్ట్‌కు యూరోపియన్ కమిషన్ అధ్యక్షుడు ఉర్సులా అభినందనలు తెలిపారు. మరోవైపు సంబరాల సమయంలో సెంట్రల్ బెల్‌గ్రేడ్‌లోని వూసిచ్ అనుచరులు గతంలో ఏర్పాటు చేసిన టెంట్లు, ఫెన్సింగ్‌లను ఆందోళనకారులు తొలగించి నిరసన తెలిపారు. కొన్నిచోట్ల యువకులు పోలీసు వాహనాలపై రాళ్లు రువ్వడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఏదేమైనా అవినీతికి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం స్టూడెంట్ లిస్ట్ సాధించిన ఈ విజయం సెర్బియా రాజకీయాల్లో మైలురాయిగా నిలిచింది.



# బ్రిటన్‌లో కార్ రేస్

## ఇద్దరు భారత సంతతి వ్యక్తులకు 28 ఏళ్ల జైలు శిక్ష

లండన్: బ్రిటన్‌లో కార్ రేస్‌లో పాల్గొని తల్లీకూతుళ్ల మృతికి కారణమైన ఇద్దరు భారతీయ సంతతి వ్యక్తులకు జైలు శిక్ష పడింది. ఆ ఇద్దరికీ కలిపి 28 ఏళ్ల శిక్ష విధించారు. 2023 జనవరిలో రోడ్డు ప్రమాద ఘటన జరిగింది. ఈ కేసులో జాస్‌కమల్ రియాత్, హర్దీప్ బాచూకు జైలు శిక్ష పడింది. రియాత్ వయసు 37 ఏళ్లు, హర్దీప్ వయసు 29. బాచూకు చెందిన ఆడీ టీటీ ఆర్ఎస్ కారు ఢీకొనడంతో స్కూల్‌కు వెళ్తున్న తల్లీకూతుళ్లు మృతిచెందారు. బాచూతో కలిసి రియాత్ కారు రేసులో పాల్గొన్నట్లు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా తెలిసింది. రియాత్ బీఎండబ్ల్యూ ఎం135ఐ కారులో రేస్ చేశాడు. నేరాన్ని అంగీకరించిన బాచూకు 12 ఏళ్ల జైలు శిక్ష పడింది. కానీ తన తప్పు లేదని వాదించిన రియాత్‌కు 16 ఏళ్ల శిక్ష విధించారు. ఇద్దరికీ ఆరేళ్ల పాటు డ్రైవింగ్ నిషేధించారు. రోడ్డు అనేది రేస్ ట్రాక్ కాదు అని, ప్రజా రవాణా రోడ్డుపై శక్తివంతమైన కార్లను పరీక్షించడం సరికాదు అని జడ్జీ రే సింగ్ తన తీర్పు సమయంలో పేర్కొన్నారు. పోటీపడి అతివేగంగా వాహనాన్ని నడపడం వల్ల ప్రాణ నష్టం జరిగినట్లు జడ్జీ తెలిపారు.

అయితే రేస్ జరగడానికి ముందు ఇద్దరికీ పరిచయం లేదని, ఓ ట్రాఫిక్ లైట్ దగ్గర ఆగిన సమయంలో కార్లు పక్కపక్కనే ఆగడం వల్ల ఇద్దరూ పరిచయం చేసుకున్నారని, ఇక వాళ్ల కార్ల సత్తాను పరీక్షించుకునేందుకు రోడ్డు రేస్ చేశారని విచారణలో తేల్చారు. బాచూ డాష్‌కామ్ ఫుటేజ్, రియాత్ ఫోన్ ఆధారంగా కూడా ఈ కన్వర్జేషన్ చేశారు.

# దాడులు ఆపండి...

# రూ.9,500 కోట్లు తీసుకోండి

## హూతీలకు సౌదీ యువరాజు భారీ బంపర్ ఆఫర్



సౌదీ అరేబియా, హూతీల తిరుగుబాటుదారుల దాడులతో పశ్చిమాసియాలో ఘర్షణలు తీవ్రస్థాయికి చేరాయి. సౌదీలోని మౌలిక సదుపాయాలు, చమురు క్షేత్రాలను హూతీలు డ్రోన్లు, క్షిపణులతో టార్గెట్ చేస్తుండటంతో సంపన్న దేశం తీవ్ర ఆర్థిక, ప్రాణ నష్టా లను చవి చూస్తోంది. హర్ముజ్ జలసంధిలో ట్యాంకర్ల పై ఇరాన్ చేస్తున్న దాడులతో గల్ఫ్ దేశాల నుంచి చమురు ఎగుమతులకు కూడా అంతరాయం కలుగు తోంది. దేశంలోని విమానాశ్రయాలు, చమురు కేంద్రా లపై దాడులు మరింత తీవ్రమవుతున్న నేపథ్యంలో యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ ఎట్టకేలకు హూతీ లతో రాజీకొచ్చారు. కాల్పుల విరమణ కోసం ఇరాన్ మధ్యవర్తిత్వంతో తిరుగుబాటు దారులకు ఓ ఆఫర్ ఇచ్చారు. హూతీలు తమ దేశంపై దాడులను పూర్తిగా ఆపితే 1బిలియన్ డాలర్లు(దాదాపు రూ.9,500 కోట్లు) ఇస్తామని సౌదీ యువరాజు ఒప్పందం కుదుర్చు కున్నారు. ఈ మొత్తాన్ని ఇరాన్ ద్వారానే హూతీలకు అందించే అవకాశం ఉంది. ఈ మేరకు ఇజ్రాయెల్ మీడియాలో కథనాలు వెలు వడ్డాయి. ఈ ఒప్పందం కోసమే ఇటీవల సౌదీ రక్షణ మంత్రి ప్రిన్స్ ఖలీద్ బిన్ సల్మాన్ టెహ్రాన్‌కు వెళ్లినట్టు సమాచారం. ఆయన వచ్చి న సైనిక రవాణా విమానంలోనే హూతీలకు ఇవ్వదలి చిన మొత్తం డబ్బును తీసు కొచ్చినట్టు తెలుస్తోంది. ఈ విషయాన్ని సౌదీ అధికారులు ధ్రువీకరించాల్సి ఉంది. ఇరాన్ మధ్యవర్తిత్వంతో జరి గిన శాంతి చర్చల్లో టర్కీ ఇంటెలిజెన్స్ చీఫ్, పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్, ఇరాన్ అధ్యక్షు డు పెజెష్కియాన్, ఐఆర్జీసీ సీనియర్ అధికారులు పాల్గొన్నట్లు తెలిసింది. గతంలో హూతీలు యెమెన్ సర్కారుతో పోరాడుతున్న సందర్భంలో వ్యతిరేకంగా సౌదీ అరేబియా ప్రత్యక్షంగా రంగంలోకి దిగింది. ఇక అప్పటి నుంచి వీరి మధ్య ప్రత్యక్ష పోరుజరుగుతోంది. ఈక్రమంలోనే సౌదీవారితో ఒప్పందం కుదుర్చుకోవడానికి ముందుకు వచ్చింది.

స్పోర్ట్స్
చైతన్యరథం

# అభి'షేక్' చేశాడు

## మూడో టీ20లో న్యూజిలాండ్‌పై ఇండియా విజయం



వెల్లింగ్టన్: న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో ఇండియా 6 వికెట్ల తేడాతో నెగ్గింది. కివీస్ విసిరిన 199 పరుగుల లక్ష్యాన్ని కేవలం 13.2 ఓవర్లలో అందుకుంది. దీంతో 5 మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 3-0 ఆధిక్యాన్ని సాధించి సిరీస్‌ను వశం చేసుకుంది. ఓపెనర్ అభిషేక్ శర్మ సూపర్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. ఫోర్లు, సిక్సర్లతో చెలరేగిన అతను కేవలం 35 బంతుల్లో సెంచరీ కొట్టాడు. అభిషేక్ 38బంతుల్లో 113 రన్స్ చేసి ఔటయ్యాడు. ఛేజింగ్‌లో ఇండియన్ ఓపెనర్లు చెలరేగిపోయారు. వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ ఇద్దరూ తొలి వికెట్‌కు రికార్డు భాగస్వామ్యం నెలకొల్పారు. ఆ ఇద్దరూ తొలి వికెట్‌కు 133 రన్స్ జోడించారు. వైభవ్ 45 రన్స్ చేసి ఔటయ్యాడు. అయితే పవర్ ప్లేలో ఇండియా కొత్త రికార్డు క్రియేట్ చేసింది. 6 ఓవర్లలోనే భారత ఓపెనర్లు 118 రన్స్ చేశారు. కివీస్ బౌలర్లు ఏ దశలోనూ తమ ప్రభావాన్ని చూపలేకపోయారు. అభిషేక్, వైభవ్ ఆడుతున్న తీరు.. కివీస్ బౌలర్లలో దడపుట్టించింది. ఇండియా కేవలం 4 వికెట్లు కోల్పోయి టార్గెట్ చేరుకుంది. కివీస్ బౌలర్లలో జేమీసన్ రెండు వికెట్లు తీసుకున్నాడు.

తొలుత ఫస్ట్ బ్యాటింగ్ చేసిన కివీస్ నిర్ణీత ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 198 రన్స్ చేసింది. డారెల్ మిచెల్ దాషింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. అతను 52 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్లతో 89రన్స్ చేశాడు. కివీస్ ఇన్నింగ్స్‌లో ఫిన్ అలెన్ 40, గ్లెన్ ఫిలిప్స్ 17, బెవాన్ జాకబ్స్ 39 రన్స్ చేశారు. జాకబ్స్ 23 బంతుల్లో 4 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 39 రన్స్ చేశాడు. నాలుగో వికెట్‌కు జాకబ్స్, మిచెల్ అజేయంగా 75 రన్స్ జోడించారు. ఆ ఇద్దరూ నాటౌట్‌గా నిలిచారు. భారత బౌలర్లలో నితీశ్, అక్షర్, అర్షదీప్ చెరో వికెట్ తీసుకున్నారు.

## హ్యారీ కేన్‌ను వరించిన 'బాలెన్ డి ఓర్' పురస్కారం

ఫుట్‌బాల్ ప్రపంచంలో అత్యంత ప్రతిష్ఠాత్మక పురస్కారమైన 'బాలన్ డి ఓర్-2026'ను ఇంగ్లండ్ కెప్టెన్, బేయర్న్ మ్యూనిచ్ స్టార్ స్ట్రైకర్ హ్యారీ కేన్ సొంతం చేసుకున్నాడు. ఫ్రాన్స్ స్టార్ కిలియన్ ఎంబాపె, స్పెయిన్ యువ సంచలనం లామిన్ యమాల్ నుంచి గట్టి పోటీ ఎదురైనా.. చివరకు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు హ్యారీ కేన్‌ను వరించింది. దీంతో 2001లో మైఖేల్ ఓవెన్ తర్వాత పురుషుల 'బాలన్ డి ఓర్' గెలిచిన తొలి ఇంగ్లండ్ ఆటగాడిగా కేన్ చరిత్ర సృష్టించాడు. దీంతోపాటు పురుషుల విభాగంలో స్ట్రైకర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును కూడా కేన్ గెలుచుకోవడం విశేషం. 2025-26 సీజన్‌లో కేన్ అసాధారణ ప్రదర్శన కనబరిచాడు. క్లబ్, దేశం తరపున కలిపి 65 మ్యాచ్‌ల్లో 73 గోల్స్ సాధించి తన కెరీర్‌లోనే అత్యుత్తమ సీజన్ నమోదు చేశాడు. యూరప్ దేశవాళీ లీగ్‌ల్లో అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా యూరోపియన్ 'గోల్డెన్ షూ'కూడా అందుకున్నాడు. బాలన్ డి ఓర్ పురస్కారాన్ని గెలుచుకున్న ఐదో ఇంగ్లండ్ ఆటగాడిగా కేన్ నిలిచాడు. ఇంతకు ముందు సర్ స్టాన్లీ మాథ్యూస్, సర్ బాబీ చార్ల్టన్, కెవిన్ కీగన్, మైఖేల్ ఓవెన్ ఈ ఘనత సాధించారు.

**మహిళల విభాగంలో..**

మహిళల విభాగంలో స్పెయిన్ స్టార్



అలెక్సియా పుటెల్లాస్ మూడోసారి 'బాలన్ డి ఓర్' అవార్డు అందుకుంది. గతంలో 2021, 2022ల్లో ఈ పురస్కారాన్ని గెలుచుకున్న ఆమె.. 2023, 2024లో ఐతానా బొన్మతికి దక్కిన అవార్డును తిరిగి సొంతం చేసుకుంది. 2025-26 సీజన్‌లో బార్సిలోనా తరపున 43 మ్యాచ్‌లు ఆడి 20 గోల్స్ చేసిన పుటెల్లాస్.. జట్టుకు నాలుగు ట్రోఫీలు అందించడంలో కీలక పాత్ర పోషించింది. లిగా ఎఫ్, కోపా డి లా రీనా, స్పానిష్ సూపర్‌కప్, ఛాంపియన్స్ లీగ్ టైటిళ్లను బార్సిలోనా గెలుచుకుంది. ఆ తర్వాత ఆమె లండన్ సిటీ లయనెస్ జట్టులో చేరింది.

**ఈ విజయానికి అర్హుడివి**

**హ్యారీ కేన్‌కు కోహ్లీ స్పెషల్ విషెస్**

ఫుట్‌బాల్ ప్రపంచంలో అత్యంత ప్రతిష్ఠాత్మక 'బాలెన్ డి ఓర్' పురస్కారాన్ని గెలుచుకున్న ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ కేన్‌కు భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అభినందనలు తెలిపాడు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా స్పెషల్ పోస్ట్ పెట్టాడు. ఎన్నో ఏళ్ల కష్టానికి, పట్టుదలకు, నిలకడైన ప్రదర్శనకు తగిన గుర్తింపు లభించిందంటూ కేన్‌పై ప్రశంసలు కురిపించాడు. 'హ్యారీ.. మై డియర్ ఫ్రెండ్! బాలన్ డి ఓర్ పురస్కారం అందుకోవడానికి నువ్వు అర్హుడివి. ఆటలో చూపించిన పట్టుదల, కష్టం, నిజాయితీ... ఇవన్నీ నిన్ను ఈ స్థాయికి తీసుకొచ్చాయి. నీ విజయం చూసి నాకు చాలా సంతోషంగా ఉంది. దేవుడు నిన్ను, నీ కుటుంబాన్ని చల్లగా చూడాలి. నీ కుటుంబ సభ్యులంతా నిన్ను చూసి ఎంతో గర్వపడుతూ ఉంటారు. నువ్వు కూడా నీ ప్రయాణం పట్ల గర్వపడాలి. శుభాకాంక్షలు మిత్రమా!' అని కోహ్లీ 'ఎక్స్'లో పేర్కొన్నాడు.

## 34 బంతుల్లోనా... నావల్ల కాదు

### అభిషేక్ శర్మపై యువరాజ్ సింగ్ ప్రశంసల జల్లు

న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ (113) రికార్డుల మోత మోగించాడు. ఆరంభం నుంచే సిక్సర్లతో చెలరేగిన అతడు కేవలం 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ, 35 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ



ఇన్నింగ్స్‌లో మొత్తం 9 ఫోర్లు, 11 సిక్సర్లు బాదడం విశేషం. శిష్యుడి ఈ విధ్వంసకర ఇన్నింగ్స్‌పై భారత మాజీ ఆల్‌రౌండర్, ఆయన గురువు యువరాజ్ సింగ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "30 లేదా 34 బంతుల్లో 100 పరుగులు చేయడం నా వల్ల కాదు. అభిషేక్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. వైభవ్ సూర్యవంశీ కూడా అద్భుతంగా రాణించాడు. వీరిద్దరి జోడీ ప్రత్యర్థులకు ప్రమాదకరంగా మారింది. సంజూ శాంసన్ బాధ్యతాయుతంగా ఆడటం, బౌలర్లు కట్టడి చేయడంతో సిరీస్‌ను ఘనంగా గెలుచుకున్నాం. అభినందనలు టీమిండియా" అని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.

**యువీ రికార్డుపై అభిషేక్ స్పందన**

అంతర్జాతీయ టీ20ల్లో యువరాజ్ సింగ్ 12 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసి రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. బీసీసీఐ పూర్తి సభ్య దేశాల్లో ఇదే ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ కాగా ఆ రికార్డును ఇప్పటికీ ఎవరూ బ్రేక్ చేయలేకపోతున్నారని మ్యాచ్ సమయంలో యువీ గుర్తు చేశారు. దీనిపై మ్యాచ్ అనంతరం అభిషేక్ స్పందిస్తూ.. "నేను ఎప్పుడూ చెబుతుంటాను, మైదానంలోకి వెళ్లి అలా బ్యాటింగ్ చేయడం అంత ఈజీ కాదు. కేవలం 12 బంతుల్లో 50 పరుగులు చేయడం సులభం కాదు, అది అప్పుడప్పుడు మాత్రమే జరుగుతుంది. జట్టును గెలిపించాలన్న లక్ష్యంతోనే మేము బరిలోకి దిగుతాం" అని పేర్కొన్నాడు.



## అర్ష్‌దీప్ సింగ్ అరుదైన రికార్డు

### టీ20ల్లో 150 వికెట్లకు ఒక్క అడుగు దూరంలో

వెల్లింగ్టన్ వేదికగా న్యూజిలాండ్, భారత్ మధ్య జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో టీమిండియా బౌలర్ అర్షదీప్ సింగ్ అరుదైన రికార్డుసాధించాడు. న్యూజిలాండ్ బ్యాటర్ టిమ్ సీఫెర్ట్‌ను ఔట్ చేయడం ద్వారా అర్షదీప్ తన ఖాతాలో 149వ వికెట్ వేసుకున్నాడు. తద్వారా టీ20 క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన మూడో పేసర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో బహ్రెయిన్‌కు చెందిన రిజ్వాన్ బట్ (148)ను అర్షదీప్ అధిగమించాడు. న్యూజిలాండ్ స్టార్ బౌలర్ టిమ్ సౌథీ 160 వికెట్లతో తొలి స్థానంలో ఉన్నాడు. బంగ్లాదేశ్ బౌలర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్ 163 వికెట్లతో రెండో స్థానంలో, ఐర్లాండ్ బౌలర్ మార్క్ అడైర్ 142 వికెట్లు ఐదో స్థానంలో ఉన్నారు. ఎడమచేతి వాటం పేసర్ అయిన అర్షదీప్ అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో ఇంకొక వికెట్ సాధిస్తే.. మరో అరుదైన ఘనత సాధిస్తాడు. 150 వికెట్ల మైలురాయిని తాకిన తొలి భారత బౌలర్‌గా రికార్డు సృష్టిస్తాడు.

## ఓం నమః శివాయ

### సెంచరీ తర్వాత అభిషేక్ శర్మ ధ్యానం.. వీడియో వైరల్



న్యూజిలాండ్‌పై మూడో టీ20లో అభిషేక్ శర్మ 38 బంతుల్లో 9 ఫోర్లు, 11 సిక్స్‌ల సాయంతో 113 పరుగులు చేసి ఔరా అనిపించాడు. సెంచరీ మార్క్ అందుకున్న అనంతరం అతడు మైదానంలో కూర్చొని ధ్యాన ముద్ర వేశాడు. పద్మాసనంలో ధ్యానంచేస్తూ..'ఓం నమఃశివాయ' మంత్రాన్ని జపించాడు. ఈ అరుదైన దృశ్యానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సాధారణంగా అభిషేక్‌శర్మ సెంచరీ, హాఫ్ సెంచరీ సాధించినప్పుడు విక్టరీ మార్క్ లేదా ఎల్ సంకేతం చూపిస్తాడు. ఈసారి అందుకు భిన్నంగా ధ్యానం చేస్తూ క్రికెట్ ప్రియులను ఆకర్షించాడు.సునామీ ఇన్నింగ్స్ ఆడిన అభిషేక్‌శర్మపై క్రీడాభిమానులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

## యువ క్రికెటర్ కల నెరవేర్చిన విరాట్ కోహ్లీ



భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ముఖ్యంగా యువ క్రికెటర్లకు అతడు స్ఫూర్తి.అంతర్జాతీయ క్రికెట్‌లో అతడి అద్భుతమైన రికార్డులు, నిలకడైన బ్యాటింగ్, మైదానంలో పోరాట పటిమ ఎంతో మందిని క్రికెట్ వైపు ఆకర్షించాయి. కోహ్లీ మైదానంలోకి అడుగు పెట్టినా, ప్రాక్టీస్ కోసం నెట్స్‌కు వచ్చినా అభిమానుల్లో ప్రత్యేక ఉత్సాహం కనిపిస్తుంది. అతడిని ఒక్కసారైనా చూడాలని, అతడితో మాట్లాడాలని, ఆటోగ్రాఫ్ తీసుకోవాలని యువ ఆటగాళ్లు ఆశపడుతుంటారు. తాజాగా కోహ్లీ ఓ యువ క్రికెటర్ కల నెరవేర్చాడు. న్యూజిలాండ్‌తో నవంబరు 4 నుంచి ప్రారంభం కానున్న ఐదు వన్డేల సిరీస్ కోసం కోహ్లీ సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ముంబైలో ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. అక్కడే నెట్ బౌలర్‌గా ఉన్న ఓ యువ క్రికెటర్‌కు కోహ్లీని కలిసే అవకాశం వచ్చింది. తన అభిమాన క్రికెటర్‌ను దగ్గర నుంచి చూసిన ఆ యువ ఆటగాడి ఆనందానికి అవధులే లేవు. కోహ్లీ కోసం సమయం కేటాయించి.. భారత జెర్సీపై ఆటోగ్రాఫ్ చేసి అతడికి ఇచ్చాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

చైతన్య రథం
సినిమా
బుధవారం 28 అక్టోబరు 2026 X

# ముందు విమర్శిస్తారు... తర్వాత క్షమాపణ చెప్తారు

## 'రామాయణ' పాటలపై రెహమాన్



నితేశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కిన మోస్ట్ అంటెసిపేటెడ్ ప్రాజెక్ట్ 'రామాయణ' (=ఝఖుఝఖు). ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. అయితే ఈ చిత్రంలోని పాటలపై వస్తున్న విమర్శలపై తాజాగా రెహమాన్ ఓ ఇంటర్వ్యూలో స్పందించాడు. మొదట్లో ఈ సినిమాలోని పాటలను తప్పుబట్టిన వారే ఆ తర్వాత తమ అభిప్రాయాన్ని మార్చుకుని క్షమాపణలు చెబుతున్నారని రెహమాన్ పేర్కొన్నారు. ట్రోల్స్, విమర్శలను తాను పెద్దగా పట్టించుకోనని, కేవలం తన పనిని వంద శాతం నిజాయితీగా చేయడంపైనే పూర్తి దృష్టి పెడతానని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సినిమాకు సంగీతం అందించే క్రమంలో పడే శ్రమను ఆయన పంచుకున్నారు. ట్యూన్స్‌లో పదేపదే మార్పులు చేస్తూ ఎంతో కష్టపడతామని, అన్నీ పూర్తయ్యేసరికి బయట వచ్చే కామెంట్లను పట్టించుకునే శక్తి కూడా ఉండదని చెప్పారు. ఒక పాటను ఎన్నోసార్లు కూలంకషంగా పరిశీలించి సంతృప్తి చెందిన తర్వాతే తుది రూపం ఇస్తామని తెలిపారు. తన కుమారుడు చెప్పిన మాటను గుర్తుచేసుకుంటూ.. నిన్న విమర్శించిన వాళ్లే..ఈ రోజు క్షమాపణలు చెప్తారని నాకొడుకు నాతో అంటుంటాడు. నేను మాత్రం నా పనిని నిజాయితీగా చేశాను. ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారనే నమ్మకం ఉంది అని రెహమాన్ ధీమా వ్యక్తం చేశారు. ఈ భారీ బడ్జెట్ 'రామాయణ' తొలి భాగం నవంబరు 5న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# 'వారణాసి'లో తండ్రీకొడుకుల ఎమోషన్స్

## రాజమౌళి ఆసక్తికర వ్యాఖ్యలు!



దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి, సూపర్‌స్టార్ మహేష్‌బాబు కలయికలో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'వారణాసి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంబంధించి రాజమౌళి తాజాగా పంచుకున్న విషయాలు ఆసక్తి పెంచుతున్నాయి. మహేష్‌బాబు 'రుద్ర'గా, ప్రియాంక చోప్రా 'మందాకిని'గా, పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ'గా కనిపించనున్నారు.

బ్రెజిల్ పర్యటన సందర్భంగా ఓ ప్రముఖ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాజమౌళి 'వారణాసి' కథాంశం గురించి ఆసక్తికరమైన వివరాలు వెల్లడించారు. ఈ సినిమా కేవలం కాలంలో వెనక్కి వెళ్లే కథ మాత్రమే కాదని... విభిన్న ప్రపంచాలు, కాలమానాల మధ్య సాగే సాహసయాత్రగా ఉంటుందని వివరించారు. అంటార్కిటికాలోని మంచుకొండల నుంచి ఆఫ్రికా అడవుల వరకు, పవిత్ర నగరమైన వారణాసి నేపథ్యంలో సాగే కథ ప్రేక్షకులకు కొత్త అనుభూతి అందించనుంది. ఇందులో పురాణాలకు సంబంధించిన అంశాలు, భారీ ఆకారాల్లో ఉండే వింత జీవులు, అద్భుతమైన దృశ్యాలు కథలో భాగం కానున్నట్లు కథనాలు పేర్కొంటున్నాయి.

'వారణాసి'లో భారీ యాక్షన్ సన్నివేశాలు, అత్యాధునిక విజువల్స్ ఉన్నప్పటికీ.. కథకు అసలైన బలం కుటుంబ భావోద్వేగాలేనని రాజమౌళి చెప్పుకొచ్చారు. ముఖ్యంగా తండ్రీ కొడుకుల మధ్య ఉండే అనుబంధం, స్వచ్ఛమైన ప్రేమ ఈ కథను ముందుకు నడిపించే ప్రధాన అంశాలుగా నిలుస్తాయని ఆయన వెల్లడించారు. సినిమా ప్రపంచాన్ని మాటల్లో పూర్తిగా వివరించడం సాధ్యం కాదనే ఉద్దేశంతోనే ప్రత్యేక దృశ్యాల ద్వారా ప్రేక్షకులకు ఆ ప్రపంచాన్ని పరిచయం చేసినట్టు రాజమౌళి పేర్కొన్నారు. దీంతో ఈ చిత్రంలో మహేష్‌బాబు పాత్ర ఎలా ఉండబోతోంది? తండ్రీకొడుకుల అనుబంధం కథలో ఎలాంటి మలుపులకు కారణమవుతుంది? అనే ప్రశ్నలు అభిమానుల్లో ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. 2027 ఏప్రిల్ 7న ఈ చిత్రాన్ని మేకర్స్ విడుదల చేయనున్నారు.

# అయ్యప్పపై 'మాలికాపూరం' దర్శకుడి కొత్త చిత్రం

## 'మణికంఠ' ఫస్ట్ లుక్ విడుదల




మలయాళంలో సంచలన విజయం సాధించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'మాలికాపూరం' దర్శకుడు విష్ణు శశిశంకర్ నుంచి మరో ఆధ్యాత్మిక చిత్రం రాబోతోంది. తంత్రా ఫిలిమ్స్ పతాకంపై తెరకెక్కుతున్న తాజా చిత్రం 'మణికంఠ'. అయ్యప్ప స్వామి నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను తాజాగా మేకర్స్ అధికారికంగా విడుదల చేశారు. '(అయ్యప్ప దర్శనానికి సిద్ధం కండి) అంటూ సాగిన ఈ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వైభవ్ టైటిల్ రోల్‌లో నటించబోతుండగా, మీనాక్షి గోవిందరాజన్, అరవింద్ ఆకాష్, జేకే శరవణ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రేమ్‌గి అమరన్ సంగీతం అందిస్తుండగా... సూర్య రాజీవన్, శతశ్ కుమార్ తదితరులు ఇతర సాంకేతిక విభాగాల్లో పని చేస్తున్నారు. అయ్యప్ప భక్తులను, ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకునేలా రూపొందుతున్న ఈ 'మణికంఠ' సినిమాపై మరిన్ని వివరాలు త్వరలోనే వెలువడనున్నాయి.

# క్రిస్మస్ కానుకగా షారుఖ్ ఖాన్ 'కింగ్'




బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'కింగ్' నుంచి మేకర్స్ తాజాగా ఒక కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. 60 ఏళ్ల వయసులోనూ షారుఖ్ లవర్ బాయ్‌గా నటిస్తున్నట్టు ఈ పోస్టర్ ద్వారా తెలుస్తోంది. సినిమా థియేట్రికల్ విడుదల తేదీని కూడా అధికారికంగా ప్రకటించారు. "ఆజ్ ఫిర్ యాద్ ఆయా... కాతిల్ నహీ... ఆషిక్ హూ మే..." అంటూ షారుఖ్ ఖాన్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో క్యాప్షన్ ఇస్తూ ఈ పోస్టర్‌ను పంచుకున్నారు.

ఈ చిత్రంలో షారుఖ్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా ఆయన కూతురు సుహానా ఖాన్ కూడా కీలక పాత్రలో కనిపించనుంది. వీరితో పాటు దీపికా పదుకొణె, అభిషేక్ బచ్చన్, రాణి ముఖర్జీ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న ఈ చిత్రం క్రిస్మస్ కానుకగా డిసెంబరు 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# అజిత్ విగ్రహానికి క్షీరాభిషేకం

## గుడి కడతామని అభిమానుల ప్రకటన

తమిళనాడు రాజకీయాలు, సినీ అభిమానుల హంగామా ప్రస్తుతం ఆసక్తికరంగా మారుతున్నాయి. సినీ రంగం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన విజయ్ ముఖ్యమంత్రి కావడంతో అక్కడి సినీ అభిమానుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. మరోవైపు తమ అభిమాన నటులపై ప్రేమను కొందరు అభిమానులు వినూత్నంగా చాటుకుంటున్నారు. గతంలో నటి ఖుష్బూ కోసం గుడి నిర్మించడం, నయనతారకు భారీ కటౌట్లు ఏర్పాటు చేయడం వంటి ఘటనలు వార్తల్లో నిలిచాయి. తాజాగా ఈ జాబితాలోకి కోలీవుడ్ స్టార్ హీరో అజిత్‌కుమార్ అభిమానులు కూడా చేరారు. ఆయన విగ్రహాన్ని ప్రతిష్ఠించి క్షీరాభిషేకం చేయడం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. చెన్నై సమీపంలోని మాంగాడు ప్రాంతం కోవూరులో అజిత్ అభిమానులు ఈకార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలుస్తోంది. 'అనైత్తు నన్బర్గళ్ మున్నేట్ర కళగం' సంస్థ అధ్యక్షుడు బాబు నేతృత్వంలో అజిత్ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం విగ్రహానికి క్షీరాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా దిష్టి తీసి 108 కొబ్బరి కాయలు కొట్టడంతో పాటు 'జై అజిత్' అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. తమ అభిమాన నటుడిపై ఉన్న ప్రేమను ఈ విధంగా వ్యక్తం చేయడం చర్చకు దారితీసింది. అంతేగాక సంస్థ అధ్యక్షుడు బాబు చేసిన వ్యాఖ్యలు ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. తమిళనాడు ముఖ్యమంత్రి, టీవీకే అధ్యక్షుడు విజయ్‌కు రాజకీయంగా పోటీ ఇవ్వగల సమర్థవంతమైన నాయకుడు అజిత్ మాత్రమేనని ఆయన అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో అజిత్‌కు ఆలయం నిర్మించాలనే ఆలోచనకూడా ఉందని వెల్లడించినట్టు తెలుస్తోంది.





# రణబాలి నుంచి కోబాలి వీడియో సాంగ్

రౌడీ హీరో విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్న జంటగా రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'రణబాలి'. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై రూపొందిన ఈ చిత్రానికి సంబంధించి తాజాగా విడుదలైన 'కోబలి' వీడియో సాంగ్ ఇటు యూట్యూబ్‌లో, అటు సోషల్ మీడియాలోనూ సంచలన రికార్డులతో దూసుకుపోతోంది. 19వ శతాబ్దపు చారిత్రక నేపథ్యంలో సాగే ఈ విప్లవాత్మక కథాంశంలో విజయ్ దేవరకొండ సరికొత్త యోధుడి లుక్‌లో కనిపించి ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నారు. ప్రముఖ సంగీత ద్వయం అజయ్-అతుల్ అందించిన ఈ పాటలోని ఫోక్, ఎమోషనల్ బీట్స్ శ్రోతలను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. విడుదలైన తక్కువ సమయంలోనే మిలియన్ల కొద్దీ వ్యూస్‌ను సొంతం చేసుకున్న ఈ 'కోబలి' పూర్తి వీడియో సాంగ్ ప్రస్తుతం యూట్యూబ్‌లోని అధికారిక ఛానెల్‌లో అందుబాటులో ఉంది.